03-09Pg1exHMNWJQE.qxd:03-09Pg1exHMNWJQE.qxd 1/1/02 9:25 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Khammam, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 213 పేజీలు: 16 వెల: 6.50


**1400కు పెరిగిన అఫ్ఘాన్ భూకంప మృతులు**

**నియంతలతో మోడీకి సావాసమా?: అమెరికా**

5లో

# వేగంగా రాజధాని నిర్మాణం

కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు

52వ సిఆర్‌డిఎ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు: సిఎం చంద్రబాబు

అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్‌లైన్స్ నోటిఫికేషన్‌కు ఆమోదం

కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం



మంగళవారం సిఆర్‌డిఎ అథార్టీ సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్‌కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు.

రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్య మంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే >>2

# ఈస్ట్‌కోస్ట్ గేట్‌వేగా ఏపి సత్వర అభివృద్ధి

లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక

పోర్టులకు అనుసంధానంగా ఉన్న మూడు పారిశ్రామిక కారిడార్లు

కార్గో అభివృద్ధికి విస్తృత ప్రణాళికలు: సిఎం చంద్రబాబు

62 మంది సిఇఒలతో సిఎం భేటీ

**విశాఖపట్నం సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** తూర్పు తీర మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా ఏపీ మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, కర్ణాటక తదితర రాష్ట్రాల హింటర్ ల్యాండ్ కార్గోను కూడా ఏపీ పోర్టుల ద్వారా రవాణా చేసేలా కార్యాచరణ చేపడుతున్నామని వివరించారు. మంగళవారం విశాఖలో జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీని లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపడుతున్నామని సీఎం స్పష్టం చేశారు. ఈస్ట్ కోస్టు గేట్ వేగా ఏపీ అత్యుత్తమ ప్రదేశమని అన్నారు. సదస్సు కంటే ముందు మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశవ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లిగ్ లో మౌలిక సదుపాయాల కల్పన, రోడ్డు, రైలు కనెక్టివిటి, ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, షిప్ బిల్డింగ్, మారిటైమ్ లాజిస్టిక్స్ లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలతో పాటు వివిధ అంశాలను ప్రతిపాదించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ పోర్టుల ద్వారా 69 మిలియన్ టన్నుల మేర ఇనుప ఖనిజం, 11 మిలియన్ టన్నుల బొగ్గు, 5.5 మిలియన్ టన్నుల ఎరువుల రవాణా జరుగుతోందని సీఎం తెలిపారు. బల్క్ కార్గో >>2



అమరావతిలో పర్యటించిన

# టోక్యో వర్సిటీ బృందం

రాజధానిలో క్యాంపస్ ఏర్పాటుకు స్థలం పరిశీలించిన అధికారులు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబరు 2:** ప్రజారాజధాని అమరావతిలో జపాన్‌కు చెందిన యూనివర్సిటీ ఆఫ్ టోక్యో బృందం పర్య టించింది. బృందంలో టోక్యో వర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ యోషియుకి కజాయో, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హయాషి కయోరి, ప్రాజెక్టు స్పెషలిస్ట్ జేమ్స్ ఫెగాన్ ఉన్నారు. తొలుత జపాన్ బృందం అమరావతిలోని శాఖమూరు పరిసర ప్రాంతాలను సందర్శించారు. అమరావతిలో యూనివర్సిటీ ఏర్పాటుకు అనుకూలమైన భూములను అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ డ్రోన్, మ్యాప్ సహాయంతో జపాన్ బృందానికి వివరించారు. పూర్తి పర్యావరణసహితంగా, ప్రణాళికాబద్ధంగా ప్రపంచస్థాయి సదుపాయాలతో నిర్మిస్తున్న అమరావతిని గురించి అడిషనల్ కమిషనర్ జపాన్ బృందానికి వివరించారు. రాజధాని అమరావతిలో విద్యాసంస్థల ఏర్పాటుకు అనుకూలమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని జపాన్ బృందం ఈ >>2

# మహిళా శక్తి తెలుసుకోండి..

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మహిళలు, పురుషులు సమానమని నమ్మే పార్టీ, ప్రభుత్వం ఎన్డీయే, తెదేపా అని మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్ ప్రారంభం అనంతరం అక్కడ



వారికి భారీగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాం

కొప్పర్తికి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత నాది

టెక్సానా మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ప్రారంభం అనంతరం మహిళలతో మంత్రి లోకేష్ ముఖాముఖి

పనిచేసే మహిళా సిబ్బందితో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఇక్కడ ఎంత మందికి ఇది మొదటి ఉద్యోగం, రెండోది, మూడోదో చేతులు పైకి ఎత్తాలి నా తొలి ఉద్యోగం బాగా గుర్తుంది. ఎండాకాలం సెలవుల్లో 3నెలలు పని చేయాలని బాబు చెప్పారు. ఇంటికి రానివ్వలేదు. అమెరికాలో జీఈ క్యాపిటల్ కంపెనీలో పనిచేశా. నా మొదటి బాస్ పేరు జాక్ అని కూడా గుర్తుందని తెలిపారు. జీవితంలో ఒకటి సాధించామని, సొంత కాళ్లపై నిలబడ గలనని అప్పుడు అనిపించింది. పాదయాత్రలో 226 రోజుల పాటు 3132కి.మీ నడిచా. చాలా మందిని కలిశా, ఎక్కడికి వెళ్లినా మాకు ఉద్యోగాలు కల్పించాలని అడిగారు. బాబు సూపర్ సిక్స్‌లో మేం ఇచ్చిన తొలి హామీ ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన. దీపం, తల్లికివం దనం, స్త్రీ శక్తి లాంటి హామీలు ఇచ్చాం. గంగాధర నెల్లూరులో నేను యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు ఓ తల్లిని కలిశాను. తన భర్త తాగుడుకు బానిసై చనిపోయాడని బజ్జీ కొట్టు నడుపుకుంటూ తన ఇద్దరు కుమారులను చది వించానని చెప్పారు. తమ కుమారులకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఏమీ వద్దని ఆమె చెప్పారు. కియా ఫ్యాక్టరీ వద్ద ఫొటో దిగేందుకు వెళ్తుండగా ఓ చెల్లి వచ్చి నన్ను కలిసింది. కియా అనుబంధ విభాగాల్లో ఉద్యోగం చేస్తున్నానని ఇప్పుడు తనకు నెలకు రూ.40వేలు జీతం వస్తోందని చెప్పారు. గతంలో గృహిణిగా ఉండగా ప్రస్తుతం కుటుంబాన్ని తానే పోషిస్తున్నానని చెల్లి గర్వంగా చెప్పారు. చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు చెప్పాలని ఆమె కోరారు. గాజులు తొడుక్కునావా, చీర కట్టుకున్నావా వంటి మాటలను విడనాడాలి. మహిళలు, పురుషులు సమానమని నమ్మే పార్టీ, ప్రభుత్వం ఎన్డీఏ, తెదేపా తెలుగుదేశం మహిళలను గౌరవించడంలో ఇంట్లోనే మొదలవుతుంది. చంద్రబాబు 1992లో చిత్తూరు జిల్లాలో హెరిటేజ్‌ను స్థాపించారు. సదరు కంపెనీని మా తల్లి భువనేశ్వరి సమర్థవంతంగా నడిపారు. అదే కంపెనీలో బ్రాహ్మణి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పుడు నేను రోడ్లపై తిరుగుతున్నానంటే కారణం నారా బ్రాహ్మణి. నాక్రెడిట్ కార్డు బిల్లును >>2

# ఇక టీచర్లకు టెట్ పాస్ తప్పనిసరి

2009 తర్వాత నియమితులైన వారంతా ఉత్తీర్ణులు కావలసిందే: సుప్రీం

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తతప్రతినిధి:** విద్యాహక్కు చట్టం(ఆర్‌టీఈ) అమల్లోకి వచ్చిన 2009 తర్వాత నియమితులైన టీచర్లు ఇక ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టోల్) ఉత్తీర్ణులు కావడం తప్పనిసరి. పదోన్నతి పొందాలన్నా టెట్ పాస్ కావల్సిందే. ఈ మేరకు తమిళనాడుకు సంబంధించిన కేసులో జస్టిస్ దీపాంకర్‌దత్త,జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం సోమవారం తీర్పు ఇచ్చింది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలపై ఈ తీర్పు ప్రభావం పడనుంది. తెలంగాణ విషయంలో 2012 డిఎస్సీనుండి టెట్ అమలవుతోంది. రాష్ట్రంలో 1.10లక్షల మంది టీచర్లు ఉండగా వారిలో 30వేల మంది రెండేళ్ళ లోపు టెట్‌పాస్ కావల్సి ఉంటుందని పాఠశాల విద్యాశాఖ అధికారులు >>2



# పవన్‌ది అడుగడుగునా సామాన్య పక్షం

ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు సిఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'పవన్ ది అడుగడుగునా సామాన్యుడి పక్షం..,అణువుణువునా సామాజిక స్పృహ మాటల్లో పదును, చేతల్లో చేవ, మాటకు కట్టుబడే తత్వం..జన సైన్యానికి ధైర్యం..రాజకీయాల్లో విలువలకు >>2



తల్లి హీరాబెన్‌తో ప్రధాని మోడీ (ఫైల్)

# నా తల్లిని అవమానిస్తారా?

ఇది దేశంలోని అందరు తల్లులను అగౌరవించినట్లే


రాజకీయాలతో ఆమెకు ఏం సంబంధం!

కాంగ్రెస్, ఆర్జేడిపై మండిపడిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆయన తల్లిపై కొందరు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై ప్రధాని తాజాగా స్పందించారు. ఇటీవలే బీహార్‌లో నిర్వహించిన సమావేశాల్లో >>2

# యూరియాపై ఆందోళన వద్దు

**విజయవాడ, సెప్టెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ప్రప్రథమంగా వాణిజ్య పంట రైతులను ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రత్యేకించి ఉల్లి రైతులు ఏమాత్రమూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం ఇప్పటికే కనీస మద్దతు ధరను ప్రకటించి దాదాపు 580 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేసి అన్ని రైతు బజార్లలో విక్రయాలను చేయడం మొదలు పెట్టిందన్నారు. యూరియా విషయంలో కూడా రైతులు ఏమాత్రము ఆందోళన చెందాల్సిన పనిలేదని, తగిన ప్రమాణంలో రైతులు అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో నేడు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో



తగినంతగా రైతులందరికి పంపిణి

70% మార్క్‌ఫెడ్ ద్వారా అందజేస్తాం

ఉల్లికి కనీస మద్దతు ధరతో 580 మె.ట. కొనుగోలు చేశాం

తెగుళ్లు సోకిన కాఫీ రైతులకు పరిహారం: మంత్రి అచ్చెన్నాయుడు

ముఖ్యంగా యూరియా పంపిణీ, ఉల్లి పంట కొనుగోలు, అరకు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన తెగుళ్ల నివారణపై సమగ్రంగా సమీక్షించి పలు ఆదేశాలను జారీ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది అధిక వర్షాల భయంతో కర్నూలు జిల్లాలో ఉల్లి రైతులు 30 రోజుల ముందుగానే ఒకే సారి దాదాపు 5700 మెట్రిక్ టన్నుల ఉల్లిపంటను తీయడం వల్ల ధరలు పడిపోయాయని, ఈ సమస్యపై గత నెల 28 వ తేదీన ముఖ్యమంత్రి సమీక్షించి కనీస మద్దతు ధరను కిలో రూ.12లను ప్రకటించి ఇప్పటి వరకూ దాదాపు 580 మెట్రిక్ టన్నుల ఉల్లిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఏ గ్రేడ్ తోపాటు లోగ్రేడ్ ఉల్లిని కూడా కొనుగోలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవడం జరుగుచున్నదని, ఉల్లి రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. అదే విధంగా యూరియా విషయంలో కూడా రైతులు ఏమాత్రము >>2



మంగళవారం పులివెందులలో ఉల్లి రైతులతో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

# కూటమి పాలనలో ఎవరికీ జరగని మేలు

ఉల్లి, అరటి, చీనీ రైతులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం: మాజీ సిఎం జగన్

**పులివెందుల, సెప్టెంబరు 2, ప్రభాత వార్త:** పులివెందుల ,ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో దమ్ములేకే అప్రజా స్వామ్య విధానంలో ఎన్నికలు టీడీపీ ప్రభుత్వం నిర్వహించిందని ప్రజల వయోజన ఓటు హక్కును కాల రాసిందని ఖాకీ అండతో కూటమి ప్రభుత్వ అరాచకాలు పెరిగాయని కూటమి పాలనలో ఏ వర్గానికి మేలు జరగలేదు అని ఉల్లి ,అరటి,చీనీ రైతులను ప్రభుత్వం నట్టేట ముంచింది అని వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల రెండో రోజు పర్యటన లో భాగంగా ఉదయం ఇడుపులపాయకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లి తాళ్లపల్లి గ్రామం వద్ద కాన్వాయ్ దిగి ఉల్లి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధర చెల్లించకుండా ఉల్లి రైతుల జీవితాలతో ప్రభుత్వ ఆడుకొంటోందని కనీసం పంట సాగుకు అయ్యే కూలీ ఖర్చులు కూడా రావడంలేదని వెంటనే ప్రభుత్వం పులి రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని అలాగే చీని అరటి రైతులకు కూడా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఇడుపులపాయ లోని వైయస్సార్ సమాధివద్ద పార్టీ నాయకులతో కలిసి దివంగత నేత వైయస్సార్‌కు నివాళులర్పించారు. అనంతరం అంబకపల్లికి వెళ్తూ నల్లపరెడ్డి పల్లి గ్రామంలో ప్రజల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాబుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయనీ,రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్న పట్టించుకోలేదన్నారు.సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. నలుపు రెడ్డిపల్లి, ఎర్రబల్లి,కొత్తపల్లి పంచాయతీకి చెందిన >>2

03-09pg2exHMNWJQE.qxd:03-09pg2exHMNWJQE.qxd 1/1/02 9:21 AM Page 1





మంగళవారం ఇడుపులపాయలో వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న వైయస్ షర్మిల

# ప్రజా సంక్షేమమంటేనే వైఎస్ఆర్

## కాంగ్రెస్ ఎపి ఛీఫ్ షర్మిల

**పులివెందుల, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం అంటేనే వైఎస్ఆర్ అని ఆయన ప్రవేశ పెట్టిన పథకాలే ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచేలా చేశాయని,దేశవ్యాప్తంగా రాజకీయనాయకులకు ప్రజా పాలన ఎలా చేయాలో చేసి చూపించి ఆదర్శంగా నిలిచారు అని వైఎస్ఆర్ చని పోయి 16 సంవత్సరాలైన కోట్లాది మంది ప్రజలు వైఎస్ఆర్ ను గుండెల్లో పెట్టుకొని ఆరాధిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎపి ఛీఫ్ షర్మిలా అన్నారు.మంగళవారం ఇడుపుల పాటలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైయస్ షర్మిల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ది అద్భుతమైన జీవితం అని ఈ లోకం విడిచి 16 ఏళ్లు అయినా నేటికి ప్రజల గుండెల్లో సజీవంగా బ్రతికే ఉన్నారన్నారు.ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్,ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాలు వైఎస్ఆర్ గుండెల్లోంచి పుట్టిన పథకాలు అన్నారు. వైఎస్ఆర్ కు ఇంత ఆదరణ ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలని చెప్పారు. వైఎస్ఆర్ అద్భుతమైన పథకాల వల్ల ఎంతో మంది లబ్ధి పొందారని చెప్పారు. వైఎస్ఆర్ చనిపోయిన వెంటనే ఆ బాధను జీర్ణించలేక రాష్ట్ర వ్యాప్తంగా 700 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు చనిపోయారని చెప్పారు. వైయస్ఆర్ తో పాటు మృతి చెందిన ప్రతి కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, వైఎస్ఆర్ అభిమానులకు తాను నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, సింగం రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, శివ మోహన్ రెడ్డి, నరసింహులు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాల గరవం బాబు, సత్యసాయి ఉపాధ్యక్షుడు చిలమర్తురు మోహన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై ఆందోళన వద్దు

>> ఆందోళన చెందాల్సిన పనిలేదని మంత్రి విజ్ఞప్తి చేశారు. దాదాపు 22 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ సాగు ప్రారంభమైందని మరియు బఫర్ స్టాక్ తో కలిపి 6.59 లక్షల టన్నుల యూరియా అందులో ఉందని, ఇప్పటివరకు 5.64 లక్షల టన్నుల యూరియా పంపిణీ జరిగిందన్నారు. గతంలో 50:50 రేషియాలో కేటాయించే విదానానికి బదులుగా మన రాష్ట్రానికి వచ్చే యూరియాలో 70 శాతం మార్క్ఫెడ్ ద్వారా రైతులకు అందజేయాలని మిగిలిన 30 శాతం ప్రైవేటు డీలర్లకు కేటాయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఈ విదానాన్ని అనుసరిస్తూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేటు డీలర్ల ద్వారా రైతులకు అవసరమైన యూరియాను తగిన ప్రమాణంలో పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు ఉందని, అయితే దాదాపు 20 ఎకరాల్లో అరకు కాఫీ తోటలకు కొత్తగా తెగులు సోకిందని, ఈ తెలుగు మరింత సోక కుండా ఈ పంటను వెంటనే నాశనం చేసి సంబందిత రైతులకు నష్టపరిహారాన్ని అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా మిర్చి, కోకో, నల్లబెర్లి, మామిడి తదితర వాణిజ్య పంటల విషయంలో కూడా ప్రభుత్వం కనీస మద్దతను ప్రకటించి ఆయా రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. మిర్చి పంట విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా కేంద్ర వ్యవసాయ మంత్రితో మాట్లాడి మిర్చి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ దాదాపు రూ.54కోట్లను నల్లబెర్లి రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని, మరో రూ.59 కోట్లను జమచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

త అదే విధంగా చిత్తూరు జిల్లాలో మామిడి రైతులను కూడా ఆదుకోవడం జరిగిందని, కోకో విషయంలో కూడా కేజీకి 50 పైసలు చొప్పున కొంత మేరకు రైతులకు సహాయం అందజేయడం జరిగిందని మంత్రి తెలిపారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే అన్ని వర్గాలకు చెందిన రైతులను ఆదుకోవడం జరుగుతుంటే, ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రతినిధులు అవగాహన లేకుండా ఇష్టానుసారం మాట్లాడుతూ రైతుల విషయంలో మొసలికన్నీరు కారుస్తుందన్న విషయాన్ని రాష్ట్ర లోని రైతులు అందరూ గుర్తించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ఎవరికీ జరగని మేలు

>> ప్రజలు ప్రజాస్వామ్యం కూని మా ఓటు వేయనీయలేదు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్లకార్డును చూసిన జగన్మోహన్ రెడ్డి టిడిపి గతంలో నంద్యాల ఉప ఎన్నికల్లో ఇలానే దౌర్జన్యాలు చేసి గెలవడం జరిగింది అన్నారు. నంద్యాల లో ఒకటిన్నర సంవత్సరాల తర్వాత జరిగిన సాధారణఎన్నికల్లో 30 వేల మెజార్టీతో వైసిపి గెలుపొందడం జరిగిందన్నారు. అరా చకాలు దౌర్జన్యాలు అన్యాయం చేయాలని చూస్తే వచ్చే ఎన్నికల్లో దేవుడు ప్రజలు టిడిపిని బంగాళా ఖాతంలో కలిపేస్తారన్నారు. అంబకపల్లి గ్రామం నందు గంగమ్మ కుంట వద్ద ఎంపీ అవినాష్ రెడ్డి తో కలిసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జలహారతి నిర్వహించారు. అనంతరం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు రాత్రి 9గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎవరు అధైర్యపడవద్దు మీ కండగా నేను ఉండా ఈ అరాచకాలు దౌర్జన్యాలకు భయపడేది లేదని రానున్నవి మంచి రోజులని కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారు.

# ఇక టీచర్లకు టెట్ పాస్ తప్పనిసరి

>> చెబుతున్నారు. ఈ నిర్ధేశిత గడువులోపు టెట్ పాస్ కాకుండాఏ వారు ఉద్యోగం వదులుకోవాల్సి ఉంటుందని, అలాంటి వారిని విధిగా ఉద్యోగ విరమణ చేయించి, సంబంధిత బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాలను న్యాయ స్థానం ఆదేశించింది. ఒక వేళ 2009 తర్వాత నియమితులై పదవీ విరమణకు ఐదేళ్ళ లోపు సర్వీస్ ఉంటే వారికి టెట్ అవసరం లేదు. వారు పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ పాస్ కావల్సిందే. అయితే 2009 తర్వాత పదోన్నతి పొందినవారు టెట్ పేపర్-2 ఉత్తీర్ణులు కావాలా?లేదా?అన్న దానిపై స్పష్టత రావల్సి ఉంది.

# ఎసిబి కస్టడీకి మాజీ డిజి సంజయ్

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఫైర్ సేఫ్టీ మాజీ డీజీ సంజయ్ ని కోర్టు ఆదేశాలను అనుసరించి మూడురోజుల పాటు ఎసిబి కస్టడీకి తీసుకుంది. జిల్లా జైలు నుంచి సంజయ్ ను ఆంధ్రప్రదేశ్ ఎసిబి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఫైర్ సేఫ్టీ నిధుల దుర్వినియోగం కేసులో సంజయ్ ను ఎసిబి విచారిస్తోంది. వైద్య పరీక్షలు చేసిన తర్వాత విజయవాడ ఎసిబి కార్యాలయానికి తరలిం చారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఎసిబి విచారణ కొనసాగిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# వేగంగా రాజధాని నిర్మాణం

>> కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని, వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఈస్ట్‌కోస్ట్ గేట్‌వేగా ఎపి సత్వర అభివృద్ధి

>> రవాణాకు భారీ నౌకలు రాకపోకలు సాగించేలా 18 మీటర్ల లోతైన ఓడరేవులు తూర్పుతీరంలో ఏపీ మినహా మరెక్కడా లేవన్నారు. సముద్ర రవాణా పరంగా ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. పోర్టులకు అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లు కూడా ఏపీలో ఉన్నాయని తెలిపారు. పొరుగు రాష్ట్రం తెలంగాణా డ్రైపోర్టును ఏర్పాటు చేసి మచిలీపట్నం ద్వారా కార్గో రవాణా చేయాలని భావిస్తోందని అన్నారు. గోదావరి నది ద్వారా అంతర్గత జల రవాణా మార్గాలతో మహారాష్ట్ర, కర్ణాటక కూడా ఏపీలోని కొన్ని పోర్టుల ద్వారా సరకు రవాణా చేయాలని భావిస్తున్నట్టు సీఎం స్పష్టం చేశారు. ఇవన్నీ ఏపీకి ఉన్న సానుకూలతలని తెలిపారు. ప్రతీ పోర్టుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్‌పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైలు మార్గాలను అనుసంధానించి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ వ్యవస్థను రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీటితో పాటు అంతర్గత జలరవాణా మార్గాలను కూడా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. గోదావరి, కృష్ణా నదుల ప్రవాహ మార్గాల్లో దాదాపు 1500 కిలోమీటర్ల మేర జల రవాణా మార్గాలను వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. కాకినాడచెన్నైల మధ్య పురాతనమైన బకింగ్ హామ్ కెనాల్ రవాణా మార్గాన్ని పునరుద్ధరిస్తామని సీఎం తెలిపారు. ఈ రవాణా మార్గాలను అనుసంధానించటం ద్వారా అతి తక్కువ రవాణా వ్యయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆపరేషనల్ గా ఉన్న పోర్టులు, కొత్తగా అందుబాటులోకి రానున్న పోర్టులతో రహదారులు, రైలు మార్గాలు, అంతర్గత జలరవాణా, ఎయిర్ కార్గో మార్గాలను అనుసంధానించేలా ప్రతీ పోర్టుకూ కనెక్టివిటి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని సీఎం వెల్లడించారు. రవాణా పరమైన అంశాలను నిర్వహించేందుకు వీలుగా ఏపీలో త్వరలోనే లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తక్కువ వ్యయంతోనే రైలు, రోడ్డు మార్గాలను పోర్టులకు అనుసంధానించే అవకాశం ఉందని తెలిపారు. పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవపోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు టౌన్ షిప్ లను కూడా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం వివరించారు. మూలపేట, మచిలీపట్నం, కాకినాడ, రామాయపట్నం ఇలా వివిధ పోర్టుల వద్ద పరిశ్రమల ఏర్పాటు, టౌన్ షిప్ల కోసం 10 వేల ఎకరాల భూమి కూడా అందుబాటులో ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థతో పాటు ఈ రంగాల్లో నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యేలా లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీలు కూడా త్వరలో ఏర్పాటు అవుతాయని సీఎం తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతి సహా రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ఎయిర్ కార్గో రవాణాకు కూడా అనువుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. మొత్తంగా జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం 3 శాతానికి పెంచుకునేందుకు అవకాశం ఉందన్నారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్లు, మరమ్మత్తులు, కంటైనర్లు, షిప్ రీసైక్లింగ్ లాంటి పరిశ్రమల ఏర్పాటుకు అవకాశముందని సీఎం స్పష్టం చేశారు. మారిటైమ్ లాజిస్టిక్స్ కు సంబంధించి 1520 మంది పారిశ్రామిక వేత్తలతో కూడిన సలహా బోర్డును కూడా ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. అంతకు ముందు మారిటైమ్ రంగంలోని ఆరు స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ను సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డీబీవీ స్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆ సంస్థ అధికారులు, జీఎఫ్ఎస్టీ వైస్ చైర్మన్ ఎస్.పి.టక్కర్ తదితరులు హాజరయ్యారు.



మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన వైఎస్ మోమోరియల్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, షర్మిల తదితరులు

# వాయవ్య బంగాళాఖాతంలోఅల్పపీడనం

**విజయవాడ,సెప్టెంబరు 2.ప్రభాతవార్తప్రతినిధి:** వాయువ్య బంగాళాఖాతంలోఅల్పపీడనం ఏర్పడింది.ఇది రాబోయే 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింతగా బలపడే అవకాశంఉందని విపత్తుల నిర్వహణ సంస్థ. ఉందని ప్రఖర్ జైన్ ఎండీ,ఆతదుపరి 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ఒడిశా మీదుగా కదిలే అవకాశం దీని ప్రభావంతో ఇవాళ శ్రీకాకుళం నుండి ఏలూరు జిల్లా వరకు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలకు అవకాశం ఉంద మత్స్యకారులు వేటకు వెళ్ళారాది

# మహిళా శక్తి తెలుసుకోండి..

>> నా సతీమణి బ్రాహ్మణి కడు తున్నారు. మార్పు మన ఇంట్లో మొదలవ్వాలని నేను బలంగా నమ్ముతున్నాను అన్నారు. మహిళలకు మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. మీ పిల్లలను కూడా చూసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. తల్లికి వందనం కూడా నా శాఖ కిందే వస్తుంది. ఉచిత బస్సులో ప్రయాణం చేసే వారు చేతులెత్తాలి. తల్లిని గౌరవించాలని చంద్రబాబు గారు చెబుతుంటారు. తల్లిని అవమానిస్తే ఎంత బాధపడతారో నేను చూశాను. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. కోలుకునేందుకు మూడు నెలల సమయం పట్టింది. మహిళలను గౌరవించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో తల్లి కాళ్లకు నమస్కారం పెట్టి కార్యక్రమాన్ని తీసుకువచ్చాం.

ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆసమాజం బాగుపడుతుంది. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ దగ్గర నుంచి చంద్రబాబు వరకు మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు, ఆస్తిలో సమాన హక్కు, మహిళలకు తిరుపతిలో ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసింది తెదేపా, ఎన్టీఆర్ మహిళలు సొంత కాళ్లపై నిలబడాలనేది మా లక్ష్యం. మిమ్మల్నందరినీ చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. 90 శాతం మందికి ఇది మొదటి ఉద్యోగం. శిక్షణ కూడా ఇచ్చారు. ఇక్కడ పని మానేయద్దు అన్నారు. ఇదే కొప్పర్తికి పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత నాది. భరత్ గారు, నేను కలిసి కట్టుగా పనిచేసి పరిశ్రమలు తీసుకువస్తాం. 50 శాతం ఎమ్మెల్యేలు మొదటి సారి గెలిచిన వారు. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. మాలో కలిసి ఉంది. రాష్ట్రాన్ని నెంబరు-1గా చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. మీరు మొదలు పెట్టిన ప్రయాణం ఆగకూడదు బాగా పనిచేయాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకోసం కష్టపడాలి. రాబోయే రోజుల్లో మెరుగైన అవకాశాలు కల్పిస్తాం. ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుంది. ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. కంపెనీ యాజమాన్యానికి కూడా ఏపీ ప్రజలతరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకు అన్ని విధాలా అండగా ఉంటాం. ఏపీ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశలు కల్పించాలని కోరుతున్నా. ఏ సమస్య ఉన్నా మెసేజ్‌దూరంలో ఉంటానని చెప్పారు. అనంతరం మహిళా సిబ్బందితో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమం లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, బీసీ సంక్షేమ, చేనేత జౌళ్ల శాఖామంత్రి సవిత, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డి, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌ది అడుగడుగునా సామాన్య పక్షం

>> పట్టం...అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు, కార్యకర్తలు,ప్రజల దీవెనలతో నిండు నూరేళ్ళూ వర్ధిల్లాలి, పాలనలో, రాష్ట్రాభివృద్ధిలో మీ సహకారం మరువలేనిది' అని అన్నారు.

**పవన్ పీపుల్‌స్టార్‌గా ఎదిగారు:నారా లోకేష్:** వెండితెరపై అభిమానులను పవన్ కళ్యాణ్ పవర్ స్టార్‌గా అలరించారని మంత్రి లోకేష్ అన్నారు. జనహితమే అభిమతంగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన పీపుల్ స్టార్‌గా ఎదిగారని కొనియాడారు. ప్రజల కోసం తగ్గుతారు...ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గి తీరుతారని ప్రశంసించారు. సొంత తమ్ముడి కంటే ఎక్కువగా తనను పవన్ అభిమానిస్తారన్నారు. అండగా నిలుస్తున్న పవనన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని లోకేష్ పేర్కొన్నారు.

**పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు:** ఏపీ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాన్‌కు పలువురు మంత్రులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేశారు. మంత్రులు అనిత,అచ్చెన్నాయుడు,గొట్టిపాటి రవి,అనగాని సత్యప్రసాద్,డీఎస్‌బీవీ స్వామి,కొల్లు రవీంద్ర,గుమ్మిడి సంధ్యారాణి తదితరులు ఆయనకు విషెస్ చెప్పారు. అసాధారణ ప్రతిభ అంకితభావంతో సినీ ఇండస్ట్రీలో పవన్‌స్టార్‌గా ఎదిగారని కితాబిచ్చారు. ప్రజల అభిమానాన్ని చూరగొని నవ్యాంధ్ర నిర్మాణంలో భాగస్వాములయ్యారనానరు. పవన్ ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు కూడ పవన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ సినిమా రంగంలో తన ప్రతిభతో కోట్ల మంది అభిమానులను అలరించారని,..రాజకీయ రంగం లోనూ ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడే ధైర్యవంతుడు ఆయన అని అచ్చెన్నాయుడు కొనియాడారు. పవన్ ఎప్పుడూ సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆకాంక్షతో ఉంటారని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మంత్రి కందులదుర్గేష్ తెలిపారు.ఎమ్మెల్యేగా, మంత్రిగా తనకు అవకాశం కల్పించిన పవన్‌కి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

# ఉచిత విద్యుత్ అంటేనే వైఎస్

## సాగును పండుగ చేసిన నేత

### రూపాయికే కిలో బియ్యం కూడా వైఎస్ పథకమే

### రాహుల్‌ను ప్రధానిని చేయడం ఆయన జీవితాశయం

### వైఎస్సార్ మెమోరియల్ అవార్డు కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్

### డా. సుధ, డా. నాగేశ్వరరావులకు పురస్కారాలందించిన సిఎం

### డా. పాలేకర్‌కు రూ. 25 లక్షల అవార్డు ప్రదానం

**హైదరాబాద్,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఉచిత విద్యుత్ అంటే వెంటనే గుర్తొచ్చే పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించిన జన నేత వైఎస్ఆర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. విద్యా ర్థుల ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం, ఆరోగ్యశ్రీ పథకం, 108 ఇలాంటి ఎన్నో పథకాలు వైఎస్ఆర్ మదిలోనుంచి వచ్చాయన్నారు. లోక్‌సభలో ప్రతి పక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని ప్రధానినిచేయడమే తమ జీవితలక్ష్యమని వైఎస్ఆర్ గతంలోనే ప్రకటించారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మోమోమరియల్ అవార్డు- 2025 కార్యక్రమం మంగళవారం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు హరియాణ మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్రరావు, మాజీ పిసిసిచీఫ్ రఘువీరా రెడ్డి పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయంలో విశిష్ట కృషి చేస్తున్న డాక్టర్ సుభాష్ పాలేకర్,డాక్టర్ సి సుధా, డాక్టర్ నాగేశ్వరరావుకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెమోరియల్ అవార్డును ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు. రూ. 25 లక్షల అవార్డును డాక్టర్ సుభాష్ పాలేకర్‌కు ప్రధానం చేశారు. ఈ అవార్డు డబ్బులను కెవిపి మనుమళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందే అన్నట్లుగా వైఎస్ ప్రభావితం చేశారని అన్నారు. ఉచిత విద్యుత్ పైన తొలి సంతకం చేయడంతోపాటు రైతుల విద్యుత్ బకాయిలను, వారి పైన పెట్టిన కేసులను వైఎస్ రద్దు చేశారని గుర్తు చేశారు. 2 రూపాయల కిలో బియ్యాన్ని రూపాయికే ఇచ్చిన ఘనత వైఎస్‌కే దక్కుతుందన్నారు. ఉచిత కరెంట్ అంటేనే వైఎస్ పేరు గుర్తుకు వస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం, పేదల రోగుల చికిత్సకు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రారభించి.. ఎవరు అధికారంలోకి వచ్చినా కొనసాగించేలా చేశారని కొనియాడారు. ప్రస్తుతం తెలంగాణలో 3.10కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నా మన్నారు. అందులో వైఎస్ స్ఫూర్తి ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన 3 నెలలోనే 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామన్నాం.. 25,35,694 మంది రైతులకు 20,617 కోట్ల రుణ మాఫీ చేసి రుణ విముక్తి కల్పించామన్నారు. వరి వేస్తే ఉరే అని గత సిఎం అంటే.. మేం మాత్రం వరి వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చామన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతుల కోసం, వ్యవసాయం దండగ కాదు పండుగ అని చెప్పడానికి వైఎస్ పని చేశారన్నారు. కేవీపీ రామచంద్ర రావు లాగా ఉంటానని కొంతమంది నా దగ్గరకి వస్తున్నారన్నారు. ఈ తరానికి ఒకే వైఎస్, ఒకే కేవీపీ ఉంటారని.. వారికి ప్రత్యామ్నాయం లేదన్నారు. తప్పులను తన ఖాతాలో, మంచిని వైఎస్ ఖాతాలో కేవీపీ వేసేవారన్నారు. సర్వం త్యాగం చేయగల గుణం, సమస్యలను ఎదుర్కొనే శక్తి కేవీపీకి ఉందన్నారు.

**వైయస్ ఆలోచనలు, కాంగ్రెస్ భావజాలాన్ని అమలు చేస్తున్నాం : డిప్యూటీ సిఎం భట్టి**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను, కాంగ్రెస్ బావ జాలాన్ని రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన వైయస్‌స్మారక అవార్డుల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైయస్ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతున్నామన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షలకు పెంచాం, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం,తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లురైతు భరోసా కింద అన్నదాతల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.ఐందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత వారి మిత్రులుగా అందరిపై ఉందని తెలిపారు. మిత్రుడుగా కెవిపి రామచంద్ర రావు ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ స్మార్క్ అవార్డుల పంపిణీ కార్యక్రమం అభినందనీయం, వైయస్,కెవిపి ఒకరికి మరొకరు మంచి మిత్రులుగా దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.కెవిపి మనవళ్లు25 లక్షల నగదు బహుమతిని వైయస్ స్మారక అవార్డుల పేరిట ఇవ్వడం అభినందనీయం, ఇంత పెద్ద మొత్తంలో నగదు బహుమతి ఇవ్వడం ఇదే ప్రథమం అని తాను భావిస్తున్నట్టు తెలిపారు.భవిష్యత్తులో కూడా వారి ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం వైయస్ మిత్రులు చేయాలని కోరారు.

# నా తల్లిని అవమానిస్తారా?

>> విపక్షాలు చనిపోయిన తన తల్లిని లక్ష్యంగా చేసుకున్నాయని మండిపడ్డారు. తన తల్లిని అవమానిస్తూ మాట్లాడారని, ఆమెకు అవమానం జరిగిందన్నారు. ఈ మేరకు ఆర్జేడీ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'అమ్మే మన ప్రపంచం. అమ్మే మన ఆత్మగౌరవం. బీహార్‌లో ఆర్జేడీకాంగ్రెస్ నిర్వహించిన సమావేశాల్లో విప క్షాలు చనిపోయిన నా తల్లిని లక్ష్యంగా చేసుకు న్నారు. మా అమ్మను అవమానిస్తూ మాట్లాడారు. ఇది నా తల్లికి జరిగిన అవమానం మాత్రమే కాదు. దేశంలోని తల్లులు, సోదరీమణులు, కుమార్తెలకు జరిగిన అవమానం. వారి మాటలు నన్ను ఎంతో బాధించాయి. బీహార్ ప్రజలు కూడా అదే బాధలో ఉన్నారని నాకు తెలుసు. నా తల్లికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు. అయి నా ఎందుకు ఇందులోకి లాగారు అంటూ మోదీ ఫైర్ అయ్యారు.

# సుగాలి ప్రీతి కేసు సిబిఐకి

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం 2017లో సంచలనం రేపిన పదో తరగతి విద్యార్థిని ప్రీతి మృతి ఘటన, కర్నూలు పాఠశాల వసతిగృహంలో ప్రీతి మృతి , వైసీపీ హయాంలో సీబీఐకి అప్పగించినా ముందుకెళ్లని దర్యాప్తు, అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని కూటమి నేతల హామీ, కేసును మరోసారి సీబీఐకి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.ఎన్నికల సందర్భంలో సుగాలి ప్రీతి కేసును పరిష్కరిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా ఆమె తల్లికి వాగ్దానం చేసారు.ఈ క్రమంలో ఇటీవల తన కుమార్తె కేసు విషయంలో పవన్‌గాని, ప్రభుత్వంగాని ఎన్నికల తరువాత స్పందించడం లేదని ప్రీతి తల్లి ఆరోపించారు.ఈ నేపథ్యంలో సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# టోక్యో వర్సిటీ బృందం

>> సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేసింది. అనంతరం జపాన్ బృందం అమరావతిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యూనివర్సిటీ క్యాంపస్‌లను సందర్శించారు. క్యాంపస్‌లలో వేలాది మంది విద్యార్థులు పలు ప్రముఖ కోర్సులు అభ్యసిస్తున్నారని వర్సిటీ అధ్యాపకులు తెలిపారు. అమరావతిలో విద్యాసంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి పూర్తిగా సహాయ సహకారాలు లభిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో దిళిదిటి ఐటీ విభాగ ప్రాజెక్టు మేనేజర్ ఎం. లక్ష్మీ ప్రసన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

03-09-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి తె.4.21
పూర్వాషాఢ రా.11.04
వర్జ్యం : ఉ.7.16-8.54
దు.ఉ.11.43-మ.12.33
శుభసమయం: ఉ.5.30-6.30,సా.4.30-5.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభవార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. భూ తగాదాలు తీరి ఊరటచెందుతారు.

**మిథునం:**సహోదర, సహోదరీ వర్గం వారికి విశేషంగా సహాయ, సహకారాలు అందించవలసి వస్తుంది.

**కర్కాటకం :**శ్రమకు ఓర్చి మీ వంతు సహాయం అందిస్తారు. ఆస్తుల విలువ అనూహ్యంగా పెరుగుతుంది.

**సింహం:** ఇంటి యందు శుభకార్యల ప్రస్తావన వుంటుంది. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** నూతన కాంట్రాక్టులు కైవసం చేసుకుంటారు. అనుకున్న పనులు దిగ్విజయంగా నెరవేరుస్తారు.

**తుల :**దూరపు బంధువుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**వృశ్చికం:** కుటుంబము నందు ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. ఉద్యోగులకు బదిలీల సూచన.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు, ఉద్యోగ యత్నాలు నిదానంగా నెరవేరుతాయి.

**మకరం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండడం చెప్పదగిన సూచన. వృత్తి వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

**కుంభం:** జీవిత భాగస్వామితో ఏర్పడిన స్వల్ప విభేదాలు తొలుగుతాయి. వాహనయోగం.

**మీనం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ప్రతి నిత్యం కొత్తగా ఆలోచనలు

# ఇదే నా సక్సెస్ ఫార్ములా


మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో సిఎం చంద్రబాబు

> సంస్కరణలకు భయపడితే సంక్షేమం అందించలేం
> అప్పుడు... ఇప్పుడు... ఎప్పుడూ లా అండ్ ఆర్డరే టాప్ ప్రయార్టీ
> గతాన్ని గుర్తుంచుకోవాలి భవిష్యత్తుకు ప్రణాళికలు వేయాలి
> 30 యేళ్ల అనుభవాలను పంచుకున్న చంద్రబాబు
> జాతీయ స్థాయిలో పాలసీల్లో ఆలోచనలు పంచుకోవడం గర్వకారణం

**విజయవాడ, సెప్టెంబర్2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతినిత్యం కొత్తగా ఆలోచనలు చేయాలనేది తన విధానమని... ఇదే తన సక్సెస్ ఫార్ములా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సోమవారం రాజంపేట పర్యటన ముగించుకుని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న సీఎం చంద్రబాబును మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు కలిశారు. సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు పూర్తి కావడంతో చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వారితో కాసేపు భేటీ అయ్యారు. 30 ఏళ్ల కాలంలో నాలుగు సార్లు సీఎంగా తాను తీసుకున్న నిర్ణయాలు... పాలనా అంశాలు, అమలు చేసిన పథకాలు, చేపట్టిన కార్యక్రమాలపై అనుభవాలను చంద్రబాబు పంచుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ. ఆ స్ఫూర్తితో భవిష్యత్ కు ప్రణాళికలు రచించాలి. గతంలో సక్సెస్ అయిన పాలసీలను స్టడీ చేయాలి... నేటి అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాలి. అధికారులైనా, ప్రజా ప్రతినిధులు అయినా ఒక తపనతో పని చేస్తేనే ఫలితాలు వస్తాయి. కొత్తగా ఆలోచిస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయి. నా రాజకీయ జీవితంలో అదొక విధానంగా పెట్టుకున్నా. ఇదే నా విజయ రహస్యం. తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు అనేక సవాళ్లు వచ్చాయి. వాటిని ఎదుర్కోని ధృఢ నిర్ణయాలతో పాలన సాగించాం. అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ప్రాంతంలో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. విద్యా రంగంలో అనేక మార్పులు తెచ్చాం. రంగారెడ్డి జిల్లాలో 10 హైస్కూళ్లు కూడా ఉండేవి కాదు. అలాంటి చోట 240 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాం. నాడు రంగారెడ్డి అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉండేది. అలాంటి జిల్లా అనంతర కాలంలో రిచ్చెస్ట్ ప్రాంతంగా మారింది. నాడు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో భూములు ఇస్తామంటే కంపెనీలు ముందుకు వచ్చేవి కావు. తరువాత వారిని ఒప్పించి మౌళిక సదుపాయాలు కల్పించి సంస్థలను ఏర్పాటు చేశాం. హైటెక్స్, నాక్ వంటి సంస్థలు తెచ్చాం.. నాడు తెచ్చిన హైటెక్స్ దేశంలోనే పెద్ద కన్వెన్షన్ సెంటర్ గా నిలిచింది." అని చంద్రబాబు చెప్పా రు. కొన్ని నిర్ణయాలను ఉద్యోగ, కార్మిక సంఘాలు వ్యతిరేకించేవి. ప్రజలకు మంచి జరుగుతుందనుకుంటే... భయపడేవాడిని కాదు. విమర్శలకు భయపడి సంస్కరణలకు దూరంగా ఉండకూడదు. భయపడితే అక్కడే ఆగిపోతాం... ప్రజలకూ మంచి చేయలేం. సంస్కరణలు అనుకుంటే అమలు చేసేసేవాళ్లం. ప్రజల మంచి కోసం నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే... దేనికీ ఆలోచించే వాళ్లం కాదు. మొదట్లో విమర్శించిన వాళ్లే... ఆ తర్వాత కాలంలో ఆ నిర్ణయాలు... ఆ సంస్కరణల్లో విషయముందని మెచ్చుకున్నారు. శాంతి భద్రతల విషయంలో అత్యంత కఠినంగా ఉండేవాడిని. నాడు సీమలోగాని, హైదరాబాద్ సీటీలో మార్పు తెచ్చాం. తెలంగాణ ప్రాంతంలో నక్సలిజం సమస్య తీవ్రంగా ఉండేది. నాయకులు ఊళ్లలో ఉండలేక హైదరాబాద్ వచ్చేసేవాళ్లు. ఎప్పుడోగాని భద్రతతో గాని గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. అధికారుల్లో నైతిక స్థైర్యం పెంచడానికి స్వయంగా నకల్స్ ప్రాంతానికి వెళ్లే వాడిని. దీంతో అధికారులు సాకులు చెప్పడం తగ్గించి ధైర్యంగా పని చేశారు. రాయలసీమలో విపరీతమైన ఫ్యాక్షన్ ఉండేది. ఇళ్లల్లో మహిళలు, పిల్లలపైనా ఆ ఫ్యాక్షన్ ప్రభావం ఉండేది. హత్యకు హత్య అనే విధంగా నాడు కొందరు ఉండేవాళ్లు. దాన్ని కంట్రోల్లో పెట్టాం. ఫ్యాక్షన్ అంతం చేశాం. హైదరాబాద్ నగరంలో మత కలహాలు కొనసాగితే పెట్టుబడులు రావని ఆలోచించాం. అందుకే మత ఘర్షణలపై ఆ వర్గం ఈ వర్గం అని లేకుండా చాలా కఠినంగా ఉన్నాం. సమర్థులైన అధికారులను చార్మినార్ సహా సున్నితమైన ప్రాంతాల్లో విధుల్లో వేసేవాడిని.. ఫుల్ పవర్స్ ఇచ్చేవాడిని. దీంతో జంట నగరాల్లో మత కలహాలు తగ్గిపోయాయి. ఆ తర్వాత పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడు కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలకే హై ప్రయార్టీ ఇస్తున్నాం." అని సీఎం స్పష్టం చేశారు. 'జాతీయ స్థాయిలో మంచి పేరున్న వాళ్లను, ప్రముఖులను తెచ్చి ప్రజల్లో చైతన్యం తెచ్చేవాళ్లం. వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ వంటి వాళ్లను తీసుకువచ్చి ప్రచారం చేయించాం.

కార్యక్రమాలు చేపట్టాం. ఇంకుడు గుంతలు వంటి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవాళ్లం.. ఇది ఎంతో మంచి ఫలితాన్ని ఇచ్చింది. అనంతరపురం జిల్లాలో 10 ఏళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేది. రైతులు నష్టపోయే వాళ్లు. దీంతో నాడు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పెట్టాం.. తొలిసారి ఈ విధానం తెచ్చింది మనమే. మహిళా శక్తిని సమర్థంగా వినియోగించుకోవాలని గొప్ప సంకల్పంతో పని చేశాం. నాడు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో ఆడబిడ్డలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం.

# తిరుమల సమాచారం

## వారంరోజులు శ్రీనివాస దివ్యానుగ్రహహోమం రద్దు

### - 7నుండి 13వరకు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు ఉండవు



**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతి అలిపిరి సప్తగిరిగోప్రదక్షిణశాల వద్ద రోజువారీగా ఉదయం నిర్వహించే శ్రీనివాస దివ్యానుగ్రహహోమం వారంరోజులు పాటు రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది. ఈ విశేష హోమం ప్రాంతంలో అడ్డుగా ఉన్న చెట్లు తొలగించే పనులు, నవనీకరణ తదితర కారణాలతో ఈనెల 7వతేదీ ఆదివారం నుండి 13వతేదీ శనివారం వరకు శ్రీనివాస దివ్యానుగ్రహహోమం ఆన్‌లైన్ టిక్కెట్లను టిటిడి రద్దుచేసింది. ఈనెలలో 7రోజులు మినహా మిగిలిన రోజుల్లో ఆన్‌లైన్‌లో ఈ విశేష హోమం టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. రోజువారీగా 150 టిక్కెట్లు ఇక్కడ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు హోమం తరువాత తిరుమలలో 300 రూపాయలు సుపథం ప్రవేశ దర్శనం కల్పిస్తారు. హోమం టిక్కెట్లు నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయానికి భక్తులు సహకరించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## తెలంగాణ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డికి కృష్ణాజిల్లాలో ఘన స్వాగతం



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలంలో జరిగే ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం జలవనరులు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం విచ్చేశారు. హెలికాప్టర్లో మచిలీపట్నం నగరంలోని జాతీయ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు విచ్చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి ఓఎస్‌డి.ప్రకాష్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, తహసిల్దార్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపర్తి సుబ్బారావు ఉన్నారు.

## మత్తు పదార్థాల గుర్తింపులో స్లీపర్ డాగ్స్ పనితీరు అద్భుతం

### : హోం మంత్రి అనిత



**విజయవాడ,సెప్టెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** మత్తు పదార్థాల గుర్తింపులో శిక్షణ పొందిన స్లీపర్ డాగ్స్ పనితీరు అద్భుతంగా ఉందని హోంమంత్రి అనిత అన్నారు. మంగళగిరి ఆరో బెటాలియన్ ప్రాంగణంలో 22న బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాల ప్రదర్శన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రస్తుత జాగిలాల ప్రదర్శన,క్రమశిక్షణ చూసి తనకు ఆశ్చర్యం కల్గిందని హోంమంత్రి అనిత అన్నారు. మూగజీవాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రతి జాగిలానికి రెండు అంశాల్లో శిక్షణనివ్వడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. వంద ఎకరాల్లో అప్పా నిర్మాణం చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు. రేపల్లెలో... యువతిపై అత్యాచారం ఘటనలో ఎలాంటి ఆధారం దొరకలేదని తెలిపారు. డాగ్ స్క్వాడ్ వచ్చి ఆనవాళ్ళు గుర్తించాక 36 గంటల్లోనే పట్టుకున్నారన్నారు. పోలీసు జాగిలాల శిక్షణతో పాటు వాటి సంరక్షణపై కూడ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారువ. అనంతరం డిజిపి మాట్లాడుతూ...జాగిలాలకు ఏపీ పోలీసు చరిత్ర లోనే సరికొత్త శిక్షణ ఇచ్చామని తెలిపారు. డ్రగ్స్ కు కూడ గుర్తించేలా ఈ శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి,డ్రగ్స్ పూర్తిగా నిరోధించాలని కార్యక్రమాలు చేపట్టనున్నారు. నిరంతరం నిఘా ఉంచి ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

## తిరుమల ఘాట్‌లో పునుగుపిల్లి మృతి

**తిరుమల,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఎంతో ప్రత్యేకంగా సంరక్షిస్తున్న పునుగుపిల్లులు ఇటీవల తరచూ ఘాట్‌లో వాహనాల క్రిందపడి మృతి చెందుతున్నాయి .తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతి శుక్రవారం ఉదయం జరిగే అభిషేకసేవలో పునుగుతైలం వినియోగం ఎంతో ప్రత్యేకత. ఈ కారణంగా శేషాచలంలోని పునుగుపిల్లుల జాడ కనిపిస్తే టిటిడి అటవీశాఖ వాటిని పట్టుకుని ఎస్వీజూకు తరలిస్తుంది. జూలోని ప్రత్యేక శిబిరాల్లో ఈ పునుగుపిల్లులను సంరక్షిస్తున్నారు. ప్రతి వారం ఈ పునుగు విసర్జనం సేకరించి తిరుమలకు అందిస్తారు. మంగళవారం ఉదయం రెండోఘాట్‌లో పునుగుపిల్లి వాహనంక్రిందపడి మృతి చెందింది.

## అభివృద్ధికి నిధులు అడ్డంకి కాకూడదు: ఎమ్మెల్యే


భూమిపూజలకు హాజరైన ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న వృద్ధురాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులతో ముడిపెట్టరాదని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం మున్సిపాలిటిలోని 28,33 వార్డుల్లో మురుగునీటి కాలువల నిర్మాణాలకు భూ మి పూజలు జరిపారు. ఎంతో కాలంగా ఈ రెండు కాలనీల్లో మురుగునీటి కాలువలు కోసం గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్నప్పటి నుంచి వార్డు ప్రజలు కోరుతున్నారు. కానీ సాధ్యం కాలేదు. దాంతో శాసనసభ్యుడుగా సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత వీటి మీద దృష్టి సారిం చారు. 28 వార్డులో రూ.16 లక్షలతో, 33 వ వార్డులో రూ.45లక్షలతో మురుగు నీటి కాలువలు నిర్మించి మురుగునీటి సమస్య పరిష్కారానికి భూమి పూజలు జరిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలు తమను అత్యధిక మెజారిటితో గెలిపించారు. వారి మనోభావాలకు అను గుణంగా పరిపాలన సాగించాలని, నిర్ణ యించామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తన వద్దకు వచ్చి తమ సమస్యలను విన్న వించుకోవచ్చు నన్నారు. 'స్వచ్ఛ శ్రీ కాళహస్తి'కి ప్రజలు సహ కరించాలని ఎంఎల్ఏ పిలు పునిచ్చారు. టెంపుల్ టౌన్ గా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి రూపు రేఖలు మార్చ టానికి కృషి చేస్తున్నామని వివరించారు. ముఖ్యంగా శ్రీకాళహస్తీశ్వరాలయం చుట్టుపక్కల మాస్టర్ ప్లాన్ తో మార్పులు చోటు చేసు కుంటాయని అంతే కాకుం డా ట్రాఫిక్ నియంత్ర ణకు శివంటుశివం రోడ్డు ఏర్పా టు చేస్తున్నా మన్నా రు. శ్రీకాళహస్తిలోని బృందమ్మ కాలనీలో కాలువకు భూమి పూజలు జరిపినపుడు ప్రజలు మాట్లా డుతూ మీ తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తమకు ఇళ్ళు కట్టించారని ఆయనను జీవితంలో మరువమన్నారు. అ ఇళ్ళకు ఎంజాయ్ మెంట్ సర్టిఫికేట్ల కోసం కోరు తున్నామని కానీ ఆ శాఖ ఏళ్ళు గడుస్తున్నా పట్టించుకోలేదని ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు. తహశీల్దార్‌తో మాట్లాడి ఇప్పిస్తా మన్నారు. 33 వ వార్డులో ప్రజలు శాసన సభ్యుని దుశ్శాలువతో సత్కరించి తమ బాధలను విన్నవించారు.

## ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు.. చంద్రబాబు కాదు

### టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్ బాబు

**కోనసీమ బ్యూరో సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** వైసీపీ అరాచక పాలన, కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పాలనపై అసెంబ్లీ వేదికగా చర్చకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరితే సజ్జల రామకృష్ణరెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు మండిపడ్డారు. చంద్రబాబు సవాల్ పై స్పందించడానికి నువ్వేమైనా ఎమ్మెల్యేవా, ఎమ్మెల్సీ వా అని సజ్జలను ప్రశ్నించారు. మంగళవారం నాడు అమలాపురంలో సతీష్ బాబు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని సజ్జల పేర్కొనడాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సి ంది ప్రజలు కానీ చంద్రబాబు కాదని, వైసీపీకి ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతుంటే ప్రజలు అసహ్యంగా చూస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలనకు ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారని 11 సీట్లతో ప్రతిపక్ష హోదా ఎలా వస్తుందని ప్రశ్నించారు. విపక్షంగానూ వైసీపీ విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా దాటేనని ఆయన వ్యాఖ్యానించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో డిపాజిట్ గల్లంతు.. ఒంటిమిట్ట జడ్పీటీసీలో ఘోర పరాజయంతో వైసీపీ నేతలకు మతి భ్రమించిందని ఎద్దేవా చేశారు. వైసీపీ ఐదేళ్ల అరాచక పాలన. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని చంద్రబాబు సవాల్ విసిరితే జగన్ స్పందించాలి కానీ సజ్జలకు పనేమిటన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అని ప్రజలు ముక్త కంఠంతో చెబుతుంటే సూపర్ సిక్స్ హామీలపై కూటమిని ప్రశ్నిస్తామని సజ్జల ప్రకటించడం అవివేకమన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు కూడా ఇవ్వలేకపోయారని, ఇప్పుడు ఉద్యోగుల పక్షాన పోరాడతామని సజ్జల ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించలేని దద్దమ్మలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడిని విమర్శించే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో శాసనసభను కౌరవ సభగా మార్చిన వైసీపీ ఇప్పుడు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడుపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. త్వరలో భూస్థాపితం అయ్యే పార్టీకి సజ్జల ఒక్కడే మిగిలాడని హేళన చేశారు.



నిర్వాహకుల నుండి ప్రశంసా పత్రాలను అందుకున్న చిన్నారులు

## కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాల వేదికపై మెరిసిన చిన్నారులు

**పామిడి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమ వేదికపై అనంతపురం జిల్లా పామిడికి చెందిన వర్షిత, నీహాస్వి, శ్రీస్నిగ్ధరాయల్, హరి శరణ్య, సహస్ర, నాగసాన్విక, సాయి వర్షిని, దివ్యశ్రీ దేవరపల్లికి చెందిన షణ్ముఖప్రియ తమ కూచిపూడి ప్రదర్శనంతో అందరినీ మెప్పించి ప్రశంశల జల్లుల మధ్య షీల్డు ప్రశంశా పత్రాలను అందుకుని పామిడి ఖ్యాతిని చాటిచెప్పటం గర్వించదగ్గ విషయం. చిన్నారులందరూ విద్యభ్యాసాన్ని కొనసాగిస్తూనే చిన్నతనం నుండి నృత్య ప్రదర్శన ఇతరత్ర కల్చరల్ కార్యక్రమాలపై ఆసక్తిని కనబరుస్తూ అనంతపురం అరవింద్ ఆకాడమీ (కూచిపూడి) సురేష్ మాస్టర్ వద్ద కూచిపూడి నృత్యంలో తర్ఫీదు పొందారు. ఈనేపథ్యంలో గత నెల 27వ తేది నుండి ఈనెల 16వ తేది వరకూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కార్యనిర్వాహణాధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక సంబర మహోత్సవ వేదికపై పామిడి, దేవరపల్లికి చెందిన చిన్నారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆలరించగా అటు నిర్వాహకులు ఇటు వేలాదిమంది సభికుల హర్షాధ్వనులతో వారిపై ప్రశంశల జల్లులను కురింపిచారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, మాస్టర్ కృషి చిన్నారులు వర్షిత, నీహాస్వి, శ్రీస్నిగ్ధరాయల్, హరి శరణ్య, సహస్ర, నాగసాన్విక, సాయి వర్షిని, దివ్యశ్రీ, షణ్ముఖప్రియ పట్టుదల ఫలితంగా కాణిపాకం సాంస్కృతిక సంబర మహోత్సవ వేదికపై వారికి విజయం వరించినట్లైంది. కూచిపూడి అనేది ఎనిమిది ప్రధాన భారతీయ శాస్త్రీయ నృత్యాలలో ఒకటి అయితే నాట్య శాస్త్రం యొక్క పురాతన హిందూ సాంస్కృతిక గ్రంథంలో మూలాలను కలిగి ఉన్నటువంటి నృత్య నాటక ప్రదర్శన కాగా చిన్నారులు నైపుణ్యత సాదిస్తూ ఉన్నత స్థాయికి చేరుకుంది.

## దేవాలయాలను హిందూ సమాజానికి అప్పగించాలి

### - ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కోరిన విహెచ్‌పి ప్రతినిధులు

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆధీనం లని దేవాలయాలను హిందూ సమాజానికి అప్పగించేలా చొరవ చూపాలని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విశ్వ హిందూ పరిషత్ ప్రతినిథులు కోరారు. మంగళగిరి లోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను విశ్వహిందూ పరిషత్,అఖిల భారత సంఘటన ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే, కేంద్రీయ ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు,ఏపీ-తెంగాణ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్యరవికుమార్,ఏపీ అధ్యక్ష,కోశాధ్యక్షులు వెంకటేశ్వర్లు,దుర్గాప్రసాద్ రాజు సోమవారం కలిసారు. ఆంధ్రప్రదేశ్ కోసం రూపొందించిన ముసాయిదాను అందించారు. అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాల నియంత్రణ నుంచి దేవాలయాల విముక్తి కోసం చాలాకాలంగా ఉద్యమిస్తున్నామని తెలిపారు.

## టొరంటోలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సాహితీవేత్త, సాంస్కృతిక దౌత్యవేత్త పద్మభూషణ్ ఆచార్య . యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో టొరంటో గ్రేటర్ ప్రాంత తెలుగు సాంస్కృతిక సంఘం తెలుగు భాషా దినోత్సవాన్ని మిస్సిసాగాలోని కైలాస్ పర్భత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించింది. తెలుగు భాషా పితామహులు గిడుగు వెంకట రామమూర్తి, దాసరథి కృష్ణమాచార్యులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపన్యాసం చేసిన యార్లగడ్డ గిడుగు వెంకట రామమూర్తి, దాసరథి కృష్ణమాచార్యుల విశిష్ట కృషిని ప్రస్తావించి, శ్లాఘిం చారు.. తెలుగు సాహిత్యం, భాష పరిరక్షణకు ప్రాధాన్యతను వివరించారు. ప్రవాస భారతీయులు కొత్త తరాలకు భాషా సర్వస్వాన్ని నూరిపోసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు వలసవాసులతో ఆయన చేసిన సంభాషణలో విలువైన భాషా అంశాలు, ఆలోచ నా త్మక సమాధానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంఘం అధ్యక్షుడు శివ యెల్లెల, చైర్మన్ సూర్య బెజవాడ మాట్లాడుతూ సంఘం 38 ఏళ్ల ప్రయాణాన్ని, తెలుగు వర్గానికి అందించిన సేవలను హైలైట్ చేశారు. కవులు, రచయితలు, గాయకులు, కళాకారులను పెంపొందించడంలో సంఘం పోషించిన పాత్రను వివరించారు.

### విశాఖ రైల్వే జోన్ నిర్మాణాల విభాగం సిఎఒగా అంకుశ్‌గుప్తా

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ విశాఖ కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారిగా 1990వ బ్యాచ్ భారతీయ రైల్వే సివిల్ ఇంజనీరింగ్ సర్వీస్ అధికారి అంకుశ్ గుప్తాను నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు అంకుశ్ గుప్తా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 79 & 80/2025-26 తేది: 28.08.2025
అనకాపల్లి (R&B) డివిజన్‌లో 02 పనులు మొత్తం రూ.7.50 లక్షల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్స్ ఆన్‌లైన్ జారీ కొరకు తేది: 08.09.2025 మ.3.00గం. నుండి 22.09.2025 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అనకాపల్లి.
DIPR.NO. 17425/CL/ADVT/1/1/2022-23 తేది: 02.09.2025

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 5 No. of works with a total ECV of Rs.1351.87 Lakhs with last date on 16-09-2025.
For further details logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II
AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
O. A. No. 239 of 2025
Between:
Axis Bank Ltd., ...Applicant
And
Mrs. Koruprolu Ganga Bhavani ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
To, Mrs. Koruprolu Ganga Bhavani D/o. K Nookaraj, Aged about 30 years, Occ: Private Employee R/o. Flat No.217, Vasavi Indra Prasta Apts, Near HDFC Bank, Czech Colony, Street No. 1, Sanathnagar, Balanagar, Medchal Malkajgiri, Hyderabad -500018
Also at: Mrs. Koruprolu Ganga Bhavani C/o. Golars Networks Pvt. Ltd., D. No. 198/5/4/F, Plot Nos. 2 to 8, Flat No. 104, Srividya Sahithi Ambrosia Apts, Patrika Nagar, Hyderabad - 500081
Also at: Mrs. Koruprolu Ganga Bhavani Door No. 1-7, Kotha Yellavaram, Narsipatnam, Vishakapatnam - 531118 ...Defendants
Please take the summons in the above O.A.No. 239/2025 filed by the applicant for recovery of money of Rs. 24,73,435/- against you. The hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 10/10/2025
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of propedies or assets other than propefties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and propefties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 10/10/2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 1st of September, 2025
(By order of the court)
Sd/- Signature of the Officer Authorised to issue Summons

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)
(CIN Number : U93000AP2015SGC105535), Email : ccdmc.amaravati@gmail.com
54-15-1, Venkateswara Nagar, Near Yalamanchili Complex, Sonovision Building, Ring Road, Vijayawada.
E-PROCUREMENT TENDER NOTICE
NIT No. 346/ADCL/LPS/2025 Dated: 02.09.2025
Name of Work: Package XXXXVI: WORLD BANK & ADB financed Amaravati development programme related to Construction of Sewage Treatment Plants (STPs) in the Zone-1, Zone-2, Zone-3, Zone-5 & Zone- 6 including design, engineering, construction, supply & installation of electro mechanical equipment, testing and commissioning in Amaravati Capital City, Andhra Pradesh on Lump sum contract (% Percentage Tender) & Performance based O&M for a period of 7 years including Defect Liability. Estimated Contract Value (ECV): Rs. 262.48 Crores
NIT No. 347/ADCL/LPS/2025 Dated: 02.09.2025
Name of Work: Package XXXXVII: Construction of Sewage Treatment Plants (STPs) in the Zone-4, Zone-7, Zone-9 & Zone-10 Including Design, Engineering, Construction, Supply & Installation of Electro-Mechanical Equipment, Testing and Commissioning in Amaravati Capital City, Andhra Pradesh on Lumpsum Contract (% percentage Tender) & Performance based O&M for a Period of 7 Years including Defect Liability. Estimated Contract Value (ECV): Rs. 290.93 Crores
NIT No. 348/ADCL/LPS/2025 Dated: 02.09.2025
Name of Work: Package XXXXVIII: Construction of Sewage Treatment Plants (STPs) in the Zone - 12 & Zone - 12A Including Design, Engineering, Construction, Supply & Installation of Electro-Mechanical Equipment, Testing and Commissioning in Amaravati Capital City, Andhra Pradesh on Lumpsum Contract (% percentage Tender) & Performance based O&M for a Period of 7 Years including Defect Liability. Estimated Contract Value (ECV): Rs. 207.85 Crores
The above three bids can be downloaded on AP e-procurement portal from 03.09.2025 to 25.09.2025 up to 15.00 Hrs. Due date for submission of Bid is 25.09.2025 up to 16.00 Hrs, Technical Bid opening is on 25.09.2025 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.adcl.in
NIT No. 349/IPD/ADCL/2025-26 Dated: 02.09.2025
Name of Work: Package XXXXIX: Establishment of Road Connectivity E3 Phase III Road to Old Mangalagiri Highway-Engineering and Construction on Lumpsum (% Tender) Basis with Defect Liability Period Two Years. Estimated Contract Value (ECV): Rs. 61.67 Crores
The above bid can be downloaded on AP e-procurement portal from 03.09.2025 to 18.09.2025 up to 15.00 Hrs. Due date for submission of Bid is 18.09.2025 up to 16.00 Hrs, Technical Bid opening is on 18.09.2025 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.adcl.in
Sd/- Chairperson and Managing Director, ADCL, Vijayawada

3-9 pg4.qxd OK:3-9 pg4.qxd 1/1/02 9:41 AM Page 1



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

-గురునానక్

# కృత్రిమ మేధ వికటాట్టహాసం!

మానవ మేధస్సును తోసిరాజని సాంకేతిక ప్రపంచంలోని వెన్ను విరుచుకుంటూ వచ్చిన 'కృత్రిమ మేధ' మానవ మేధస్సుతో ఆటలాడుకుంటోంది. కృత్రిమ మేధ ఒక విధంగా మానవాళిని హడలెత్తిస్తోంది. ఏ పేరుతో ఎలాంటి పరిస్థితుల్లో రూపకల్పన జరిగినా దుష్పరిణామాలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల కృత్రిమ మేధ వలన జరిగిన కొన్ని ఘటనల నేపథ్యంలో కృత్రిమ మేధ వికటాట్టహాసం చేస్తోందనే చెప్పాలి.. నాలుగు రోజుల క్రితం చాట్ జిపిటి సూచనలతో టీనేజర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఓపెన్ ఎఐపై తన కుమారుడి చావుకు కారణం చాట్ జిపిటేనంటూ కోర్టుకెక్కిన వైనమిది. తమ కుమారుడు పదహారేళ్ల ఆడమ్ రైన్‌ను చాట్ జిపిటి ఆత్మహత్యకు పురికొల్పిందన్నది వారి ఆరోపణ. ఇవన్నీ విచిత్రమైన ఆరోపణలే అయినా ఏ మాత్రం కొట్టేసే అంశాలు కావు. చాట్ జిపిటితో తమ కుమారుడు సంభాషిస్తున్నంత సేపూ దొర్లిన ఆలోచనలే అతని చావుకు దారితీసాయని వెల్లడి. ఆత్మహత్య విఫలమైతే తల్లిదండ్రులకు తెలియకుండా ఎలా దాచిపెట్టాలో, మద్యం ఎలా దొంగిలించాలో చాట్‌బాత్ వివరించేదన్నారు. చివరాఖరికి ఆత్మహత్య సందర్భంగా ఎలాంటి లేఖ రాయాలో కూడా చాట్ జిపిటి వివరించేదని పేర్కొన్నారు. దీనిపై ఓపెన్ ఎఐ సంస్థ సంజాయిషీ ఇచ్చుకోవల్సి వచ్చింది. పదిహేనేళ్లనాడు తమిళ దర్శకుడు శంకర్ నిర్మించిన 'రోబో' చిత్రంలో 'చిట్టి' పాత్రలో ప్రేమాభినివేశాలు పుట్టినట్లే. చాట్ జిపిటితో కూడా మానవ ప్రేరేపిత సంకల్పాల విషయమై స్పష్టంగా విశ్లేషణలు వస్తుంటాయి. వారికి సలహాలిచ్చి మరీ ఆత్మహత్యలకు పురికొల్పే దుర్ఘటనలను కృత్రిమ మేధ రూపకల్పన చేసినట్లు భావించాలి. అదే ధోరణిలో మానవుడు ఆలోచించడం చూస్తే మానవ ప్రేరిపిత ఆవేశకావేశాల కారణంగా మానవుల మధ్య విచక్షణారహిత ఆలోచనలను ప్రేరేపించడం కూడా జరిగితే మానవాళి ఏమయిపోతుందన్న ఆలోచన కూడా వచ్చినట్లు లేదు. దేశకాల మాన పరిస్థితులు భారతీయ సమాజాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నదీ ఆలోచించకలేకపోతోంది. తాజా పరిస్థితులను బట్టి కృత్రిమ మేధ వల్ల మానవ సమాజానికి చేటు తెచ్చే పరిస్థితి దాపురించింది. తమ చాట్‌బాత్‌లో ఉన్నత భద్రతా ప్రమాణాలున్నాయని ఓపెన్ ఎఐ సంస్థ వివరణ ఇచ్చినా అంతటితో సరిపోదు. సుదీర్ఘ సంభాషణ భద్రతా వ్యవస్థలు బలహీనపడినాపడొచ్చునని ఆ సంస్థ వ్యక్తం చేసింది. మరో సంఘటనలో మానవ సంకల్పిత ప్రతీకార చర్యను సూచించిన కృత్రిమ మేధ వలన ఓ తనయుడు తన తల్లిని అతి కిరాతకంగా చంపేశాడు. ఎవరి పాపమెంతో చెప్పలేకపోయినా ఓ మాజీ యాహూ టెకీ మాత్రం తనకు జన్మనిచ్చిన తల్లి ఆడమ్స్ కన్నా తాను నిరంతరం చాట్ చేసే చాట్ జిపిటి చెప్పే సూచనలు, విశ్లేషణలను అభిప్రాయాలను నమ్మి తల్లినే చంపేశాడు. ఉద్యోగం వదిలాక చాట్ జిపిటితో కాలక్షేపం చేస్తూ మానసిక ఒత్తిడికి గురయ్యేవాడు. కనెక్టికల్ నగరంలో స్టెయిన్ ఎరిక్ అనే ఇంజినీర్ ఆచర్చిలోనే తల్లిమీద ద్వేషంపెంచుకున్నాడు. భ్రమల ప్రపంచంలో బతికేవాడు. తనకు మానసిక ప్రవర్తన బాగోలేని వానిగా చిత్రీకరించి తల్లి తనను హత్య చేయబోతోందని నమ్మేవాడు. తల్లిని దోషిగా ఎంచాడు. చివరి శ్వాస వరకు తనతోనే ఉంటానని చాట్ జిపిటితో చెబుతూ దుష్కృత్యానికి ఒడిగట్టాడు. దుష్టశక్తుల విషయంలోనూ చాట్ జిపిటి సలహా తీసుకునేవాడు. అలా జరుగుతున్న సమయంలో ఒక రోజు తల్లిని విపరీతంగా గాయపరిచి తానూ గాయం చేసుకున్నాడు. తర్వాత ఆసుపత్రిలో తల్లి చనిపోయింది. ఎఐ ప్రభావంతో జరిగిన తొలి హత్యగా భావిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెల్లిజెన్స్ ఎంతటిదుష్ప్రభావాలను అందచేస్తుందో దీనినిబట్టి తెలుస్తోంది. ఇంతకు ముందు కృత్రిమ మేధతో తయారు చేసిన ఒక ప్రక్రియ క్లాడిబస్‌ను మార్పుచేయాలని చూసిన సందర్భంలో దాని రూపకర్త బ్లాక్ మెయిలింగ్‌కు గురయ్యాడు. చాట్ జిపిటి కారణంగా సమాజంలో దుష్కృత్యాలుగా ఎంచుకున్నసంగతులు, వికృత రూపాలు బయటపడి పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదముంది. మానవుల మధ్యఆత్మీయ రక్తసంబంధాల పట్ల అనుమానం రేకెత్తించే విధంగా టూల్స్‌కి రూపకల్పన జరిగితే వచ్చే సమస్యలు ఇలాగే ఉంటాయి. వీటిపై మళ్లీ యుద్ధం చేయాల్సి వస్తుందేమో. ఎఐపై మానసిక విశ్లేషణల అంశాలపై ఎలాంటి వివరణలు, సూచనలు, ఇవ్వక్కర్లేని సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం అవసరమే. జిపిటి 4.0వెర్షన్ వినియోగదారులప్రాణాలకు ముప్పు ఉందని తెలిసినా లాభార్జన కోసం ఓపెన్ ఎఐసంస్థ ఈ మాదిరి దురాగతానికి పాల్పడిందని బాధిత తల్లిదండ్రుల ఆరోపణలను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్ రూపకల్పనల్లో లోపాలు లేకుండా చూసుకోవాలి. ఒక విప్లవాత్మక సంకేతంగా భావిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను టెక్ దిగ్గజం బిల్‌గేట్స్ మరో కోణంలో కూడా విశ్లేషించారు. కృత్రిమ మేధ ఎంత అభివృద్ధి చెందినా మానవ మేధతో పోటీపడలేదని వ్యక్తం చేస్తున్నారు. సరికాదని అన్నారు. ఆశాభావాన్ని ఎవరూ కాదనలేరు. ప్రాక్టికల్‌గా చూస్తే కృత్రిమమేధ సమాజంలో ఎన్నోమోసాలకు కారణభూతమవుతోంది. దాని దుర్వినియోగం మొదలైంది. మనిషినే కృత్రిమ మేధ మింగేయగలదన్న ఆలోచనత తెలిసే సరికి సమాజం నిర్ఘాంతపోతోంది. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడుతున్న కృత్రి మేధ మానవ వినాశనానికి ఒక ఆయుధంగా తయారౌతోందంటే ఎవరూ హర్షించలేరు. ఒకపక్క కృత్రిమ మేధవలన ఎన్నో లాభాలుండొచ్చు. కానీ సహజ సృజనాత్మకతను మించింది లేదు. ఐనా ఎన్నో అద్భుతాలు వెలుగుచూస్తున్నాయి.

ఏ జీవినీ చంపొద్దు! ఎందుకంటే తిరిగి ప్రాణం పోసే శక్తి మనకు లేదు కాబట్టి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఏదైన మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.



షేక్స్పియర్

# అఫ్ఘానిస్థాన్‌లో ప్రకృతి ఆగ్రహం, మానవ విషాదం

**అఫ్ఘానిస్థాన్ ఈ విషాద వలయం నుండి బయటపడాలంటే కేవలం అత్యవసర సహాయం సరిపోదు. అంతర్జాతీయ సమాజం దీర్ఘకాలికంగా, వ్యూహాత్మకంగా సహాయం అందించాలి. సాధారణ ఇటుకలు, మట్టితో కాకుండా, భూకంపాలను తట్టుకునే నిర్మాణ పద్ధతులను, తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతికతలను వారికి పరిచయం చేయాలి. ఉదాహరణకు, బలంగా ఉండే కలప నిర్మాణాలు లేదా ఉక్కు చట్రాలను ఉపయోగించడం. భూకంపాల గురించి ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సహాయక బృందాలకు శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం, అత్యవసర సామాగ్రిని నిల్వ చేయడం చాలా అవసరం. పాఠశాలలు, గ్రామాలు, ఇతర సంస్థల ద్వారా భూకంపాల సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు తెలియజేయడం, విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం ముఖ్యం. అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం అంతర్జాతీయ సమాజంతో తిరిగిసంబంధాలు ఏర్పరచుకొని, విపత్తు నిర్వహణకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పొందాలి. ఈ విషయంలో ప్రపంచ దేశాలు కూడా సహకరించాలి.**

డి జె మోహన రావు

రెండువేల ఇరవై ఐదు ఆగస్టు 31న తూర్పు అఫ్ఘానిస్థాన్‌లోని పక్టికా ప్రావిన్స్‌ను ఒక భయంకరమైన భూకంపం కుదిపేసింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.0గా నమోదైంది. ఈ భూకంపంలో 800 మందికి పైగా ప్రజలు చనిపోయారు. వేలాది మంది గాయపడ్డారు. వారి నివాసాలు ధ్వంసమయ్యాయి. ఇలాంటి భూకంపాలు ఇతర దేశాల్లోనూ జరుగుతాయి. కానీ అక్కడ ప్రాణనష్టం అంత పెద్ద సంఖ్యలో ఉండదు. ఎందుకు? దీనికి కారణం అక్కడ నిర్మాణాల నాణ్యత. భూకంపాలు తరచుగా వచ్చే జపాన్, చిలీ, టర్కీ వంటి దేశాలు కఠినమైన భవన నియమావళి అమలు చేస్తాయి. సాధారణ గృహాలు కూడా భూకంపాల ఒత్తిడిని తట్టుకునేలా నిర్మించబడతాయి. కానీ అఫ్ఘానిస్థాన్‌లో పరిస్థితి విరుద్ధం. గ్రామాల్లో ఎక్కువ ఇళ్లు మట్టిమన్న, మట్టి ఇటుకలు, గట్టిపడని రాళ్లతో కట్టబడతాయి. ఒక్క ప్రకంపన చాలు, మొత్తం గోడ కూలిపోతుంది. ఇలాంటి బలహీన నిర్మాణాల వల్లనే తక్కువ తీవ్రత గల భూకంపం కూడా వేలాది ప్రాణాలను బలి తీసుకుంటుంది. అఫ్ఘానిస్థాన్ ఒకప్పుడు గొప్ప నాగరికతలకు నిలయం. కానీ దశాబ్దాలుగా అది యుద్ధాలు, ఘర్షణలు, మానవతా సంక్షోభాల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఈ మానవ నిర్మిత విలయానికి తోడు, నిరంతరం సంభవించే ప్రకృతి విపత్తులు ఆ దేశ ప్రజల జీవితాలను మరింత దుర్భరం చేస్తున్నాయి. ముఖ్యంగా, భూకంపాలు అఫ్ఘానిస్థాన్ భౌగోళిక పరిస్థితులలో ఒక భయంకరమైన సత్యంగా మారాయి. 2025 ఆగస్టు 31న తూర్పు అఫ్ఘానిస్థాన్‌లో సంభవించిన భూకంపం కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం కాదు. అది భూగర్భ శక్తులు, బలహీనమైన పాలన, తీవ్రమైన పేదరికం కలగలిసి సృష్టించిన ఒక భయంకరమైన విషాదం. అఫ్ఘానిస్థాన్ భూకంపాలకు నిలయంగా ఉండటానికి ప్రధాన కారణం దాని అసాధారణ భౌగోళిక స్థానం. ఈ దేశం ప్రపంచంలోనే అత్యంత క్రియాశీల టెక్టోనిక్ ప్రాంతాలలో ఒకటైన భారత, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఉంది. భారత ప్లేట్ నిరంతరం ఉత్తరం వైపు కదులుతూ, యురేషియన్ ప్లేట్‌తో బలంగా ఢీకొంటోంది. ఈ నెమ్మదిగా జరిగే ఘర్షణ వల్ల హిమాలయాలు వంటి పర్వతాలు ఏర్పడ్డాయి. ఈ ప్రక్రియ ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ ప్లేట్ల మధ్య నిరంతర ఒత్తిడి పేరుకుపోయి ఒక్కసారిగా విడుదలైనప్పుడు భూకంపాలు సంభవిస్తాయి. అఫ్ఘానిస్థాన్‌లోని హిందూకుష్ పర్వత శ్రేణులు, పాకిస్థాన్ వైపు ఉన్న చమన్ ఫాల్ట్ వంటివి ఈ ఒత్తిడికి ప్రధాన కేంద్రాలు. 2025లో సంభవించిన భూకంపం కేవలం 6.0 తీవ్రత ఉన్నప్పటికీ, దాని ప్రభావం అపారంగా ఉండటానికి కారణం దాని తక్కువ లోతు. సాధారణంగా భూకంపాలు భూమి లోపల చాలా లోతులో సంభవిస్తాయి. కానీ ఈ భూకంపం కేవలం 810 కిలోమీటర్ల లోతులో సంభవించడంతో దాని శక్తి భూమి ఉపరితలంపై నేరుగా వ్యాపించి తీవ్రమైన ప్రకంపనలను సృష్టించింది. ఇది ఇళ్లు, రోడ్లు, ఇతర నిర్మాణాలపై విధ్వంసకర ప్రభావాన్ని చూపింది. భూకంపం ప్రకృతి వైపరీత్యం కావచ్చు. కానీ ప్రాణనష్టం, ఆస్తి నష్టం ఎక్కువగా ఉండటానికి



ప్రధాన కారణం మానవ వైఫల్యం. దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్యుద్ధాలు, రాజకీయ అస్థిరత, ఆర్థిక క్షీణత వల్ల అఫ్ఘానిస్థాన్ బాగా బలహీనపడింది. దీనివల్ల దేశంలో మౌలిక సదుపాయాలు పూర్తిగా కుప్పకూలాయి. అఫ్ఘాని స్థాన్‌లోని చాలా గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళు మట్టితో, మట్టి ఇటుకలతో లేదా సరిగా పటిష్టం చేయని రాళ్లతో నిర్మించబడ్డాయి. ఈ రకమైన నిర్మాణాలు భూకంపాల వల్ల వచ్చే ప్రకంపనలను తట్టుకోలేవు. భూకంపం రాగానే అవి క్షణాల్లో కూలిపోయి, నిద్రలో ఉన్న ప్రజల ప్రాణాలను హరించాయి. భూకంపాల ప్రమాదం ఉన్నప్పటికీ, వాటిని తట్టుకునే నిర్మాణ ప్రమాణాలు అమలులో లేకపోవడం ఈ విధ్వంసానికి ప్రధాన కారణం. భూకంపం సంభవించిన పుడు సహాయక చర్యలు చేపట్టడానికి ఒక పటిష్టమైన, సమన్వయ వ్యవస్థ అఫ్ఘానిస్థాన్‌లో లేదు. తాలిబాన్ ప్రభు త్వం అంతర్జాతీయ సమాజం నుండి వేరుపడటం వల్ల సహాయం ఆలస్యంగా చేరుకుంది. అలాగే, దేశంలోని కొండ ప్రాంతాలు, దుర్గమమైన రహదారులు సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకోవడానికి అడ్డంకులుగా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి అత్యంత కీలకమైన మొదటి కొన్ని గంటలు వృథా అయ్యాయి, ఫలితంగా ప్రాణనష్టం మరింతపెరిగింది. 2025 భూకంపం అఫ్ఘానిస్థాన్‌కు కొత్త కాదు. ఈ దేశ చరిత్ర అనేక విధ్వంసకర భూకంపాల జ్ఞాపకాలతో నిండి ఉంది. 1998 తఖర్ భూకంపం ఉత్తర అఫ్ఘానిస్థాన్‌లో సంభవించి దాదాపు 4,000 మందిని బలిగొంది. ఇది గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎంతగా ప్రమాదంలో ఉన్నారో ప్రపంచానికి తెలియజేసింది. 2015 హిందూకుష్ భూకంపం అఫ్ఘానిస్థాన్‌లో సంభవించి, పాకిస్థాన్, భారతదేశం వరకు ప్రభావం చూపింది. మరణాల సంఖ్య పెద్దగా లేకపోయినా, ఈ భూకంప తీవ్రత ఆ ప్రాంత ప్రమాద స్థాయిని స్పష్టం చేసింది. 2022 పక్టికా భూకంపం 2025 నాటి భూకంపంలాగే తక్కువ లోతులో సంభవించి 800 మందికి పైగా ప్రాణాలను బలిగొంది. 2023 హెరాత్ భూకంపం ఆఫ్ఘనిస్తాన్ పశ్చిమ ప్రాంతాన్ని దెబ్బతీసి, వేలాది మంది ప్రాణాలను హరించింది. ఈ భూకంపాలు అఫ్ఘానిస్థాన్ ప్రజలకు సహజ విపత్తు అనేది కేవలం ఒక అత్యవసర పరిస్థితి కాదని అది వారి జీవితంలో ఒక నిరంతర భాగమని స్పష్టం చేశాయి. అఫ్ఘానిస్థాన్ ఈ విషాద వలయం నుండి బయటపడాలంటే కేవలం అత్యవసర సహాయం సరిపోదు. అంతర్జాతీయ సమాజం దీర్ఘకాలికంగా, వ్యూహాత్మకంగా సహాయం అందించాలి. సాధారణ ఇటుకలు, మట్టితో కాకుండా, భూకంపాలను తట్టుకునే నిర్మాణ పద్ధతులను, తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతికతలను వారికి పరిచయం చేయాలి. ఉదాహరణకు, బలంగా ఉండే కలప నిర్మాణాలు లేదా ఉక్కు చట్రాలను ఉపయోగించడం. భూకంపాల గురించి ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సహాయక బృందాలకు శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం, అత్యవసర సామాగ్రిని నిల్వ చేయ డం చాలా అవసరం. పాఠశాలలు, గ్రామాలు, ఇతర సంస్థల ద్వారా భూకంపాల సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు తెలియజేయడం, విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం ముఖ్యం. అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం అంతర్జాతీయ సమాజంతో తిరిగిసంబంధాలు ఏర్పరచుకొని, విపత్తు నిర్వహణకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పొందాలి. ఈ విషయంలో ప్రపంచ దేశాలు కూడా సహకరించాలి. 2025 ఆగస్టు 31న సంభవించిన భూకంపం కేవలం ఒక విపత్తు కాదు, ఇది అఫ్ఘానిస్థాన్ ప్రజల నిరంతర బాధలకు ఒక దర్పణం. ఈ విషాదం నుండి ప్రపంచం పాఠాలు నేర్చుకొని, అఫ్ఘానిస్థాన్‌కు భవిష్యత్తులో వచ్చే భూకంపాలను తట్టుకునేలా బలం చేకూర్చాలి. లేకపోతే, భౌగోళిక శక్తులు మానవ దుర్బలత్వం కలిసి

# భూమి 'కేంద్రం'గా పోరాటాలు ఇంకెంతకాలం?

గుర్రం రాంమోహన్ రెడ్డి

దున్నేవాడికి భూమి నినాదం ఎలా వున్నా అందరికి భూమి సమానంగా దక్కాలి. భూమి అనేది ఆత్మగౌరవానికి ప్రతీక, రాజ్యాంగంలో పేర్కొన్నట్టుగా అందరికి భూమి సేద్యం చేసుకొని ఉపాధి పొందాలని, నిర్దేశించినప్పటికి అందుతుందా అవలోకనం చేసుకోవాలి. ఎన్ని ఉద్యమాలు జరిగిన భూమి చుట్టే ఆ పోరాటాలు సాగుతున్నాయి. భూ నినాదమే ఉద్యమాలకు ఊపునిస్తున్నాయి. పేదలను కదలిస్తున్నాయి. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన మాటలను మనం మననం చేసుకోవాలి. భూమిని జాతీయం చేయాలని ఏళ్ల క్రితం అంబేద్కర్ చెప్పారు. ఇది నిజం అయింది. అవతుతోందా? అని.. బుద్ధి జీవులు శ్రమ జీవులు, ఆలోచనపరులు శ్రమికులు, విశ్లేషణ చేసుకోవాలి. ఎవరికి భూమిదక్కాలి ఎందుకు దక్కాలి, నా భూములు నాకు. నేనే జమిందారున్ని, నేనే భూస్వామిని, కష్టా జీవులు అలానే వుండాలి అనే మానవనైజాన్ని ఎవరు మార్చగలరు. భూమి అందరికి వుండాలి. వ్యవసాయం పంటలకు గిట్టుబాటు ధర ప్రభుత్వాలు చెల్లించాలి. రైతులు పండించిన పంటపై 50శాతం అదనంగా చెల్లించాలని పద్మ విభూషణ్ డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ చేసిన సిఫార్సులు ఎంతవరకు అమలు అవుతున్నాయన్న అంశాన్ని ఆలోచించాలి. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఏ పోరాటాలు జరిగిన 'భూమి' కేంద్రంగా సాగుతున్నాయి. ఎస్సీలు, ఎస్.టి.లు గిరిజనులు, ఆదివాసులు, గొండులు ఇతర వర్గాలు భూమిని నమ్ముకొని బ్రతుకు బండి లాగిస్తున్నారు. ఒక మనిషికి సగటుగా ఎంత భూమి ఉండాలి అన్నదే ప్రశ్న. ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా లాటిన్ తదితర ఖండాల్లో సగటున ఒక వ్యక్తి 8.7ఎకరాల భూమి ఉండగా భారత దేశంలో సగటు వ్యక్తికి 0.58 ఎకరాల భూమి మాత్రమే ఉంది. సంపన్నులు, భూస్వాములు చేతుల్లో వందలు, వేల ఎకరాల్లో భూమి ఉంది. సామాన్యుల చేతుల్లో గుంట, రెండు గుంటలు, 5 గుంటలు, 10 గుంటలు, 20గుంటలు, 30 గుంటలు, మహా అంటే ఒక ఎకరం, 2ఎకరాలు తప్ప భూమి ఏది? అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. రష్యాలో ఒక వ్యక్తి 7.5



ఎకరాలు, బ్రెజిల్లో 7 ఎకరాలు, చైనాలో 6.5 ఎకరాలు జర్మనీలో 5.6 ఎకరాలు. జపాన్లో 5 ఎకరాలు, భూమి ఉంటే భారత దేశంలో సగటు మనిషికి 0.58 ఎకరాల భూమి మాత్రమే ఉంది. అసలు భూమి ఎందుకు అందరికి సమానంగా లేదు. దీనికి కారణం ఎవరు? రాజకీయ పక్షాలు ఎన్నికల ముందు భూమిలేని పేదలకు భూములు పంచుతాం అని వల్లిస్తారు. కాని ఆచరణలో రూపం దాల్చిన దాఖలు లేవు. తెలంగాణ లో ఒక కోటికి పైగా పంటలు సాగు చేస్తున్నారు. పేదలు సేద్యం చేసే భూములు తక్కువే. 96శాతం వరి, 34 శాతం మొక్కజొన్న, 14 శాతం పత్తి పండిస్తుండగా సగటున పేదలు ఒక ఎకరం, అర ఎకరం కాస్త అయితే 5 ఎకరా లకు మించి లేదు. 40 నుంచి 60 లక్షల ఎకరలా అటవి, దేవదాయ, ప్రభుత్వ బంజరు భూములు తెలంగాణలో వున్నప్పటికీ ఈ భూములు సంపన్న చేతుల్లో వున్నాయి. తెలంగాణలో ఒకప్రజా ప్రతినిధికి ఏకంగా 800 ఎకరాల భూమి ఉంది. ఇలాంటి భూస్వాములు ఎంతో మంది ఉంటారు. రాష్ట్రంలో 3.6 ఎకరాల, కర్ణాకలో 4.3 ఎకరాలు, కేరళలో 2.6 ఎకరాలు, ఒడిస్సాలో 3.5 ఎకరాలు, బెంగాల్ 4.3 ఎకరాలు, బీహార్లో 1.5 ఎకరాలు, జార్ఖండ్లో 1.3 ఎకరాలు, బి.జె.పి పాలిత రాష్ట్రాలో 1.5ఎకరాల భూమి సగటు రైతుకు ఉంది. సబ్కా వికాస్ అని నినాదం వల్లిస్తున్న పాలకులు ఎవరి వికాసం కోసం పని చేస్తున్నరన్నదే ప్రశ్న. రిలయన్స్ అధినేత చేతుల్లో వేల ఎకరాలు. దేశంలోనే అతి పెద్ద మామిడితోట ఆయన చేతుల్లోనే ఉంది. ప్రపంచ మార్కెట్ను శాసిస్తుంది. భూమి కోసం కార్మికులు, రైతులు, పిడితులు, భూమికోసం ఏకంగా పోరుసాగిస్తున్న ప్పటికి పాలకులు ఎన్నికల నినాదాల వరకు పరిమితం అవుతున్నారు తప్ప సగటు బడుగు జీవి ఆత్మ గౌరవ అయినప్పటికి అయిన భూమిని అందరికి పంచడం లేదు. ఏ పోరాటం చేసిన భూమి' ప్రధాన ఎజెండగా నిలిచింది. సం పన్నులు పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులనకు పాలకులు అప్పనంగా ప్రభుత్వ భూమిని అప్పగిస్తున్నారు తప్ప.. పేదవాడి గుండె చప్పుడు వినిపించ డంలేదు. సగటు మనిషికి ఆస్తులు, అంతస్తులు లేకున్నా భూమి ఉంటే ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబిస్తుందన్న విషయం వాస్తవం కాదా "మా భూమి మాకు కావాలని తొలినాళలో పోరాటాలు చేసి విజయం సాధించారు. సగటు జీవికి భూమి ఇవాల్సిన బాధ్యత పాలకులపై లేదా అన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి.

# ప్రజావాక్కు



## విద్యార్థుల్లో పెరుగుతున్న ఒత్తిడి

ప్రస్తుత కాలంలో విద్యార్థుల్లో ఒత్తిడి స్థాయిలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. ఆశ్చర్యకరమేమిటంటే, ఈ సమస్య ఇప్పుడు ఉన్నత విద్యా స్థాయిలలోనే కాకుండా ప్రాథమిక తరగతుల నుంచే మొదలవుతోంది. చిన్న పిల్లలు చదువుతో పాటు ట్యూషన్లు, పోటీ పరీక్షల కోచింగ్, అదనపు కార్యకలాపాలు వంటి భారంతో మానసికంగా నలిగిపోతున్నారు. తల్లిదండ్రులు పిల్లలభవిష్యత్తుపై ఉన్న ఆందోళనతో వారిని చాలా చిన్న వయస్సులోనే పోటీ వాతావరణంలోకి నెట్టేస్తున్నారు. ఫలితంగా ఆటపాటలు, సృజనాత్మకత, సామాజిక పరిజ్ఞానం వంటి అంశాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. చదువుపట్ల ఆసక్తి పెరగాల్సి న వయసులో, భయం, ఒత్తిడి, నిరుత్సాహం ఎక్కువవడం ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వం, పాఠశాలలు, తల్లిదండ్రులు కలిసి ఈ సమస్యను గమనించి పరిష్కార మార్గాలు అన్వేషించాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం స్థానికసంస్థలలో బీసీ సామాజిక వర్గానికి 42శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించనున్నది. అదే తరహాలో వికలాంగులకు స్థానిక ఎన్నికలలో 5 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తుంది. అదే తరహాలో వికలాంగులకు కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ఈ దేశంలో వికలాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికిగాను సమ స్యలను పరిష్కరించుకోవడానికి గాను చట్టసభలలో విక లాంగుల ప్రాతినిధ్యం ఉండాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## బదలీలకు షెడ్యూల్ ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పీజీటీలు, టీజీటీల బదిలీలను నిర్వహించాలని దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీచర్స్ కోరుతున్నారు. డీఎస్సీ 2025 నిర్వహణకు ముందు బదిలీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలి. డీఎస్సీ 2018 ద్వారా నియమితులైన మోడల్ స్కూల్స్ సిబ్బందికి ఈ అవకాశాన్ని కల్పించాలి.

- సురేష్, ఆంధ్రప్రదేశ్

## హద్దులెరిగిన స్నేహం

చైనా, భారత్ మరలా స్నేహ యుగళగీతం అందుకోవడం ముదా వహం. రెండు దేశాలదీ హద్దులెరిగిన స్నేహమే కనుక ఇబ్బందేమీ లేదు. అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికా అహంకార ధోరణి, శత్రు, మిత్ర బేధం లేకుండా అందరికీ ఒకేలా పన్నులు వడ్డించడం వల్ల నిన్నటిదాకా ప్రత్యర్థులుగా మెలిగిన భారత్, చైనాలు తమలో దాగిన స్నేహాన్ని గుర్తించి, పెద్దపీట వేస్తున్నాయి. తమ మధ్య భేదాలకు కారణమైన సరిహద్దు సమస్య కూడా కూర్చుని పరిష్కరించుకోవాల్సి న సమస్యే తప్ప అలవికానిది కాదని చెప్తున్నాయి. అలాంటి చిన్న చిన్న విషయాలు స్నేహానికి, కలిసి ఎదగడానికి అడ్డు రాకూడదని భావిస్తున్నాయి. ఇది అవసరార్థపు కలయిక అయినంత మాత్రాన తక్కువదేమీ కాదు. ఇరుగు పొరుగు దేశాలు వాణిజ్యంలో సహకరించుకుంటే ఇరువురికీ మేలు.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## నీటి కుంటలను ఏర్పాటు చేయాలి

కేంద్ర ప్రభుత్వం తూర్పు రాష్ట్రాలకు పూర్వోదయా ప్రణాళిక అమలు చేసినట్టు ఈశాన్య రాష్ట్రాలకు అష్టాలక్ష్మి ప్రణాళిక అమలు చేసినట్టు భూపరివేష్టిత రాష్ట్రాలకు ఎందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయదు అనేదే ఇప్పుడు పెద్ద ప్రశ్న. నర్మద చెంబల్ నది లోయలో ఉండే మధ్యప్రదేశ్ గాని కృష్ణ గోదావరి నది లోయలో ఉండే తెలంగాణ కానీ ఖనిజ సిరులకు ఆలావాలం అయిన జార్ఖండ్ చత్తీస్గగడ్ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్రణాళిక అవసరం. అంత మాత్రమే కాదు నీటిని ఆపడం నీటిని భూమిలోకి ఇంకించడం ఈ ఏడూ రాష్ట్రాలకు ముఖ్యం. కాబట్టి ఉపాధి హామీ ద్వారా రైతుల భూముల్లో నీటి కుంటలు పార్కులేషన్ టాంక్స్ తవ్వించడం అవసరం.

- భారత అవినాష్, జనగామ

## జనావాసాలకు దూరంగా మద్యం షాపులు

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చే జనం ఆ మార్గం గుండా వస్తారు. మద్యం సేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరులతో ఘర్షణలు శృతి మించి కొట్టు కుంటూ ఆ దృశ్యం భయం కలుగుతున్నది. కుటుంబాల ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇకపై కొత్త షాప్ లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది.

- బొల్లోజు మేఘనాధ్, విశాఖపట్నం

# భారత్, అమెరికా బాంధవ్యంపై నీలినీడలు..

జయసూర్య

భారత్ ఆర్థిక రంగం 4.19 లక్షల కోట్ల డాలర్‌ల జిడిపితో జపాన్‌ను పక్కకు నెట్టి ప్రపంచంలో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఒక కొత్త చరిత్ర సృష్టించింది. 11 సంవత్సరాల అధికార కాలాన్ని పూర్తి చేసుకొన్నప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్, అమెరికా ఇరు దేశాల మధ్య ఇండో, పసిఫిక్ వ్యూహాత్మక భాగస్వామ్యం నుంచి వాణిజ్యం, సాంకేతికత, ఉగ్రవాద నిరోధకత, ఇంధనం ప్రధాన అంశాలుగా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 13న, అమెరికా శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో మన ప్రధానితో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమావేశం ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకుంది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్ లక్ష్యం 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్(మాగా), వికసిత భారత్ అంటే మేక్ ఇండియా గ్రేట్ ఎగైన్ (మిగా) రెండూ మరింత భాగస్వామ్యంతో 'మెగా' అవతరింప చేస్తుందని ఆద్వైపాక్షిక సమావేశం దిశానిర్దేశం అందించింది. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్, జనవరి 20న ప్రమాణస్వీకారం చేసి, 2025 సంవత్సరాన్ని సంచలన నిర్ణయాలతో ప్రభావితం చేస్తున్నాడు. 47వ దేశాధ్యక్షుడైన ట్రంప్ శాంతిదూత, నోబెల్ విజేత అనిపించుకోవాలనే తాపత్రయం స్పష్టమవుతోంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని, ట్రంప్ యంత్రాంగం నిర్ణయించి రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించే విధంగా ప్రపంచంలో ఒత్తిడి తేవటానికి వాణిజ్య యుద్ధానికి తెరతీసాడు. అగ్రరాజ్యాధిపత్యం, వ్యక్తిగత ప్రతిష్టా ప్రలోభంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ట్రంప్ ధోరణి, పాక్ ఇండియాల మధ్య ప్రగల్భాలను ఇండియా నిర్ద్వంద్వంగా జూలైలో త్రోసిపుచ్చింది. 'రష్యా చట్టం సాంక్షనింగ్' సుంకాల బెదరింపు, చట్ట వ్యతిరేక ప్రవాస భారతీయుల తరలింపు ప్రతీకార చర్యలను మోడీ ప్రభుత్వం దీటుగా స్పందించింది. ఖాతరు చేయకపోగా అమెరికా డబుల్ స్టాండర్డ్స్ వైఖరిని దుయ్యబట్టింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసిఉక్రెయిన్‌తో యుద్ధానికి భారత్ అండగా ఉందనే అవాస్తవ నేరారోపణ, ఆ యుద్ధం మోడీ చేసే యుద్ధంగా 'ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవర్రో నిందించే దిగజారుడు స్థాయికి అమెరికా చేరింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనాను, ఇతర దేశాలను వదిలిపెట్టి ఇండియాను ఒంటరి చేసి వాణిజ్య యుద్ధంతో ఇంకా రెచ్చగొట్టే కంటగింపు వ్యవహారాలకు,



అమెరికా పాల్పడుతోంది. ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా శరవేగంగా పరివర్తన చెందే బాటలోపయనిస్తున్న భారత్, ట్రంప్ ప్రభుత్వ కుత్సిత మనస్తత్వం కారణంగా 47 బిలియన్ డాలర్‌ల విలువైన అంచనా ఎగుమతులపై ప్రభావం పడుతోంది. అయినా కయ్యానికి కాలుదువ్వే రెచ్చగొట్టే వ్యాఖ్యలను, మోడీ ప్రభుత్వం పట్టించుకోకుండా రాజకీయ విజ్ఞతతో వ్యవహరిస్తోంది. ఏడు నెలల విరామం తర్వాత సెప్టెంబరు 26న ఐక్యరాజ్యసమితి జనరల్‌అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించేందుకు ప్రధాని మోడీ అక్కడకు వెళ్లవలసి ఉంది. ఫిబ్రవరి నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు ట్రంప్ సృష్టిస్తున్న ఆర్థిక యుద్ధ పరిణామాల నేపథ్యంలో భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఏకాభిప్రాయం ఎంతవరకు సాధించగలదో వేచి చూడవలసినదే. భారత వ్యవసాయ రంగాన్ని, పాడి పరిశ్రమ రంగాన్ని అమెరికా కంపెనీల కోసం తెరిచేందుకు భారత్‌కు సుముఖత లేదు. ఇరుదేశాల మధ్య పలు విడతలు చర్చలు కొనసాగినా, ఏకాభిప్రాయ సాఫల్యం అంతగా లేదు. పైగా అపరాధ సుంకాలు. అమెరికా విధించిన వాణిజ్య సమర నేపథ్యంలో 2025 సంవత్సరాంతంలో భారత్‌తో వివిధ దేశాల వాణిజ్య సంబంధ బాంధవ్యాలు అత్యంత కీలకంగా మార్పు చెందనున్నాయి. రెడీమేడ్ దుస్తులు, ఔళిపరిశ్రమ, రత్నాలు, ఆభరణాలు, రొయ్య పరిశ్రమ, తివాసీ, ఫర్నిచర్ వంటి రంగాలు ఈ నిర్హేతుక సుంకాల ప్రభావం వలన దెబ్బతినే దుస్థితి పొంచి ఉంది. ఆగస్టు 6న ట్రంప్14329 ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు, ఆగస్టు 27 నుంచి అమలు అవుతోంది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్'ల అధ్యక్షుడు ఎన్.సి.రల్హాన్ వివరణ ప్రకారం ఇండియానుంచి అమెరికా ఎగుమతి షిప్‌మెంట్స్ (47-48 బిలియన్ విలువ డాలర్‌లు) ఉత్పత్తులు, చైనా, వియత్నాం, కంబోడియా, ఫిలిప్పైన్స్, తదితర సౌత్ ఈస్ట్, సౌత్ ఏసియన్ దేశాలతో పోలిస్తే పోటీ కోల్పోయి తీవ్రంగా దెబ్బతింటాయి. నేడు భారత్ రూ.3 లక్షల కోట్ల విలువైన వస్త్రాలు, నేత ఉత్పత్తులు, సరుకులు ఎగుమతి చేస్తూ ప్రపంచంలో ఆరో అతి పెద్ద ఎగుమతి దారునిగా ఉంది. 2030 నాటికి రూ. 9 లక్షల కోట్లకు పెంచాలని మోడీ ప్రభుత్వం రైతులు, నేత కార్మికులు, డిజైనర్లు వ్యాపారుల వృద్ధికి కొత్త మార్గాలు వేస్తోంది. గత 11సంవత్సరాలలో స్వదేశీ మంత్ర ప్రాధాన్యత కారణంగా దేశంలో పెట్టుబడి వ్యయాలు గణనీయంగా పెరిగాయి. 2025-26లో ఈవ్యయం రూ.11.2 లక్షల కోట్లకు చేరింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో సమ్మిళిత వృద్ధి, జాతీయ స్వదేశీ సాధికారత, స్వావలంబన దిశలో ఆత్మనిర్భర్ భారత్ పురోగమిస్తోంది. మిస్టర్ ప్రైమ్ మినిస్టర్ యూ ఆర్ గ్రేట్' అని రాసి మన ప్రధానికి పుస్తకాన్ని బహుకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మానసిక, వ్యక్తిత్వ ప్రవర్తన ప్రపంచ రాజకీయ నీతిజ్ఞులకు విస్మయం కలిగిస్తోంది.

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నియంతలతో మోడీకి సావాసమా?



ఎంత చేసినా.. చివరికి భారత్ మాతోనే: అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** షాంఘై సహకార సదస్సు (ఎస్‌ఇఒ) తర్వాత భారత్‌పై ట్రంప్ కార్యవర్గం అక్కసు మరింత పెరిగిపోయింది. తాజాగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ ఎస్‌ఇఒ సదస్సు మొత్తం నాటకీయంగా ఉందని అభివర్ణించారు. ఆయన ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని విమర్శించారు. ఆ చర్యలు ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎగదోసేలా ఉన్నాయన్నారు. ఎస్‌ఇఒ సదస్సు సుదీర్ఘంగా జరిగినా.. నాటకీయంగా ఉందని పేర్కొన్నారు. ఏది ఏమైనా భారత్ మాత్రం అతిపెద్ద ప్రజాస్వామ్యమన్నారు. దాని విలువలు మాకు దగ్గరగా ఉంటాయి గానీ, చైనా, రష్యాలకు కాదన్నారు. చైనా, భారత్‌లు రష్యా యుద్ధానికి బలం చేకూరుస్తుండటం వల్లే తాము, మిత్ర దేశాలు రంగంలోకి దిగామని బెసెంట్ పేర్కొన్నారు. భారత్–అమెరికా బంధం బలమైన పునాదులపై ఉందన్నారు. ఇరు దేశాలు అభిప్రాయభేదాలను పరిష్కరించుకొనే సత్తా ఉన్నవేనని అన్నారు. అదే సమయంలో భారత్‌పై ఆంక్షలకు వాణిజ్య చర్చలు మందకొడిగా సాగడం కూడా ఓ కారణమని పేర్కొన్నారు. రష్యా చర్యలకు అన్ని ఆప్షన్లు తమ పరిశీలనలో ఉన్నట్లు బెసెంట్ పేర్కొన్నారు. మరోవైపు భారత ప్రధాని నరేంద్రమోడీ– రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ ముగిసిన కొన్ని గంటల సమయంలోనే ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. భారత్‌తో వాణిజ్యం పూర్తిగా ఏకపక్షంగా ఉందని పేర్కొన్నారు. అధిక సుంకాల కారణంగా భారత్‌కు అమెరికా వస్తువులను విక్రయించలేకపోతోందని ఆరోపించారు. భారత్ జీరో టారిఫ్‌లకు అంగీకరించినా అప్పటికే సమయం చేదాటి పోయిందన్నారు.

ట్రంప్ కార్యవర్గం మొత్తం భారత్‌పై ఆంక్షలకు రష్యా చమురు, వాణిజ్య చర్చలను కారణంగా చెబుతుంటే ప్రత్యర్థులు మాత్రం ట్రంప్ స్వార్థంతో న్యూఢిల్లీని దూరం చేసుకొన్నట్లు చెబుతున్నారు. ఆయన నోబెల్ బహుమతి పొందేందుకు భారత్ సహకరించలేదన్న అక్కసే కారణమని కొందరు అంటున్నారు. తాజాగా అమెరికా మాజీ ఎన్ఎస్ఎ జాన్ సులేవాన్ మాట్లాడుతూ పాకిస్థాన్‌తో కుటుంబ వ్యాపార ఒప్పందాల కోసం భారత్ స్నేహాన్ని అమెరికా అధ్యక్షుడు వదులుకొన్నారని చెప్పారు.

**అది సిగ్గుచేటు:** ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి భారత్‌పై తన నోటికి పనిచెప్పారు. అతిపెద్ద నియంతలతో కలిసి ప్రధాని మోడీ వేదిక పంచుకోవడం సిగ్గుచేటన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ భారత్ ఐరోపా, ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయాలని రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేయాలన్నారు. శాంతికి మార్గం అన్నివైపుల నుంచి వెళుతుందని దానిలో న్యూఢిల్లీ నుంచి కూడా అని పేర్కొన్నారు.

# జిన్‌పింగ్ రైట్‌హ్యాండ్‌తో మోడీ భేటీ..ఆంతర్యమేమిటి?



**బీజింగ్, సెప్టెంబరు 2:** చైనా కమ్యూనిస్టు పార్టీలో కైక్వీ చాలా కఠినమైన వ్యక్తి. ఆయను అసలు నవ్వడు అనే పేరుంది. అతడు అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు కుడిభుజం అని పార్టీ వర్గాలు చెబుతుంటాయి. పార్టీలో పలు కీలక పదవులను ఆయన నిర్వహిస్తున్నారు. బీజింగ్‌లోని విదేశీ దౌత్యవేత్తలు ఆయనతో భేటీ కావడానికి ఆసక్తి చూపినా చాలావరకు ఆయన వాటికి దూరంగా ఉంటారు. కానీ, ఇటీవల ప్రధాని మోడీ చైనా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా కైక్వీని రంగంలోకి దింపారు. భారత ప్రధానితో ఇరుదేశాల సంబంధాలపై చర్చించాలని సూచించారు. ప్రధాని మోడీ–కైక్వీ మధ్య దాదాపు 45నిమిషాలపాటు సమావేశం జరగడం తింజాయన్ దౌత్యవర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. ఈ సందర్భంగా ప్రధాని తన ఆలోచనలను ఆయనతో పంచుకున్నారు. ఎస్‌సిఒలో పాల్గొన్న ఏ దేశ నాయకుడినీ ఆయన బహిరంగంగా కలవలేదు. కానీ, మోడీ జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి మాత్రం హాజరయ్యారు. ఇరు దేశాల సంబంధాలు వేగంగా సాధారణ స్థితికి చేరడానికి ఈ భేటీ దోహదపడుతుందని నమ్ముతున్నారు. చైనాలోని భారత వ్యతిరేక వర్గాలకు ఈ భేటీ బలమైన సంకేతాలు పంపినట్లు భావిస్తున్నారు.

**ఎవరీ కైక్వీ..?** కైక్వీ ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్‌లో ఫస్ట్‌ర్యాంకింగ్ హోదా, పొలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. అన్నింటికీ మించి జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయనకు చీఫ్ ఆఫ్ స్టాఫ్. మావో యుగం తర్వాత ఈ రెండు పదవులు ఏకకాలంలో చేపట్టిన వ్యక్తి ఆయనే. చైనాలోని అధికార క్రమంలో ఐదో స్థానంలో ఉన్నారు. ఫుజియాన్ ప్రావిన్స్‌కు చెందిన కై, షీ జిన్‌పింగ్‌ను 1980లో తొలిసారి కలిశారు. ప్రస్తుతం ర్యాంకులు ఎలా ఉన్నా చైనా ప్రీమియర్ లి క్వియాంగ్‌తో సమానంగా ఆయన మాట చెల్లుబాటుఅవుతుంది.

# మేడిన్ ఇండియా విక్రమ్ 32 చిప్ ప్రధాని మోడీకి అందజేత

## సెమికాన్ సదస్సులో అందచేసిన కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మంగళవారం భారతదేశంలో తయారు చేసిన తొలి చిప్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. 'విక్రమ్ 32' బిట్ ప్రాసెసర్, నాలుగు ఆమోదించిన ప్రాజెక్టుల టెస్ట్ చిప్‌లను కూడా ప్రధాని మోదీకి అందించారు. నేటి సాంకేతికతకు సెమీకండక్టర్లు చాలా ముఖ్యమైనవి. ఆరోగ్య సంరక్షణ, రవాణా, కమ్యూనికేషన్, రక్షణ, అంతరిక్షం వంటి ముఖ్యమైన వ్యవస్థలలో ఇది ఉపయోగించడం జరుగుతుంది. చైనాఅమెరికా మధ్య నిజమైన యుద్ధం చిప్ పర్యావరణ వ్యవస్థకు సంబంధించినదే. ప్రపంచం మొత్తం డిజిటల్, ఆటోమేషన్ వైపు కదులుతున్నందున, ఆర్థిక భద్రత, వ్యూహాత్మక స్వాతంత్రం కోసం సెమీకండక్టర్లు అవసరం అయ్యాయి. పధానమంత్రి మోదీ మంగళవారం ఢిల్లీలో సెమికాన్ ఇండియా 2025ను ప్రారంభించారు. 2021 నుండి దేశంలో 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. దీనిపై 18 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం, ప్రధానమంత్రి దార్శనిక ఆలోచనతో కొత్త ప్రారంభం కోసం మేము మొదటిసారి కలిశామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. మేము ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌ను ప్రారం భిం చాము. కేవలం 3.5 సంవత్స రాలలో, ప్రపంచం భారతదేశం వైపు నమ్మకంగా చూస్తోంది. నేడు, దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల తయారీ వేగంగా జరుగుతోంది. ఇప్పుడే మొదటి మేడ్‌ఇన్ ఇండియా" చిప్‌ను ప్రధాని మోదీకి అందించామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# నేను చనిపోయినా ఆజాద్ మైదాన్ వీడి వెళ్లేదిలేదు..

## మరాఠా రిజర్వేషన్ ఉద్యమకారుడు మనోజ్‌పాటిల్ జరాంగే



**ముంబయి, సెప్టెంబరు2:** మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ నిరాహార దీక్ష చేపట్టిన మనోజ్ జరంగే పాటిల్ తను చనిపోయినా సరే నిరాహార దీక్ష చేస్తున్న ఆజాద్ మైదానాన్ని వదిలి వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. ముంబయి పోలీసులు నిరాహార దీక్ష కొనసాగించడానికి అనుమతి నిరాకరించిన నేపథ్యంలో మనోజ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై నిరసనకారులు ముం బయిలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై మనోజ్ మండిపడ్డారు. మరాఠా రిజర్వేషన్లకు మద్దతుగా ఎగిసిపడుతున్న ప్రజా నిరసనలను మీరు తట్టుకోలేరు అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీసు హెచ్చరించారు. మీరు ప్రజా నిరసనలను తట్టుకోలేరు. నేను చనిపోయినా సరే, ఈ స్వేచ్ఛా మైదానం నుంచి లేవను. ఒక వేళ నేను చనిపోతే, మీరు మౌనంగా ఉండండి. ఒక వేళ మీరు పోలీసులను ఉపయోగించి, నిరసనకారులను తరిమికొట్టాలనుకుంటే, దానికి మీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించకోకతప్పదని జరాంగె పేర్కొన్నారు. మరాఠాలకు రిజర్వేషన్లు కోరుతూ మనోజ్ జరంగే పాటిల్ చేపట్టిన నిరాహార దీక్ష వల్ల ముంబయి జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా ఆజాద్ మైదాన్ వెలుపల నిరసనకారుల వాహనాలు ఉండడంతో ట్రాఫిక్ జామ్ అయిపోయి, సామాన్య ప్రజానీకానికి తీవ్రమైన ఇబ్బంది ఏర్పడింది. ఈ నేపథ్యంలో బొంబాయి హై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మనోజ్ పాటిల్ నిర్దేశిత నిబంధనలు, షరతులు ఉల్లంఘింటారని, అందువల్ల దీక్షకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. లేకుంటే కోర్టు ధిక్కరణ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనితో ముంబయి పోలీసులు ఆజాద్ మైదాన్ ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని నిరసనకారులను కోరారు. న్యాయం జరుగుతుందని నాకు 100 శాతం నమ్మకం ఉంది. ప్రస్తుతం ముంబయిలో ఎక్కడా ట్రాఫిక్ జాంలేదు. మావాళ్లు తమ వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించి, షెడ్లలో పార్క్ చేశారు. ఆజాద్ మైదాన్ నుంచి మమ్మల్ని తరిమికొట్టాలనుకుంటే, అది ప్రభుత్వానికే నష్టం. గత రెండేళ్లుగా మేము శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నాం. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టం పరిధిలోనే నిరసనలు కొనసాగిస్తున్నాం. కోర్టు కూడా మాకు న్యాయం చేస్తుందని మేము ఆశిస్తున్నామని, మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలనే తమ డిమాండ్ నెరవేరే వరకు నిరసనకారులు ముంబయి విడిచి వెళ్లరని మనోజ్ పాటిల్ స్పష్టం చేశారు.

# 100 బిలియన్ డాలర్లకు ద్వైపాక్షిక వాణిజ్యం

## ఢిల్లీలో అరబ్‌ఎమిరేట్స్ మంత్రితో కేంద్ర మంత్రి సమీక్ష



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారత్, యూఏఈ ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా 2030 నాటికి చమురేతర ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని సమున్నత లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని (సెపా) సమీక్షించిన అనంతరం, మారుతున్న ప్రపంచ వాణిజ్య పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, యూఏఈ విదేశీ వాణిజ్య మంత్రి థానీ బిన్ అహ్మద్ అల్ జెయోదీ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీ వివరాలను కేంద్ర ప్రభుత్వం విడుదలచేసింది. సెపా ఒప్పందం కింద సాధించిన ప్రగతిని మంత్రులిద్దరూ సమీక్షించారు. భవిష్యత్తులో పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చారు. వాణిజ్యాన్ని మరింత సులభతరం చేసేందుకు స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్ (రూపాయి దిర్హామ్), యూఏఈలో 'భారత్ మార్ట్' ఏర్పాటు వంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఇరు దేశాల మంత్రులు అభిప్రాయపడ్డారు. వాణిజ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవడం ద్వారా సెపా పర్యవేక్షణను మెరుగుపరచాలని నిర్ణయించారు. భారత ఫార్మా కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు యూఏఈలో కొత్తగా ఏర్పాటైన ఎమిరేట్స్ డ్రగ్ ఎస్టాబ్లిష్‌మెంట్ కీలక పాత్ర పోషిస్తుందని భారత ప్రతినిధి బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈసమావేశంలో భాగంగా ఫార్మా, ఆహార రంగాల ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో పాటు 2026లో దుబాయ్‌లో జరిగే 'గల్ఫ్ ఫుడ్' ప్రదర్శనలో భారత్‌ను భాగస్వామ్య దేశంగా గుర్తించేందుకు ఒప్పందం కుదిరింది.

# ప్రత్యేకరైలులో చైనా చేరుకున్న కొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్



**ప్యాంగ్యాంగ్(ఉత్తరకొరియా), సెప్టెంబరు 2:** అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా నేతృత్వంలోని ప్రపంచ కూటమికి బలమైన సంకేతాలు పంపుతూ ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మంగళవారం చైనాలో అడుగుపెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో జరగనున్న సైనిక కవాతులో ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా హాజరుకానుండటం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ప్యాంగ్యాంగ్ నుంచి తన ప్రత్యేక బుల్లెట్‌ప్రూఫ్ రైలులో విదేశాంగ మంత్రి చో సోన్‌హుయ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బయల్దేరిన కిమ్ బీజింగ్‌కు చేరుకున్నారని ఉత్తర కొరియా అధికారిక మీడియా వెల్లడించింది. 2023లో రష్యా పర్యటన తర్వాత కిమ్ విదేశాలకు వెళ్లడం ఇదే తొలిసారి. అలాగే, 2019 జనవరి తర్వాత ఆయన చైనాలో పర్యటించడం కూడా ఇదే ప్రథమం.



# ఇళ్లల్లోకి యమున వరద నీరు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** గత కొన్నిరోజులుగా ఉత్తరాదిలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. హర్యానాలోని మయునానగర్‌లోని హత్నికుండ్ బ్యారేజీ వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుండడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో ఢిల్లీలోని యమునా నది డేంజర్ మార్క్ దాటి ప్రవహిస్తోంది. ఇళ్లల్లోకి వరద నీరు చేరుతుండడంతో యమునా తీర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు వరద హెచ్చరికను జారీ చేశారు. మంగళవారం తెల్లవారుఝామున యమునా నది 205.33 మీటర్ల డేంజర్ మార్క్ దాటడంతో దేశ రాజధానిలో భారీ వరదలు పోటెత్తే అవకాశం ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే ఖాళీ చేసి, ప్రభుత్వం ఏర్పాటుచేసిన సహాయక శిబిరాలకు చేరుకోవాలని సూచించింది. మరోవైపు మంగళవారం సాయంత్రంలోగా యమునా నది 206 మీటర్ల ఎత్తుకు చేరుకోవచ్చని వాతావరణశాఖ అంచనావేస్తోంది. దీంతో పలు కార్యాలయాలు తమ ఉద్యోగులను ఇంటి నుంచే పని చేయాలని సూచించాయి. పలు పాఠశాలలు ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నాయి. భారీ వర్షాలకు వరద నీరు పోటెత్తడంతో ఢిల్లీ రోడ్లు జలమయమయ్యాయి. ఢిల్లీ, జైపూర్ హైవేపై 7,8 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. దాదాపు 3 గంటలకు పైగా ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రతిపక్షాలు ఢిల్లీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.



# పంజాబ్ ఆప్‌లో భగ్గుమన్న విభేదాలు

**సనౌర్ (పంజాబ్), సెప్టెంబరు 2:** పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పార్టీ ఢిల్లీ నాయకత్వాన్ని, ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌ను బహిరంగంగా విమర్శించిన కొన్ని గంటల్లోనే సనౌర్ ఎమ్మెల్యే హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా అత్యాచారం ఆరోపణలపై అరెస్ట్ కావడం రాజకీయంగా కలకలం రేపుతోంది. గత రాత్రి 10:17 గంటలకు పటియాలా సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌లో హర్మీత్ సింగ్ మాజీ భార్య ఫిర్యాదు చేశారు. 2014 ఫిబ్రవరి నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఎమ్మెల్యే తనపై అత్యాచారానికి పాల్పడ్డారని, మోసం చేశారని, బెదిరించారని ఆమె ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన కొన్ని గంటల్లోనే, మంగళవారం ఉదయం హర్యానాలోని కర్నాల్‌లో ఉన్న బంధువుల గ్రామంలో హర్మీత్ సింగ్‌ను పంజాబ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## శబరిమలై ఆచారాలను పరిరక్షిస్తాం.. టిడిబి ఛైర్మన్‌ప్రశాంత్

**తిరువనంతపురం, సెప్టెంబరు 2:** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో మహిళలను అనుమతించాలనే తన వైఖరి నుంచి ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు వెనక్కి తగ్గుతోంది. శబరిమల ఆచారాలను పరిరక్షిస్తామని, సుప్రీంకోర్టును ఒప్పించడానికి ప్రయత్నిస్తామని టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ వెల్లడించారు. మహిళల ప్రవేశానికి సంబంధించిన పిటిషన్‌లో న్యాయ నిపుణులతో సంప్రదించిన తర్వాత కొత్త అఫిడవిట్‌ను అత్యున్నత న్యాయస్థానంలో సమర్పించాలని బోర్డు యోచిస్తోంది. సెప్టెంబరు 20న పంబా నది ఒడ్డున గ్లోబల్ అయ్యప్ప సమావేశం భారీ ఎత్తున నిర్వహిస్తామని దేవాదాయ శాఖ మంత్రి వి.ఎన్.వాసవన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ మీడియాతో మాట్లాడారు. మహిళల ప్రవేశ పిటిషన్‌లో న్యాయనిపుణులతో సంప్రదించి కొత్త అఫిడవిట్ సమర్పించాలని బోర్డు పరిశీలిస్తోంది. ఈ విషయం ఇప్పుడు సుప్రీం కోర్టు ముందు ఉంది.



# 1400కు పెరిగిన అప్ఘాన్ భూకంప మృతులు

## 3వేలమందికిపైగా గాయాలు, భారత్‌నుంచి ఆహారం, టెంట్లు సరఫరా

**కాబూల్, సెప్టెంబరు 2:** అఫ్గానిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య 1400 దాటింది. మరో 3,000 మందికిపైగా గాయపడ్డారు. 6.0 తీవ్రతతో సంభవించిన భూకంప తాకిడికి గ్రామాలకు గ్రామాలే ధ్వంసమయ్యాయి. తాలిబన్ ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వేల సంఖ్యలో ప్రజలు ఇంకా శిథిలాల కిందే చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. మరోవైపు భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, అన్ని రకాలుగా సాయం చేస్తామని హామి ఇచ్చారు. బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులను భారత్ కంటైనర్లలో పంపించింది. పర్వత ప్రాంతమైన తూర్పు అఫ్గానిస్థాన్‌లో భూకంపం తాకాయి. శిథిలాల కింద అనేకమంది ఇంకా సజీవంగా ఉన్నారని అనుమానిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న ఆప్తులను రక్షించుకొనేందుకు చేతులతోనే చాలా మంది మట్టిని తవ్వితీస్తున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. సాయం అందడంలో జరుగుతున్న జాప్యం కారణంగా వీరంతా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రంతా పలు మార్లు భూమి కంపిస్తూనే ఉందని తెలిపారు. పాకిస్థాన్‌లోనూ పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. ఇప్పటికే మానవతా సాయాన్ని భూకంప ప్రభావిత ప్రాంతాలకు పంపించడం ప్రారంభించామని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు. వాటిలో బియ్యం, ఇతర ఆహార పదార్థాలు ఉన్నాయి. అంతకు ముందు భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, ఆఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి మోలావి అమీర్ ఖాన్ ముత్తాకోతో మాట్లాడారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాబుల్‌కు భారత్ 1000 కుటుంబాలకు సరిపడ టెంట్లను పంపించిందని పేర్కొన్నారు. 15 టన్నుల ఆహార సామగ్రిని పంపించందని తెలిపారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ కష్ట సమయంలో ఆఫ్గానిస్థాన్‌కు భారత్ అండగా ఉంటుందని అన్నారు.

# బాలివుడ్ డైరెక్టర్ సంజయ్‌లీలా భన్సాలీపై ఎఫ్ఐఆర్

**జైపూర్, సెప్టెంబరు 2:** ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ వివాదంలో చిక్కుకున్నారు. తన ప్రతిష్ఠాత్మక చిత్రం 'లవ్ అండ్ వార్' కోసం లైన్ ప్రొడ్యూసర్‌గా నియమించుకుని, డబ్బులు చెల్లించకుండా మోసం చేయడమే కాకుండా, తనపై దాడి చేసి బెదిరించారని ఆరోపిస్తూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఘటన రాజస్థాన్‌లో చోటుచేసుకుంది. రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లా, బిచ్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఎఫ్ఐఆర్ నమోదైనట్లు పోలీసులు తెలిపారు. జోధ్‌పూర్‌కు చెందిన రాధా ఫిల్మ్స్ అండ్ హాస్పిటాలిటీ సీఈఓ ప్రతీక్ రాజ్ మాథుర్ ఈ ఫిర్యాదు చేశారు. 'లవ్ అండ్ వార్' చిత్రానికి తనను లైన్ ప్రొడ్యూసర్‌గా నియమించుకున్నారని, ఈ మేరకు అధికారిక ఒప్పందం లేకపోయినా ఈమెయిల్ ద్వారా ధ్రువీకరించారని ఆయన తెలిపారు. ప్రభుత్వ అనుమతులు, భద్రతా ఏర్పాట్లు వంటి కీలక పనులన్నీ తానే చూసుకున్నానని, అయితే తర్వాత తనను తొలగించి, ఇవ్వాల్సిన పారితోషికం చెల్లించలేదని మాథుర్ ఆరోపించారు. కేవలం డబ్బులు ఎగ్గొట్టడమే కాకుండా, తనతో దురుసుగా ప్రవర్తించారని కూడా మాథుర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు 17న బికనీర్‌లోని హోటల్ నరేంద్ర భవన్‌లో భన్సాలీ, ఆయన ప్రొడక్షన్ మేనేజర్లు ఉత్కర్ష్ బాలి, అర్వింద్ గిల్ తనను తోసివేసి, తీవ్ర పదజాలంతో దూషించారని ఆరోపించారు. భవిష్యత్తులో తన కంపెనీకి అవకాశాలు రాకుండా అడ్డుకుంటామని బెదిరించారని కూడా ఆయనతెలిపారు. నమ్మకద్రోహం, చీటింగ్ కింద ఈ కేసునమోదు చేశారు. మొదట పోలీసులు కేసునమోదు చేయడానికి నిరాకరించడంతో మాథుర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# సంక్షిప్తంగా..

## మహారాష్ట్ర మసీదులో గణేశుడు



**ముంబయి, సెప్టెంబరు 2:** మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా గొట్ఖిండీ గ్రామం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ఇక్కడ స్థానికులు ఏటా గణేశుడి విగ్రహాన్ని మసీదులో ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. 1980లో ఈ సంప్రదాయం ప్రారంభమైంది. ఆ యేడాది భారీ వర్షం కారణంగా ఓ గణపతి విగ్రహాన్ని మసీదులోకి మార్చారు. అప్పటి నుంచి ఏటా మసీదులోనే వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు. హిందూ ముస్లింలు, ఉమ్మడిగా ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. ఒకసారి బక్రీద్, వినాయక చవితి ఒకేసారి రాగా, ముస్లింలు నమాజ్ మాత్రమే చేసి, కుర్బానీకి దూరంగా ఉన్నారు.

## ఐసియులో శిశువులను కరిచిన ఎలుకలు




**భోపాల్, సెప్టెంబరు 2:** ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్న ఇద్దరు శిశువులను ఎలుకలు కరిచిన ఘటన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో చోటుచేసుకుంది. వారం కిందట జన్మించిన ఇద్దరు శిశువులను, రాష్ట్రంలోని అతిపెద్ద ఆసుపత్రుల్లో ఒకటైన మహారాజ యశ్వంతరావు చికిత్సాలయలోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్చారు. ఐసియూలో చికిత్స తీసుకుంటున్న ఆ శిశువుల శరీరాలపై గాయాలను గుర్తించిన నర్సుల బృందం డాక్టర్లకు సమాచారం అందించారు. దీంతో ఐసియులో ఉన్న సిసిటివిని పరిశీలిస్తే ఆ పసిపిల్లల వద్దకు ఎలుకలు వచ్చిన దృశ్యాలు కనిపించాయి. దీంతో అవే శిశువులను గాయ పరిచినట్లు అనుమానిస్తున్నారు. మొదటగా ఈ ఘటన ఆదివారం జరుగగా, మరుసటి రోజే మరో ఘటన జరగడం గమనార్హం. దీంతో అక్కడి వైద్య నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శ నగా కనిపిస్తోందని శిశువుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సూడాన్‌లో కొండచరియలు విరిగిపడి 1000 మంది మృతి



**ఖర్టూమ్, సెప్టెంబరు 2:** సూడాన్‌లో ఓ పెను విషాదం చోటుచేసుకుంది. పశ్చిమ సూడాన్‌లోని మర్రా పర్వత ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో ఏకంగా వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర దుర్ఘటనలో ఓ గ్రామం పూర్తిగా నేలమట్టం కాగా, ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. సూడాన్ లిబరేషన్ మూవ్‌మెంట్/ఆర్మీ (ఎస్ఎల్ఎం/ఏ) ఈ విషయాన్ని ధృవీకరించింది. కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆగస్టు 31వ తేదీన ఈ దుర్ఘటన జరిగిందని అబ్దెల్వాహిద్ మహ్మద్ నూర్ నేతృత్వంలోని ఈ బృందం తెలిపింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు, పురుషులు ఉన్నారని పేర్కొంది. ఉత్తర డార్ఫుర్ రాష్ట్రంలో సైన్యానికి, పారామిలిటరీ రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్)కు మధ్య భీకర అంతర్యుద్ధం జరుగుతుండటంతో ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రజలు మర్రా పర్వత ప్రాంతాలకు శరణార్థులుగా వలస వచ్చారు. ఇప్పటికే ఆహారం, మందుల కొరతతో ఇబ్బందులు పడుతున్న వీరు, ఇప్పుడు ప్రకృతి విపత్తు రూపంలో మృత్యువాత పడటం అందరినీ కలచివేస్తోంది.

## ప్రపంచ యాత్రికుని బైక్ చోరీ




**నాటింగ్‌హామ్ (బ్రిటన్), సెప్టెంబరు 2:** బైక్ పై ప్రపంచ యాత్రకు బయ లుదేరిన ముం బై యువకుడు యోగేశ్ అలెకరికి యూకేలో చేదు అనుభవం ఎదురైంది. నాటింగ్ హామ్ లోని ఓ పార్క్‌లో పెట్టిన బైక్ ను దొంగలు ఎత్తుకెళ్లారు. స్థానికంగా ఉంటున్న ఓ స్నేహితుడిని కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసి తిరిగొచ్చే సరికి బైక్ మాయమైందని యోగేశ్ వాపోయాడు. నలుగురు యువకులు తన బైక్‌ను ఎత్తుకెళ్లినట్లు సీసీటీవీ కెమెరాల్లో రికార్డైందని చెప్పాడు. పాస్ పోర్ట్, వీసా వంటి కీలక డాక్యుమెంట్లతో పాటు డబ్బు కూడా అం దులోనే ఉండిపోయిందని పేర్కొన్నాడు. ప్రస్తు తం తాను కట్టుబట్టలతో మిగిలానని వాపో యాడు. 2025 మే 1న ముంబై నుంచి బైక్ పై ప్రపంచయాత్రకు బయలుదేరానని యోగేశ్ చెప్పారు. ఇప్పటి వరకు 118రోజుల్లో 17 దేశా లను చుట్టేశానని, మొత్తంగా 24వేల కిలోమీ టర్లు తిరిగానని యోగేశ్ వివరించాడు. బైక్ చోరీ కావడంతో ప్రస్తుతం యాత్ర కొనసాగించాలన్నా ఇంటికి చేరుకోవాలన్నా వీలులేకుండా పోయిం దని నిరాశ వ్యక్తం చేశాడు. దొంగలు బైక్ ఎత్తుకెళుతున్న సీసీటీవీ ఫుటేజీని షేర్ చేస్తూ తన ఈ పోస్టును షేర్ చేయాలని, అధికారులు వేగంగా స్పందించేందుకు సాయం చేయాలని ఫాలోవర్లకు విజ్ఞప్తి చేశాడు.

03-09pg6exHMNWJQEP.qxd:03-09pg6exHMNWJQEP.qxd 1/1/02 9:22 AM Page 1



# ఎరువుల అక్రమ విక్రయాలు, బ్లాక్ మార్కెటింగ్‌పై ఉక్కుపాదం

## - సీఎం చంద్రబాబునాయుడు



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎరువుల అక్రమ విక్రయాలు,బ్లాక్ మార్కెటింగ్‌పై ఉక్కుపాదం మోపాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయు ఆదేశించారు.రైతులకు ఎరువులకు లోటు ఉందనే మాట విన్పించకూడదన్నారు.ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు సీఎం చంద్రబాబు చేశారు ఎరువుల లభ్యత, సరఫరా, ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా కఠినంగా వ్యవహారించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈసారి రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులు ఏపీకి వచ్చాయని తెలిపారు అధికారులు. ఈ క్రాప్ ద్వారా ఎంత సాగవుతుంది.. ఎంత వినియోగం జరుగుతుందో లెక్కించాలని సూచించారు. పంటల సాగు, సరఫరా, లభ్యత, వినియోగంపై నిరంతరం పర్యవేక్షించాలని మార్గనిర్దేశం సీఎం చంద్రబాబు చేశారు.ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించిన రైతులకు పలు రకాల సబ్సిడీలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఉద్యాన పంటలకు ఆయా పంటల సాగు ఖర్చుల ప్రకారం అన్నదాతలకు మద్దతు ధర దక్కేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన తెగుళ్లపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు సీఎం. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని... వీటిని తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు తెగుళ్ల వ్యాపించకుండా పరిహారం చెల్లించి అయినా తెగులు వచ్చిన పంటను వెంటనే తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.ఎరువుల లభ్యత, సరఫరా, పక్కదారి పట్టకుండా తీసుకుంటున్న చర్యలపై కచ్చితమైన కార్యచరణ అవసరమన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.నేను పదే,పదే ఈ విషయాన్ని పనురుద్ఘాటిస్తున్నాంటే పరిస్దితిని గమనించాలన్నారు.ఈసారి 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఎరువులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపిన అధికారులుఈ క్రాప్ ద్వారా ఎంత సాగు అవుతుంది..ఎంత వినియోగం జరుగుతోంది అనేది లెక్కించాలన్న సీఎం పంటల సాగు, సరఫరా, లభ్యత, వినియోగంపై నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలన్న సిఎం ఎరువులు, పురుగు మందులు వినియోగం తగ్గించిన రైతులకు పలు రకాల సబ్సిడీలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం చంద్రబా బఉద్యాన పంటలకు ఆయా పంటల సాగు ఖర్చుల ప్రకారం మద్దతు ధర దక్కేలా చూడాలన్న ముఖ్యమంత్రి కాఫీ తోటల విషయంలో శ్రద్దపెట్టండి.గతంలో లేని రీతిలో కొత్తగా వచ్చిన తెగుళ్లపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించిన సీఎం. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల అక్రమ విక్రయాలు జరగకూడదన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల విజిలెన్స్ బృందాలు దాడులు చేశాయి. గతవారం రోజులుగా నిర్వహించిన సోదాల్లో పెద్దఎత్తున ఎరువుల అక్రమ నిల్వాలు బయటపడ్డాయి.

అలాగే బహిరంగ మార్కెట్లో కృత్రిమ కొరత సృష్టించి కొందరు డీలర్లు అక్రమ విక్రయాలకు పాల్పడుతున్నట్టు దాడుల్లో వెల్లడైంది. ఆగస్టు 23 నుంచి ఆగస్టు 31 వరకు మొత్తం 286 విజిలెన్స్ బృందాలు 598 దుకాణాల్లో తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా విక్రయిస్తున్న రూ.1.83 కోట్ల విలువైన 934 మెట్రిక్ టన్నుల ఎరువులు సీజ్ చేశారు. వారిపై 67 కేసులు నమోదు చేశారు.

# గతంతో పోల్చితే తగ్గిన విద్యుత్ కొనుగోళ్లు

## - ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** గృహ, పారిశ్రామిక అవసరాలకు తగినట్లుగా విద్యుత్ ఉత్పత్తి కొనసాగాలని, జెన్కో ప్లాంట్లలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో ఏపీ జెన్కో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మూడు థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి, రోజువారీ విద్యుత్ కొనుగోళ్ల పై ఆరా తీశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగానికి తగినట్లుగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు. అంతేగాకుండా గతంతో పోల్చితే రోజు వారి విద్యుత్ కొనుగోళ్ల తగ్గినట్లు తెలిపారు. ఏపీ జెన్కో-ఏపీపీడీసీఎల్ సంయుక్తంగా 2025 ఆగస్టు వరకు 16,000 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి సాధించిన విషయాన్ని ఈ మేరకు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇది గత ఏడాదితో పోలిస్తే 20.3 శాతం వృద్ధి సాధించామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన మంత్రి రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయడంపై మంత్రి గొట్టిపాటి హర్షం వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాల్లో తొలిసారి శ్రీశైలం హైడల్ పవర్ స్టేషన్ 1,000 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి మైలురాయిని చేరడంపై అధికారులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక పాలనలో ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక విద్యుత్ రంగం అభివృద్ధిలో ముందంజ వేస్తోందని పేర్కొన్నారు. కేవలం ఏడాది కాలంలోనే జల విద్యుత్ ఉత్పత్తి 36 మేర ఉత్పత్తి సాధించడం భవిష్యత్తు అవసరాలను తీరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సమీక్షలో భాగంగా పోలవరం జలవిద్యుత్ ప్రాజెక్టు, దిగువ సీలేరు రెండు యూనిట్లు, ఎగువ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎన్టీటీపీఎస్ స్టేజ్-5, ఆర్టీపీఎస్ స్టేజ్-4 విస్తరణ పనుల పురోగతిపై కూడా మంత్రి వాకబు చేశారు. ఎన్టీటీపీఎస్ స్టేజ్-5, ఆర్టీపీఎస్ స్టేజ్-4 విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి స్థిరత్వం కోసం ముందుగానే తగిన బొగ్గు నిల్వలు సమకూర్చుకోవాలని, సరఫరాదారులతో సమన్వయం చేసుకుని రైల్వే కనెక్టివిటీని పెంచాలని సూచించారు. అంతేగాకుండా బొగ్గు హ్యాండ్లింగ్ సిస్టమ్స్‌ను మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపీ జెన్కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు, జెన్కో డైరెక్టర్లు ఎం. సుజయ్ కుమార్, పీ. అశోక్ కుమార్ రెడ్డి, వి. ఉష, ఏపీపీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో పాటు పలు ఇంధన శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యుత్ ప్రమాదాల శాశ్వత నివారణే లక్ష్యం ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులు పని చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.

# సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మాజీ సెక్రెటరీ ప్రసాద్ రావు కన్నుమూత



**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన, మాజీ ఐఏఎస్ అధికారి జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు కన్నుమూశారు. సోమవారం సాయంత్రం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడు. జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు పూర్తి పేరు గుర్రం సీతారామచంద్ర వరప్రసాద రావు. ఈయన పశ్చిమగోదావరి జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించాడు. ప్రసాద్ రావు విద్యాభ్యాసం విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో అభ్యసించాడు. మొట్టమొదటిగా రంగరాయ మెడికల్ కాలేజీలో ఫార్మ విభాగపు హెచ్ఓడిగా పనిచేశారు. 1968 లో తిరుపతిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మా విభాగపు హెచ్ఓడిగా పనిచేశారు. 1979 నుండి 76 వరకు విశాఖపట్నం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఫార్మా డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గా పనిచేశారు. 1976లో ఐఏఎస్ పూర్తి చేసి ఆముదాలవలస లోని షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలందించారు. 1980లో ఏపీఐఐసీ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) డైరెక్టర్ గా పని చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చీఫ్ సెక్రటరీగా విశిష్ట సేవలు అందించారు. 1984లో ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోలర్ గా ఏడు సంవత్సరాల పాటు పనిచేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో విశిష్ట సేవలు అందించి 1999లో పదవి విరమణ పొందారు. మొట్టమొదటిగా పుట్టపర్తికి జి ఎస్ ఆర్ సి వి ప్రసాద్ రావు సతీమణి సత్యసాయిబాబా భక్తురాలు కావడంతో 1968లో మొట్టమొదటిసారిగా సత్య సాయి బాబా దర్శనార్థం పుట్టపర్తికి వచ్చారు. 1976లో తన ఇంటిలో సత్య సాయి బాబా నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి చిత్రపటంలో జరిగిన అద్భుతమైన లీలను ప్రత్యక్షంగా దర్శించడంతో సత్య సాయి ని దైవ స్వరూపంగా భావించి అప్పటినుండి సత్యసాయి దర్శనార్థం పుట్టపర్తికి విచ్చేసేవారు. ఉద్యోగ పదవీ విరమణ అనంతరం సత్యసాయి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2009 నుండి 2011 వరకు సత్యసాయి మెడికల్ ట్రస్ట్ సెక్రటరీగా సేవలందించారు. 2011 నుండి 2022 వరకు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చీఫ్ సెక్రటరీగా 11 సంవత్సరాల పాటు నిస్వార్థమైన సేవలను అందించారు. 2022 అనంతరం తన శేష జీవితాన్ని ప్రశాంతి నిలయంలో దైవచింతనాలతో కొనసాగిస్తూ, 1 సెప్టెంబర్ 2025 న కన్నుమూశారు.

# పొంగిన ఎర్రకాలువ తమ్మిలేరు

## ఏలూరులోని తమ్మిలేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ




**ఏలూరు, సెప్టెంబర్ 2: ప్రభాతవార్త:**మ్మిలేరు వరద దృష్ట్యా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ లు ఇతర సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన శనివారపుపేట కాజ్ వే, బాలయోగి వంతెన, తంగెళ్ళమూడి. వంతెన తదితర ప్రాంతాల్లో పర్యటించారు.తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, తమ్మిలేరు వెంట ఉన్న గట్టుల యొక్క పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు, ఎర్రకాల్వ, గోదావరి తీర ప్రాంతాలకు, కొల్లేరు వరద ప్రభావానికి గురయ్యాయని, వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో గత మూడు రోజుల నుండి 89 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నాగిరెడ్డిగూడెం వద్ద నీటిని విడుదల చేయడంతో తమ్మిలేరు పొంగి ప్రవహిస్తున్నదన్నారు. జిల్లాలో తమ్మిలేరు వరద కారణంగా చింతలపూడి, లింగపాలెం,పెదవేగి, చాట్రాయి, ముసునూరు మండలాలలోని గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఎర్రకాల్వ వరద కారణంగా జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం లో వరద పరిస్థితులు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాలలో లైఫ్ జాకెట్లు, రోప్ లు వంటివి సిద్ధం చేయడం జరిగిందని, ప్రజలెవ్వరూ వరద ఉధృతి పరిస్థితులకు వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొల్లేరు లంక గ్రామాలలో బోట్లలో ప్రయాణించవద్దని, ఈ విషయాన్నీ ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు టాంటాం ద్వారా తెలియజేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి, తగ్గుముఖం పట్టి, ప్రస్తుతం 41 అడుగుల వద్ద ఉందన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతంలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వరద పరిస్థితులు తగ్గుముఖం పెట్టేవరకు ప్రజలు, అధికారులు అప్రమత్తంతో ఉండాలని కలెక్టర్ చెప్పారు. గతం లాగా వరద వస్తే అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. గట్ల పటిష్టతను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు, తదితర సామాగ్రితో పటిష్టం చేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎక్కడైనా వరద ప్రవాహానికి గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రోక్లైనర్ ముందుగానే అందుబాటు లోకి తెచ్చుకోవాలని, ముంపు ప్రమాదం ఏర్పడే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, వారిని సురక్షి త ప్రాంతాలకు తరలించాలన్నారు. .అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు.

# గజవాహానంపై అలరించిన శివపుత్రుడు



**కాణిపాకం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు గజ (ఏనుగు)వాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో గతనెల 27 నుండి జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గజవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపదీనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చస్వాముల పూజలందుకున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు రంగు రంగుల విద్యుద్ధీపాలు, వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన గజవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తమిచ్చారు.

ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లలో ఆంధ్ర ప్రదేశ్ నూతన రికార్డ్

## - ఆగస్టులో 21 శాతం వృద్ధి

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్ర ప్రదేశ్ జీఎస్టీ వసూళ్లలో కొత్త రికార్డు సృష్టించింది. గతేడాది ఆగస్టుతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 21 శాతం వృద్ధి సాధించింది. దేశ సగటు వృద్ధి (10 ) కంటే రెట్టింపు స్థాయిలో ఇది నమోదవడం విశేషం. 2024 ఆగస్టులో రాష్ట్రానికి రూ.3,298 కోట్లు రాగా, 2025 ఆగస్టులో రూ.3,989 కోట్ల రాబడి లభించింది. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇదే అత్యధిక రాబడి సాధించిన నెలగా నిలిచింది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే (సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ కేంద్ర పాలిత ప్రాంతాలు మినహా) ఏపీ అగ్రస్థానంలో నిలిచింది. 2023 ఆగస్టుతో పోల్చితే ఈసారి నికర జీఎస్టీ వసూళ్లలో 14.38 వృద్ధి, స్థూల జీఎస్టీ వసూళ్లలో 14.67 వృద్ధి నమోదైంది. ఇదే సమయంలో రాష్ట్ర ఎస్‌జీఎస్టీ వసూళ్లు కూడా రెండంకెల వృద్ధిని సాధించాయి. 2024 ఆగస్టుతో పోల్చితే 13.82 అధికంగా వసూలయ్యాయి. 2025 ఆగస్టులో ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ ద్వారా రాష్ట్రానికి రూ.1,613 కోట్లు వచ్చాయి. ఇది 2024 ఇదే నెల కంటే 3.76 , 2023 ఆగస్టు కంటే 8.93 అధికం. ఇక 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రాష్ట్రానికి రూ.21,164 కోట్లు రాగా, 2025లో అదే కాలంలో రూ.22,352 కోట్లు లభించాయి. వృత్తిపన్ను, ఇంధన రంగంలో భారీగా పెరిగింది. జీఎస్టీతో పాటు వృత్తిపన్ను, ఇంధన రంగంలో కూడా గణనీయమైన వృద్ధి కనిపించింది. ఇంధన రంగంలో 2024 ఆగస్టుతో పోలిస్తే ఈ ఆగస్టులో 9.07 పెరుగుదల చోటుచేసుకుని రూ.1,389 కోట్లు లభించాయి. వృత్తిపన్ను వసూళ్లలో అయితే అసాధారణ వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 52.81 పెరుగుదల సాధించగా, 2024 ఆగస్టుతో పోల్చితే 2025 ఆగస్టులో 42.3 అధికంగా వసూలైంది.

2017 నుంచి ఏటా ఆగస్టులో వస్తు సేవల పన్ను వసూళ్ల తీరును గమనిస్తే

2017లో స్థూల జీఎస్టీ రూ.1,899 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,050 కోట్లు.

2018లో స్థూల జీఎస్టీ రూ.1,891 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,368 కోట్లు.

2019లో స్థూల జీఎస్టీ రూ.2,115 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,481 కోట్లు.

2020లో స్థూల జీఎస్టీ రూ.1,955 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,503 కోట్లు.

2021లో స్థూల జీఎస్టీ రూ.2,591 కోట్లు, నికర జీఎస్టీ రూ.1,797 కోట్లు.

2022లో స్థూల జీఎస్టీ రూ.3,170 కోట్లు, నికర జీఎస్టీ రూ.2,277 కోట్లు.

2023లో స్థూల జీఎస్టీ రూ.3,479 కోట్లు, నికర జీఎస్టీ రూ.2,603 కోట్లు.

2024లో స్థూల జీఎస్టీ రూ.3,298 కోట్లు, నికర జీఎస్టీ రూ.2,616 కోట్లు.

2025లో స్థూల జీఎస్టీ రూ.3,989 కోట్లు, నికర జీఎస్టీ రూ.2,977 కోట్లు.

మొత్తంగా చూస్తే, 2017 నుంచి 2025 వరకు ఆంధ్రప్రదేశ్ వస్తు సేవల పన్ను వసూళ్లు నిరంతర వృద్ధి దిశగా సాగాయి.

మధ్యలో కొన్ని సంవత్సరాల్లో స్వల్ప తగ్గుదల కనిపించినా, 2025లో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించింది.

జీఎస్టీతో పాటు వృత్తి పన్ను, ఇంధన రంగం కూడా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

# దుర్గమ్మ ఆలయానికి జిఆర్‌టి జ్యువలర్స్ నుండి అంబులెన్స్ విరాళం



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయానికి కొత్త అంబులెన్స్‌ను జిఆర్‌టి జ్యువలర్స్ విజయవాడ వారు కొత్త అంబులెన్స్‌ను మంగళవారం విరాళంగా అందించారు. ఇఓ వికె శీనా నాయక్‌కు తాళాలు అందించగా ఇఓ టెంకాయకొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో జిఆర్‌టి జ్యువలరీ, విజయవాడవిభాగం ప్రతినిథులు, వరుణ్‌మోటార్స్ ప్రతినిథులు పాల్గొన్నారు.

# దళితులపై కుట్ర ఎస్సీ వర్గీకరణ

## నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అధ్యక్షుడు ఆర్ ఎస్ రత్నాకర్

కోనసీమ బ్యూరో సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): దళితులపై కుట్ర ఎస్సీ వర్గీకరణ అని, దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అధ్యక్షులు ఆర్ ఎస్ రత్నాకర్ అన్నారు. అమలాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని,

ఆ బీజాన్ని దేశం మొత్తం మోడీ అమలు పరిచారన్నారు.

వర్గీకరణ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారని రత్నాకర్ ప్రశ్నించారు.

తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారని ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు.ప్రజలు తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు.

తెలుగు రాష్ట్రాలలో మన కులం ఉనికిని కోల్పోయాం, శాంతియుత పోరాటానికి సిద్ధం కండి అని రత్నాకర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు కొంకి వెంకట్రావు,నెల్లి సూరిబాబు,గుర్రాల రాంబాబు,యెనుముల సత్తిబాబు,చీకరిమిల్లి కిరణ్ కుమార్, కాశి వీర వెంకట సత్యనారాయణ, గుర్రాలు చిట్టిబాబు, నల్ల ప్రసాద్ బాబు, కుసుమ సునీల్ కుమార్,పోతుల సుందరం,తోట ప్రసాద్ తనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యకు 'శ్రీశైలం' మల్లన్న పట్టువస్త్రాల సమర్పణ



**కాణిపాకం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సిద్ధి, బుద్ధి సమేత స్వామి,అమ్మవార్లకు శ్రీశైలం భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు శ్రీశైలం దేవస్థానం తరపున ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు. ఆలయ అధికారులు, అర్చకులు మంగళవారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, అధికారులకు దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన శ్రీశైలం ఆలయ ఈఓ శ్రీనివాసరావు, ఆలయ అధికారులు, సిబ్బందిని కాణిపాకం దేవస్థానం తరపున సత్కరించగా, శ్రీశైలం దేవస్థానం తరపున కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్, అధికారులు, సిబ్బందిని సత ్కరించారు. ఈకార్యక్రమంలో కాణిపాకం, శ్రీశైలం దేవస్థానం ఏఈఓలు హరిదాసు, కాణిపాకం ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ధనుంజయ, ధనపాల్, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు. అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి




**తిరుపతి,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు చేసిన సేవలుఅందరికీ ఆదర్శమని,దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజానేతగా ఒందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్ట తిరుపతి జిల్లా నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు కొనియాడారు. మంగళవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బీసీసెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ.చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐరాల లోకేష్,మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సుప్రజ,తిరుపతి జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు జ్యోతిశ్వర నాయక్,తిరుపతి సిటి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, తిరుపతి జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ ఫయాజ్,సలీముల్ల, గొడుగు చింత గోపీ పాల్గొన్నారు.

### రాష్ట్రం మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లు నవంబర్ వరకు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 2,ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం నవంబరు ఆఖరు వరకు కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖ పట్నం-తిరుపతి-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 08547/48ఎక్స్‌ప్రెస్‌ను నవంబరు 27వరకు పొడిగించారు. విశాఖపట్నం-చర్లపల్లి-విశాఖపట్నం మధ్య తిరిగేఎక్స్‌ప్రెస్‌ను నవంబరు 29వరకు, విశాఖపట్నం-బెంగళూరు-విశాఖపట్నం మధ్య తిరిగే 08581/82ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబరు 1వరకు, భువనేశ్వర్-యశ్వంత్‌పూర్-భువనేశ్వర్.

# అభయ్‌పాటిల్ నివాసానికి బండి సంజయ్

## రెండున్నర గంటలపాటు గడిపిన కేంద్రమంత్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:**అధికారిక పర్యటనలో భాగంగా మంగళవారం కర్ణాటకలోని బెళగావి జిల్లాకు విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌కు స్థానిక ఎమ్మెల్యే, బిజెపి తెలంగాణ ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్ వెన్నంటి ఉన్నారు. ఉదయం బెళగావి ఎయిర్‌పోర్టులో బిజెపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికిన అభయ్ పాటిల్, సాయంత్రం పర్యటన ముగించుకుని వెళ్లే వరకు ఉన్నారు. తొలుత ఎయిర్ పోర్టు నుండి అభయ్ పాటిల్‌తో కలిసి బెళగావి జిల్లాలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్)కు చెందిన కోబ్రా స్కూల్ ఆఫ్ జంగల్ వార్ ఫేర్ అండ్ టాక్టిక్స్ (సిఎస్ జేడబ్ల్యూటీ) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. అనంతరం అభయ్ పాటిల్ ఆహ్వానం మేరకు బెళగావి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లారు. అక్కడికి భారీగా తరలివచ్చిన బిజెపి నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు తొలిసారి బెళగావికి విచ్చేసిన బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా నాయకులను అభయ్ పాటిల్ పరిచయం చేశారు.


అక్కడి వచ్చిన వందలాది మంది కార్యకర్తలు సంజయ్, అభయ్ పాటిల్‌తో ఫోటోలు దిగారు. అనంతరం అభయ్ పాటిల్‌తో కలిసి భోజనం చేసిన బండి సంజయ్ అనంతరం కార్యకర్తలు, నాయకులకు

అభివాదం చేస్తూ బెళగావి ఎయిర్‌పోర్టుకు చేరుకుని తిరిగి హైద రాబాద్ మీదుగా కరీంనగర్ బయలుదేరారు.

3 -9pg 9Cheli.qxd:3 -9pg 9Cheli.qxd 1/1/02 9:34 AM Page 1



# వీటిని మాయిశ్చరైజర్లుగా..



చర్మం పొడిబారినప్పుడు మాయిశ్చరైజర్లు వాడడం మామూలే. అయితే దీనికోసం ఎప్పుడూ బయట ఉత్పత్తులే వాడాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలను కూడా మాయిశ్చరైజర్లుగా వాడుకోవచ్చని సూచిస్తున్నారు.

- మజ్జిగ, పెరుగు.. వంటి పులియబెట్టిన పదార్థాల్లో ల్యాక్టికామ్లం ఉంటుంది. ఇంట్లో చర్మానికి తేమనందించే గుణాలు ఎక్కువని ఓ అధ్యయనంలో తేలింది. అందుకే వీటిని ఫేస్‌మస్కుల్లో భాగం చేసుకోవడం, లేదంటే నేరుగా చర్మానికి రాసుకోవడం.. ఇలా చేస్తే చక్కటి ఫలితాలు పొందవచ్చని నిపుణులు భావిస్తున్నారు.
- రోజ్‌వాటర్ చర్మానికి తేమనందించే గుణాలు పుష్కలంగా ఉంటాయు! ఈ నీటిని స్ప్రే బాటిల్లో నింపి.. నిర్ణీత వ్యవధుల్లో చర్మం ముఖంపై స్ప్రే చేసుకుంటే రోజంతా తాజాగా ఉండచ్చు.
- అధిక నీటి శాతం ఉంటే కీరాదోస చర్మానికి తేమనందించడంలో సహకరిస్తుంది. దీన్ని తినడమే కాదు.. దీనితో ప్యాక్స్ తయారుచేసుకొని కూడా ఉపయోగించుకోవచ్చు.. లేదంటే కీర స్లైసుల్ని కనురెప్పలపై, ముఖమంతా పరచుకొని కాసేపు సేదదీరితే చక్కటి ఫలితం ఉంటుంది.
- . బాగా పండిన అరటిపండ్లు పదేయడం.. వాటిని పేస్ట్‌లు చేసుకొని చర్మంపై అప్లై చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందులో అధికంగా ఉండే విటమిన్ 'సి' పొడిబారిన చర్మానికి తిరిగి తేమనందిస్తుంది.
- 5. పొడి చర్మం ఉన్నవారు తేనెతో చర్మాన్ని మర్దన చేసుకొని పావుగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల సమస్య తగ్గడంతో పాటు మేను మెరిసిపోతుంది.

ఇవీన్నీ సహజసిద్ధమైన పదార్థాలే అయినప్పటికీ చర్మతత్వాలను బట్టి కొంతమందికి కొన్ని పడకపోవచ్చు. కాబట్టి వాడే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోకూడదని సూచిస్తున్నారు నిపుణులు. ▫

# అభద్రతా భావం లేకుండా హాయిగా..



హైదరాబాద్ పాతబస్తీలోని ఏ మైదానానికి వెళ్లినా అబ్బాయిలే కనిపిస్తారు. అక్కడి చట్టా బజార్ ప్రాంతంలోని బాలెట్టి ఖేత్ మైదానం మాత్రం దీనికి భిన్నం. అక్కడ అమ్మాయిలు మెస్సీ, రొనాల్డోల జెర్సీలు వేసుకుని ఫుట్‌బాల్ ఆడతారు. ఆటలోని మజాని ఆస్వాదిస్తారు.

**ఈ మార్పు ఎలా వచ్చిందంటే...**

ఆఫీసు బాల్కనీ నుంచి ఎదురుగా ఉన్న గ్రౌండ్‌ను పరిశీలిస్తున్నారు రుబీనా నఫీస్ ఫాతిమా కాసేపటికే అక్కడ ఏదో తక్కువైనట్లుగా గుర్తించారామె. సిబ్బందిని పిలిచి 'అక్కడ ఏం జరుగుతుందో గమనించి, ఏం లోటుందో చెప్పండి' అన్నారు. 'పిల్లలు ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారు... మాకు ఎలాంటి లోటూ కనిపించడం లేదు అన్నారు వాళ్లు. 'ఆడపిల్లలు లేరు. వాళ్లు మాత్రం ఫుట్‌బాల్ ఎందుకు ఆడకూడదు' అన్నారు రుబీనా. ఆ ఆలోచన పాత బస్తీలోని ఎంతోమంది ముస్లిం ఆడపిల్లల జీవితాల్లో మార్పుతెచ్చింది. అమ్మాయిల సమయం... 17 ఏళ్లుగా పాతబస్తీలోని చట్టా బజార్ ప్రాంతంలో ఉపయోగించారు రుబీనా. 'సఫా ఇండియా' సంస్థను స్థాపించి మహిళలకు వివిధ రకాలుగా చేయూత నిస్తున్నారు. 2023 డిసెంబరు నుంచి ఆటలపైనా దృష్టి పెట్టారు. పాత బస్తీలో అమ్మాయిలపై ఆంక్షలు ఎక్కువే కానీ వాళ్లకు ఫుట్‌బాల్ నేర్పిస్తే సామాజికంగా ఎంతో మార్పు వచ్చి ముందడుగు వేశారు రుబీనా. 7-17 ఏళ్ల మధ్య బాలికలతో ఫుట్‌బాల్ ఆడాలనుకున్నారు. మొదట్లో వీళ్ల గ్రౌండ్‌కు వెళ్తే 'అమ్మాయిలు ఎలా ఆడతారు. మేం ఒప్పుకోం' అంటూ అభ్యంతరం పెట్టారు కొందరు. దీంతో బాలికల గ్రౌండ్‌లో ప్రత్యేకమైన సమయాన్ని కేటాయించాలని జీహెచ్‌సీ అధికారులతో రుబీనా చర్చించారు. అలా 'గర్ల్స్ ఆన్ గ్రౌండ్' కార్యక్రమం ఆ మైదానంలో మొదలైంది. రోజూ సాయంత్రం 4-6 గంటల మధ్య బాలికలకు ఇక్కడ ఫుట్‌బాల్‌లో శిక్షణ ఇస్తారు. బాలికల తల్లిదండ్రులే తమ పిల్లల్ని స్వచ్ఛందంగా ఆటలకు పంపించడం మొదలు పెట్టారు. మేం చదువుకునే టప్పుడు ఆటపాటలు స్కూల్‌వరకే! ఇంటికి వచ్చాక వాటి ఊసే ఉండేది కాదు. దీని గురించి ఎంతో బాధపడేవాళ్లం. మా పిల్లలకు ఆడుకునే అవకాశం దొరకడంతో మేమే దగ్గరుండి పంపిస్తున్నాం' అని చెబుతారో తల్లి.

ప్రస్తుతం దాదాపు 60 మంది బాలికలు ఈ మైదానంలో ఫుట్‌బాల్ ఆడుతున్నారు.

**ఖేలో ఇండియా పోటీలకు...** తమకు లభించిన ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకున్న బాలికలు ఆటల్లో ప్రతిభను చూపుతున్నారు. ఇప్పటివరకు ఐదుగురు బాలికలు 'ఖేలో ఇండియా' పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. "ఆడపిల్లలు సాయంత్రం ఈ మైదానంలో ఆడుకోవడం ఇప్పుడిప్పుడే ఆనవాయితీగా మారిపోయింది. పలుపిల్లల సంస్థలూ, ఆస్ట్రేలియాకు చెందిన ఓ ఎన్జీఓ ఆర్థిక సాయం అందించడంతో ఈ శిక్షణను 'సఫా' అందజేస్తోంది. క్రీడా సామగ్రితోపాటు వాటిని ప్రాక్టీస్‌కు అవసరమైన షూ, స్పోర్ట్స్ డ్రెస్ లాంటివి పిల్లలకు ఇస్తారు. పోషకాహార లోపాన్ని తగ్గించడానికి ఇక్కడ పండ్లు లాంటివి ప్రాక్టీసు ముగిశాక అందిస్తారు. కొన్నిసార్లు దాతలు లేక పోవడంతో ఆహారం విషయంలో రాజీ పడాల్సి వస్తోందంటారు రుబీనా. మైదానంలో స్వేచ్ఛగా ఆడుకోగలుగుతున్నాం. ప్రతి ఒక్కరికీ తగినంత సమయం, స్థలం ఉంటోంది. అందరూ అమ్మాయిలే కావడంతో అభద్రతా భావమూ లేకుండా హాయిగా ఆడుకుంటున్నాం. ఎన్నో జీవన నైపుణ్యాలనూ నేర్చుకుంటున్నాం. స్కూల్, కాలేజీల్లో మాకు రపత్యేక గుర్తింపు వస్తోంది. అంటారు ఇక్కడ ఆడుకునే అమ్మాయిలు.




**అన్ని చోట్లా మార్పు రావాలి? .......**

అబ్బాయిలు మాత్రమే గ్రౌండ్‌లో ఆడాలన్న నియమం లేదు. ఎవరైనా ఆడుకోవచ్చు. ఆడపిల్లలు ఆడుకునేందుకు అవకాశం కల్పించాలంటూ జీహెచ్ఎంసి సిబ్బందికి ఫిర్యాదు చేశాం. వాళ్ల నుంచిసాను కూల స్పందన వచ్చింది. హైదరాబాద్‌లో 500వరకు చిన్నా, పెద్ద మైదానాలు ఉన్నాయి. వీటిలో బాలిక లకు ఆటల్లో శిక్షణ ఇస్తే ఎంతో మంది క్రీడాకారులు తయార వుతారు.

# అమ్మతోనే బజ్జోవాలని..




చంటి గాడు నిద్రపోవాలంటే పక్కన అమ్మ ఉండాలి. లేదంటే గోల చేస్తాడు. ఇక బుజ్జి అయితే అమ్మతోనే బజ్జుంటా అంటూ నానా అల్లరి చేస్తుంది. ఇలా తల్లితో కలిసి నిద్రపోయే చిన్నారుల్లో మానసికాభివృద్ధి ఎలా జరుగుతుందనే దానిపై ఇటీవల ఓ సర్వే జరిగింది. లండన్ మిలీనియం కోహోర్ట్ ఆధ్వర్యంలో 9 నెలల నుంచి 11 ఏళ్ల వయసు ఉన్న దాదాపు 17వేల మంది పిల్లలపై అధ్యయనం చేపట్టారు. తల్లి మానసిక స్థితి, తల్లిదండ్రుల ఆర్థికస్థితి, నమ్మకాలు, తల్లిపాలు, శిశువు రాత్రిపూట మేల్కొనే ఫ్రీక్వెన్సీ వంటి విషయాలనినన్నటినీ అనుసంధానించి మరీ పరిశీలించారట. దగ్గర పడుకోబెట్టడం వల్ల అధిక ప్రయోజనాల తోపాటు ఏడెనిమిదేళ్లు దాటినా కొన సాగిస్తే కొన్ని నష్టాలూ ఉన్నట్లు తేలిందట.

**ప్రయోజనాలెన్నో...** పసిపిల్లలైతే మెలకువ వచ్చిన ప్పుడు, ఆకలి వేసినప్పుడు తల్లిపాలు వెంటనే ఇవ్వొచ్చు. ఇలా రెండుమూడేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించే అవకాశం ఉంటుంది. వీరిలో వ్యాధినిరోధక శక్తీ మెరుగ్గా ఉంటుంది. అలాగే తల్లీబిడ్డ మధ్య భద్రతాభావంతోపాటు వారి మధ్య అనుబంధం కూడా పెరుగుతుంది. సాన్నిహిత్యంతోపాటు అమ్మ తోడుందనే భరోసా పిల్లల్లో కనిపిస్తుంది. ఇంకా ఇలా నిద్రపోవడం వల్ల భరోసా కలిగించే ఆక్సిటోసిన్ హార్మోన్ విడుదలనుర ఇది ప్రోత్సహిస్తుంది. దీంతో తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధం బలోపేతం చేయడమే కాకుండా భావో ద్వేగ నియంత్రణ వంటి నైపుణ్యాలనూ పెంచుతోందట. అలాగే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సామాజికపర మైన నైపుణ్యాలు వంటివీ అభివృద్ధి చెందుతాయట. ఇక నష్టాలకొస్తే ఏడెనిమి దేళ్లకూ సహనిద్ర అల వాటు దూరం చేయక పోతే, పెద్దయ్యాక స్వతంత్రంగా నిద్రపోవడాన్ని పిల్లలు సవాల్‌గా ఫీల్ అవుతారు. అలాకాకుండా ఉండాలంటే ఆరేడేళ్లు వచ్చేసరికి విడిగా నిద్రపుచ్చడం మంచిది. ▫

# కప్ తీసుకెళ్తేనే మేలు..

ప్రయాణాల్లోనూ, ఆఫీసుల్లోనూ కాఫీ, టీల్లాంటివి తాగేందుకు చాలామంది పేపర్ కప్ వాడుతుంటారు. మీరూ అలానేనా? అయితే, మీ శరీరంలోకి రోజూకొద్దీ మైక్రోప్లాస్టిక్ పదార్థాలు చేరుతున్నట్లే..

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్పర్సన్ తేజస్విని అనంత్ కుమార్. తాజాగా దీనికి సంబంధించి ఆమె సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్ వైరలవుతోంది. 100మి.లీ వేడి వేడి పానీయాలు పేపర్ కప్పులో 15 నిమిషాలు ఉంటే చాలు... 25వేల మైక్రోప్లాస్టిక్ ఆకృతుల ఉత్పత్తి అవుతుందని ఐఐటీ ఖరగ్పూర్ పరిశోధనలు చెబుతున్నాయి. ఇవి ఆరోగ్యానికి చేసే నష్టం అంతా ఇంతా కాదు. అందుకే, మీరు ఎక్కడికెళ్లినా సరే.. నీళ్ల బాటిల్తోపాటు, ఓ కప్పు కూడా వెంట పట్టుకెళ్లండి. పేపర్ కప్పులో టీ, కాఫీలు తాగటం నిషేధించండి అని సూచిస్తున్నారీమె.



దీన్ని బట్టి. ఇక రోజుకి రెండు మూడు సార్లు పేపర్ కప్ తాగే అలవాటు వారి శరీరంలోకి దాదాపు 75 వేల మైక్రోప్లాస్టిక్ పదార్థాలు తెలియకుండానే వెళ్తాయన్నమాట. ఇవి మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతకీ, సంతానోత్పత్తి సమస్యలకీ, పిల్లల్లో ఎదుగుదల లోపాలకీ కారణమవుతాయట. కాబట్టి, ఏదైనామేర మన సొంత కప్ వాడుకోవటం ఉత్తమం.

# మొక్కలకు చీమలా?



చీమలు ఇంట్లో ఉండే ఆహారపదార్థాల చుట్టూ చేరి చిరాకు పెడుతుంటాయి. ఇంతేకాకుండా తోటలో మొక్కలపై చేరి వాటికీ హాని చేస్తాయి. వీటి బెడద తగ్గించే చిట్కాలివి...

**బేకింగ్ సోడా...** వంటగదిలో దొరికే బేకింగ్ సోడాతో చీమలనురాకుండా చేయొచ్చు. వేపనూనెలో స్పూన్ బేకింగ్ సోడా వేసి రెండింటినీ కలిపి చీమలు ఉండే ప్రదేశంలో రాయాలి. ఇలా చేయడం వల్ల మొక్కలకు పట్టిన చీమలు పోతాయి.

వైట్ వెనిగర్ వైట్ వినెగర్, నీళ్ల సమాన పరిమాణంలో తీసుకుని సీసాలో పోసుకోవాలి. దీన్ని ఇంటి తోటలోని మొక్కల దగ్గర చేరిన చీమలపై పిచికారీ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు ఈ నటిని పిచికారీ చేయం వల్ల చీమలు పోతాయి.

**నిమ్మరసంలో..** సిట్రస్ వాసన చీమలను అరికట్టడానికి సాయపడు తుంది. లీటరు నీటిలో రెండు చుక్కల లవంగ నూనె, కాస్త నిమ్మరసం కలిపి మొక్కలపై స్ప్రే చేస్తేఈ వాసనకు చీమలు పారి పోతాయి. ▫

# పంచుకోవడం నేర్పుతున్నామా?

**ఎంతో ఇష్టంగా ఆడుకొనే తన బొమ్మను చింటూ మరెవ్వరికీ ఇవ్వడు. కానీ..**

పక్కింటి రాహుల్ కారు కావాలని పేచీ పెడుతుంటాడు. పిల్లలు చిన్నప్పటి నుంచి తమవద్ద ఉన్నదాన్ని తోటివారితో పంచుకోవడానికి ఇష్టపడుతూన్నరా లేదా.. తల్లిదండ్రులు గుర్తిస్తుండాలి. ఎందుటివారి నుంచి తీసుకోవడమే కాకుండా తనవద్ద ఉన్న దాన్నివ్వడం కూడా నేర్పించాలి. లేదంటే ఇది భవిష్యత్తులో వారి వ్యక్తిత్వ లోపమయ్యే ప్రమాదవం ఉంది.

పిల్లలు తమ బొమ్మలతో ఇతర పిల్లలనూ ఆడుకోనివ్వాలని చెబితే ఒప్పుకోకపోవచ్చు ఈ అలవాటు రావాలంటే తగిన వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. నలుగురైదుగురిని బృందంగా ఒకచోట ఆడుకునేలా ప్రోత్సహించాలి. ఆ సందర్భాన్ని వేదికగా తీసుకున్న ఒకరి బొమ్మలను మరొకరు కలిసి పంచుకోవడమెలాగో నేర్పించాలి. అందరం ఒక్కటే అనే భావన వచ్చేలా చేయాలి. దీంతె తనకెంతో ఇష్టమైన బంతి లేదా కారు బొమ్మను మరొకర పిల్లాడు తీసుకెళ్లి పోతాడేమో అనే భయం నెమ్మదిగా వారిలో దూరమవుతుంది. ఆవతలివాడి వల్ల ఉన్న అందమైన బొమ్మ తన వద్ద లేదనే అసూయా తగ్గుతుంది. ఇతరుల వస్తువులను తీసుకవోడమే కాదు.. తన బొమ్మల్ని వారితో పంచుకునే అలవాటూ ఏర్పడుతుంది.



**సరదా ప్రాజెక్టులు..** ఇంట్లో లేదా మైదా నంలో అందరూ కలిసి ఆడుకునేటప్పుడు బాబు చేతిలో అందరికీ సరిపడా బిస్కెట్లో, చాక్లెట్లో ఇచ్చి అందరికీ సమానంగా పంచమన్నాలి. అది వారిలో ఐకమత్య భావనను తెస్తుంది. ఎదుటివారికి ఏదైనాఇచ్చినప్పుడు కలిగే సంతోషం వారికర్థమవుతుంది. పిల్లలందరినీ ఒక చోటచేర్చి క్లే బొమ్మలు వేసిసరంగులేయడం చిత్రలేఖనాలు గీయడం వంటి ఆర్ట్ ప్రాజెక్టులను సరదాగా చేయించాలి. సమష్టిగా చేయించే తోటపని వారి మధ్య స్నేహబంధానాన్ని పెంచుతుంది.

**సాయం చేస్తూ..** స్నేహితులతో ఆటవస్తువులు పంచుకోవడమే కాదు తెలియని వారికి సాయం చేయడమెలాగో కూడా బాల్యం నుంచే నేర్పాలి. నెలకోసారైనా అనాథాశ్రమాలకు తీసుకెళ్లి ఆ పిల్లలను పరిచయం చేయాలి. ప్రత్యేక దినాల్లో వారికి కానుకలిచ్చేలా ప్రోత్సహించాలి. ఈ అలవాటు కష్టంలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచనలకు చిన్నవయసులోనే బీజం పడేలా చేస్తుంది. ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా దక్కే ఆనందం ఎలా ఉంటుందో కూడా తెలుసుకోగలుగుతారు. ▫

# తెలుసుకుందాం..

అమెరికాకు చెందిన ఓ మహిళ (పేషెంట్ ఎస్.ఎమ్)కు భయం అంటే తెలియదట. ఆమెలో భయానికి కారణమయ్యే మెదడు భాగం దెబ్బతినటం వల్లే ఈ పరిస్థితి. అంతేకాదు, ఇతరుల్లోని భయాన్నీ తను గుర్తించలేదట. అయితే, మిగతా భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి, తెలివితేటలు మాత్రం ఎప్పటిలానే ఉండేవి. ▫

# కృష్ణతత్వం

ఆధ్యాత్మికం





**కృష్ణతత్వం**
**భక్తవేదాంత స్వామి**

కృష్ణ తత్వాన్ని బోధిస్తే ఒక కథ చెప్పారు. గోకులంలో ఓ వనిత నీళ్ల కుండను తలమీద పెట్టుకునేందుకు ఎవరైనా సాయపడతారేమోనని చూసింది. అటుగా వెళ్తున్న శ్రీకృష్ణుణ్ణి పిలిస్తే అతడు పలకలేదు. వినిపించలేదేమో నని మళ్లీ పిలుస్తూ 'కృష్ణా! ఈ కుండ బరువుగా ఉంది. కాస్త సాయం చేయవా? అంది కృష్ణుడు విననట్లే వెళ్లిపోయాడు. ఇతగాడికేమైంది? ఎప్పుడూ అడగకుండానే సాయం చేసేవాడు. ఈ రోజు పిలిచినా పలకలేదు అనుకుంది. అతి కష్టంమీద కుండ ఎత్తుకుని ఇల్లు చేరింది. అప్పటికే అక్కడున్న కృష్ణుడు ఆమెను చూస్తూనే 'రా! కుండదించి పెడతాను అన్నాడు. ఆమె ఆశ్చర్యపోయి ఇందాక పిలిచినా రాలేదు. ఇప్పుడు పిలవకుండా వచ్చావు. నీ సాయం నాకేమీ అక్కర లేదులే' అందామె అలక వహించినట్టుగా, శ్రీకృష్ణుడు నవ్వి నేను భారం దించే వాడినే గానీ పెంచడం నా పని కాదని తెలిసి కూడా ఇలా అంటున్నావేంటి? సర్లే.. ఆ బరువు ఇంకా మోస్తానంటే నీ ఇష్టం అంటూ వెళ్లబోయాడు. దాంతో గోపిక కంగారుగా స్వామీ నీ తత్వం తెలిసిన నేనే మాయలో పడి ఇలా అన్నాను కదా! ఇక సంసార భారాన్ని మోస్తున్నవారి సంగతేంటి? అంది ఎవరు ఎంత భారం పెంచుకున్నా, నన్ను శరణు వేడితే దాన్ని దించేందుకు నేనెప్పుడూ సిద్ధమే అన్నాడు కన్నయ్య. ▫


# క్యాబేజీ మంచి పోషకాహారం



**క్యాలీఫ్లవర్ లానే క్యాబేజ్ మంచి పోషకాహారం.**

ఇందులో విటమిన్లు, ఫొలేట్, మాంగనీస్, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, పీచు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్, ఐరన్, భాస్వరం, సోడియం, జింక్, కాపర్, మాంగనీస్, ఇలా అనేక పోషకాలు ఉన్నాయి. క్యాబేజ్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు నొప్పి, వాపుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇది మంచి బ్యాక్టీరియాను వృద్ధిచేస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంతించి, కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. రక్తం గడ్డకట్టకుండా, ఇతరత్రా గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఊబకాయం రానివ్వదు. రేడియేషన్ థెరపీ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. క్యాన్సర్‌ను సైతం నిరోధిస్తుంది. క్యాబేజ్ రుచికరమే అయినపనపటికీ.. ఒక్కో సీజన్‌లో కాస్త వెగటు వాసన వస్తుంది. అలాంటప్పుడు కూర దించే ముందు అరకప్పు పాలు పోస్తే ఆ వాసన పోవడమే కాకుండా అదనపు రుచి వస్తుంది. కొందరు కూరల్లో గ్రేవీ కోసం ఉల్లికి బదులుగా క్యాబేజ్ వాడుతున్నారు. దీన్ని కూరగానే కాదు.. సలాడ్, సూప్ రూపాల్లోనూ తినొచ్చు. దీంతో చేసే పకోడీ సూపర్‌గా ఉంటుంది. క్యాబేజ్‌లో బ్రసెల్స్, కింగ్ క్యాబేజ్, ఆకుపచ్చ, ఎరుపు, ఊదా రంగుల క్యాబేజ్ ఇలా చాలానే రకాలున్నాయి. బలాన్నీ ఆరోగ్యాన్ని ఇచ్చే క్యాబేజ్‌ని తరచూ తిందామా మరి! ▫

# జుట్టూడిపోతోందా?




ఒత్తైన, నల్లని కురులు సొంతం చేసుకోవాలని ప్రతి అమ్మాయీ ఆరాటపడు తుంటుంది. అయితే మనం రోజూ చేసే కొన్ని పనులు వల్ల మనకు తెలియకుండానే కేశాలకు హాని కలుగుతుంది. ఫలితంగా జుట్టు రాలడం, చివర్లు చిట్లడం, నిర్జీవంగా మారడం. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, ఆ పొరపాట్లేంటో తెలుసుకుని సరిద్దుకుంటే కురులను చక్కగా సంరక్షించుకోవచ్చు.

**ఇంతకీ అవేంటంటే..**

**ఆరనివ్వాలి..** కొంతమంది తలస్నానం చేసిన తర్వాత జుట్టు తడిగా ఉండగానే చిక్కు తీసుకుంటూ ఉంటారు. అయితే కేశాలు తడిగా ఉన్నప్పుడు కుదుళ్లు కాసనత బలహీనంగా ఉంటాయి. ఇలాంటి సమయంలో దువ్వుకోవడం వల్ల అవి ఊడిపోవడం లేదా మరింత బలహీనంగా మారి రాలిపోవడం జరుగుతుంటాయి. కాబట్టి తడిగా ఉన్న జుట్టుని దువ్వుకోకూడదు పొడిగా ఆరాకే ఎలాంటి హెయిర్‌స్టైల్‌నైనా ప్రయత్నించడం ఉత్తమం.

**ఇలా చేయద్దు !....**

తలస్నానం చేసిన తర్వాత చాలామంది జుట్టు త్వరగా ఆరిపోవాలనే ఉద్దేశంతో కేశాలను చేతుల మధ్య ఉంచి టవల్‌తో రుద్దుతూ ఉంటారు. అలాగే మరికొంతమంది తలకు టవల్ చుట్టుకుని కాసేపు అలాగే ఉంచేస్తారు. అయితే ఈ రెండు పద్ధతులూ కేశాలకు హాని చేయచ్చం టున్నారు సౌందర్య నిపుణులు. ఎందుకంటే తడిగా ఉన్న జుట్టుకు టవల్ చుట్టి ఉండడం వల్ల కుదుళ్ల వద్ద తేమ అలాగే ఉండిపోయి కుదుళ్లు బలహీనంగా మారడమే కాకుండా చుండ్రు సమస్య కూడా. తలెత్తే ఆస్కారం ఉంటుంది. అలాగే ఈ క్రమంలో చివర్లు చిట్లే అవకాశాలూ ఎక్కువే.



**... వాటిని అవసరమైతేనే....**

తడిగా ఉన్న జుట్టుని ఆరబెట్టుకోవడానికి డ్రయర్, కురులను ఉంగరాల్లా తిప్పడానికి ఉపయోగించే కర్లర్, స్ట్రెయిట్‌నర్.. ఇలా ఒకటేమిటి.. ప్రస్తుతం కేశాలంకరణలో భాగంగా మనం ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులెన్నో! అయితే వీటిని ఎంత తక్కువగా వాడితే జుట్టుకు అంత మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటిద్వారా ఉత్పత్తయ్యే వేడి కారణంగా కురులు నిర్జీవంగా మారడం, చివర్లు చిట్లిపోవడం, పొడిబారినట్లుగా కనిపించడం.. ఇలా వివిధ రకాల సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి మరీఅవసరమైతే తప్ప వీటిని వాడకపోవడం మంచిది.

**ట్రిమ్మింగ్ చేయించుకోవాలి.**

నిర్ణీత వ్యవధుల్లో చిట్లిన చివర్లను ట్రిమ్మింగ్ చేసుకోవడం చాలా అవసరం. లేదంటే కేశాల ఎదుగుదల అక్కడితో ఆగిపోతుంది. అంతేకాకుండా కురులకు సరైన పోషణ కూడా అందక.. ఉన్న జుట్టు కూడా రాలిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎప్పటికప్పుడు ట్రిమ్మింగ్ చేయించుకోవడం కూడా ముఖ్యమే.

**ఆ హెయిర్‌స్టైల్స్ వద్దు..**

చాలామంది నచ్చిందనో లేక డ్రస్ మీదకు నప్పుతుందనో పోనీటెయిల్, బన్స్.. ఇలా రకరకాల బిగుతైన హెయిర్‌స్టైల్స్ వేసుకుంటూ ఉంటారు. అయితే ఇవి కూడా ఎంత తక్కువగా వేసుకుంటే అంత మంచిది. ఎందుకంటే కేశాలను బిగుతుగా లాగి హెయిర్‌స్టైల్స్ వేసుకోవడం వల్ల కుదుళ్లకు రక్తప్రసరణ సరిగ్గా జరగదు. ఫలితంగా జుట్టు రాలిపోయే అవకాశాలుంటాయి. కాబట్టి జుట్టుకు హాని కలగకుండా ఉండే హెయిర్‌స్టైల్స్‌ని ప్రయత్నించడం మంచిది. ▫

# మూవీ చూస్తుంటే మీ కాలేజీ రోజులు గుర్తుకొస్తాయి..



క్రిష్ జాగర్లమూడి

క్వీన్ అనుష్కశెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యువి క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **ఇలాంటి స్క్రిప్ట్ రాయడానికి**

## అనుష్క కెరీర్‌లో ఐకానిక్ అవుతుంది

**మోటివేషన్ ఏమిటి?**
నా ప్రతి సినిమా ఒక అడ్వెంచర్ లాంటిదే. ఘాటి విషయానికొస్తే డాక్టర్ చింతకింద శ్రీనివాసరావు గొప్ప రచయిత. ఆయన రచనలు అద్భుతంగా ఉంటాయి. మా కంపెనీలో 'అరేబియన్ కడలి' వెబ్ సిరీస్‌కి కథ మాటలు రాశారు. కథల గురించి చర్చించుకున్నప్పుడు ఘాటి ఆలోచన చెప్పారు.

**ఈ కథ నాయికి ప్రధానంగానే పుట్టిందా?**
ఇందులో శీలావతి క్యారెక్టర్ అనుష్క గ్రేస్, యాటిట్యూడ్,

**సూపర్ స్టార్ డమ్‌కి పర్ఫెక్ట్ యాప్ట్. శీలావతి క్యారెక్టర్ ఫిక్షనలా?** అవును. ఘాటి కథ పూర్తిగా ఫిక్షనల్. గంజాయి అనేది ఒక సోషల్ ఇష్యూ. ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అణిచివేయాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే అవన్నీ దాటి గంజాయి అనేది సమాజంలోకి వస్తుంది.

**ఈ కథని యాక్షన్ జానర్‌లో చెప్పడానికి కారణం?** ఘాటి కథని యాక్షన్ తో చెబితేనే ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఎందుకంటే అక్కడ ఉన్న పరిస్థితులు అలాంటివి. చాలా తీవ్రమైన పాత్రలు, చాలా తీవ్రమైన భావోద్వేగాలతో ఉంటాయి. **ఈస్టర్న్ ఘాట్స్‌లో షూట్ చేయడం ఎలాంటి అనుభూతిని ఇచ్చింది?**
ఈస్టర్న్ ఘాట్స్ చాలా పొందికగా అందంగా ఉంటాయి. అందులో పిక్ ప్లేస్ కి వెళ్ళాము. చాలా ఎక్స్ట్రార్డినరీ లోకేషన్స్ చూడబోతున్నారు. ఘాటిలో తనకి చాలా ఎక్సైటింగ్ క్యారెక్టర్ దొరికింది.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి?** ఘాటీ రిలీజ్ తర్వాత కొత్త ప్రాజెక్ట్స్ గురించి తెలియజేస్తాం.

"90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు.




ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ షేర్ చేసుకున్నారు హీరోయిన్ శివానీ నాగరం. మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి నా చిన్నప్పటి స్నేహితుడు. ఆయన ద్వారా "లిటిల్ హార్ట్స్" ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చింది. మంచి స్టోరీ ఉంది, విను అని సింజిత్ చెప్పాడు. డైరెక్టర్ సాయి మార్తాండ్ కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. ప్రతి క్యారెక్టర్ ను డిజైన్ చేసిన తీరు బాగా నచ్చింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీ తర్వాత కొన్ని ఆఫర్స్ వచ్చాయి. కానీ సెలెక్టివ్ గా వెళ్లాలని వెయిట్ చేశాను. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాలో లవ్ స్టోరీతో పాటు ఎమోషనల్ కంటెంట్ ఉంటుంది. "లిటిల్ హార్ట్స్"లో అలా కాదు. ఇది కంప్లీట్ లైట్ హార్టెడ్ మూవీ. కాలేజ్ డేస్ లో ఉండే ఫన్‌తో సాగుతుంది. లవ్ స్టోరీ ఉన్నా, అందులో ఎమోషనల్ ఎలిమెంట్స్ ఉండవు. 'లిటిల్ హార్ట్స్' లో కాత్యాయని అనే క్యారెక్టర్ లో నటించాను. . కాత్యాయని క్యారెక్టర్ ప్రేక్షకులు తమతో తాము పోల్చుకునేలా ఉంటుంది. అఖిల్, కాత్యాయని స్నేహం, ప్రేమ చూస్తుంటే మీకు మీ కాలేజ్ డేస్ గుర్తొస్తాయి. మేమూ ఇలాగే ఉండేవాళ్లం అనిపిస్తుంది. కాత్యాయని క్యారెక్టర్ నా లైఫ్ లో కూడా రిలేటబుల్ గా ఉంది. నేనూ కాలేజ్ లో యావరేజ్ స్టూడెంట్ నే. స్టూడెంట్ లైఫ్ లో మనం చేసిన పనులన్నీ "లిటిల్ హార్ట్స్"చూస్తుంటే గుర్తొస్తాయి. ఫస్ట్ నుంచి ఈ మూవీ థియేటర్ కోసం చేసిందే. వంశీ నందిపాటి, బన్నీవాస్ ఎంటర్ అయ్యాక, బిగ్గర్ స్కేల్ రిలీజ్ కు తీసుకెళ్తున్నారు. ఓవర్సీస్ లో కూడా మా మూవీ బాగా రిలీజ్ అవుతోంది. మౌళి కంటెంట్ క్రియేటర్ నుంచి యాక్టర్ అయ్యాడు కాబట్టి సోషల్ మీడియాలో రీల్స్ బాగా చేస్తుంటాడు. . ఎక్కువమంది సేమ్ ఏజ్ గ్రూప్ కాబట్టి అంతా ఫ్రెండ్స్‌లా కలిసిపోయాం. రాజీవ్ కనకాల, అనిత చౌదరి, కాంచి, సత్యకృష్ణ..వీళ్లంతా మాతో బాగా కలిసిపోయి, మమ్మల్ని సెట్ లో బాగా ఎంకరేజ్ చేసేవారు. వీళ్లతో కలిసి నటించడం మాకు మంచిఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. నేను చదివింది గర్ల్స్ స్కూల్, గర్ల్స్ కాలేజ్, అప్పుడు అబ్బాయిలతో ఇలా మాట్లాడే అవకాశం లేదు. బన్నీవాస్, వంశీ నందిపాటి "లిటిల్ హార్ట్స్"చిన్న సినిమా అని చూడకుండా, మంచి కంటెంట్ ఉన్న సినిమా అని నమ్మి రిలీజ్ చేస్తున్నారు. ఈటీవి విన్ నుంచి వస్తున్న ఫస్ట్ థియేట్రికల్ మూవీ ఇది కావడం విశేషం. "లిటిల్ హార్ట్స్ "లో మ్యూజిక్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. రాజాగాడికి పాట నా ఫేవరేట్ సాంగ్. ఈ పాటలో నేను, మౌళి కలిసి ఒక హుక్ స్టెప్ చేశాం. 'లిటిల్ హార్ట్స్" లో మంచి ఫన్ ఉన్న నవ్వించే క్యారెక్టర్ దొరికింది. ఒక రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ మూవీ చేయాలని అనుకుంటున్నా. నెక్స్ట్ సుహాస్ తో హే భగవాన్ అనే మూవీలో నటిస్తున్నా. ఇదొక కంప్లీట్ హిలేరియస్ ఎంటర్ టైనర్. ఇప్పటికే గ్లింప్స్ రిలీజ్ చేశాం. షూటింగ్ తుది దశకు చేరుకుంది. ఇవి కాకుండా మరో రెండు చిత్రాలు లైనప్ లో ఉన్నాయి

# 'ప్రెట్టీ ప్రెట్టీ' సాంగ్ విడుదల




యూత్ ఫుల్ లవ్ స్టోరీస్‌కి ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. ఇక అందమైన ప్రేమ కథకు, ఫ్యామిలీ ఎమోషన్‌ను జోడిస్తూ తీసే చిత్రాలకు తిరుగులేని విజయం దక్కుతుంటుంది. ఈ క్రమంలోజీస్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. అలాంటి 'బ్యూటీ' చిత్రం నుంచి ఇప్పటికే వదిలిన గ్లింప్స్, మోషన్ పోస్టర్, పాటలు, టీజర్ ఇలా అన్నీ హైలెట్ అయ్యాయి. ఇక తాజాగా ప్రెట్టీ ప్రెట్టీ అంటూ ఓ ప్రేమ గీతాన్ని విడుదల చేశారు. విజయ బుల్గానిన్ ఇచ్చిన సూథింగ్ బాణీకి సనారే రాసిన లిరిక్స్ ఎంతో ట్రెండీగా ఉన్నాయి. ఇక ఇటీవలె జాతీయ అవార్డుఅందుకున్న పీవీఎన్ఎస్ రోహిత్ పాడిన ఈ పాట ఇట్టే మనసుని తాకేలా ఉంది. ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ, స్కూటీ చుట్టూ ఈ కథ తిరిగే విధానం అన్నీ కూడా ఆడియెన్స్‌ని కట్టి పడేసేలా ఉన్నాయి. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ మూవీకి విజయపాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్య, 'హలో వరల్డ్ ', 'భలే ఉన్నాదే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. సెప్టెంబర్ 19న చిత్రాన్ని విడుదల చేయబోతోన్నట్టుగా టీం ఆల్రెడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌ను మరింత పెంచింది. ఈ మేరకు 'బ్యూటీ' నుం 'ప్రెట్టీ ప్రెట్టీ' అంటూ క్యాచీగా సాగే లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీగౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు నటించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా సాయి కుమార్ దారా, ఆర్ట్ డైరెక్టర్‌గా బేబీ సురేష్ భీమగాని, ఎడిటర్‌గా ఎస్‌బి ఉద్ధవ్ పని చేశారు. ఈ సినిమాకు బి.ఎస్.రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: జె.ఎస్.ఎస్. వర్ధన్,

# గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ త్వరలో 'పెద్ది' ఫస్ట్ సింగిల్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా స్పెక్టకిల్ పెద్ది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రెజెంట్ చేస్తున్నారు. టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ లుక్, రామ్‌చరణ్ మేకోవర్ ఫ్యాన్స్‌లో, సినిమా లవర్స్‌లో అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ ఇప్పుడు ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ప్రేక్షకులు ఎదురుచూస్తున్న పెద్ది ఫస్ట్ సింగిల్ త్వరలో రాబోతున్నట్లు అనౌన్స్ చేశారు. రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సాన, ఏఆర్ రహ్మాన్ స్టూడియోలో వున్న ఫోటోని షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెద్ది కోసం ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రహ్మాన్ బ్లాక్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. ఆడియన్స్, ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండి పోయే సాంగ్స్‌ని రెడీ చేశారు. ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ రత్నవేలు, నేషనల్ అవార్డ్ విన్నర్, నవీన్ నూలి, ఎడిటర్. పెద్ది మార్చి 27, 2026న పాన్ ఇండియా గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. నటీనటులు: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీకపూర్, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: బుచ్చిబాబు సాన, సమర్పకులు: మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాత: వృద్ధి సినిమాస్, నిర్మాత: వెంకట సతీష్ కిలారు, సంగీతం: ఏఆర్ రెహమాన్‌డిఓపి: ఆర్ రత్నవేలు, డిజైన్: అవినాష్ కొల్లా, ఎడిటర్: నవీన్ నూలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్: ఫస్ట్ షో, పిఆర్‌ఓ: వంశీశేఖర్.



# 'అంబికగా శ్రియాచరణ్' స్పెషల్ పోస్టర్ రిలీజ్



సూపర్ హీరో తేజ సజ్జా, మనోజ్ మంచు, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్'మిరాయ్'నుంచి అంబికగా శ్రియ శరణ్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రంలో శ్రియ శరణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మేకర్స్ తాజాగా శ్రియను అంబికగా పరిచయం చేస్తూ ఒక ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. శ్రియ శరణ్ పవర్ ఫుల్ మదర్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు. ఈ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ అడ్వెంచర్ ఆమె పాత్ర చాలా స్ట్రాంగ్ ఎమోషన్ తో వుండబోతుంది. ఈ పోస్టర్ సూపర్ హీరో ప్రయాణం వెనుక ఉన్న ఎమోషన్ ని హైలైట్ చేస్తుంది. ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, జయరామ్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు. మిరాయ్ సెప్టెంబర్ 12న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది.
తారాగణం: సూపర్ హీరో తేజ సజ్జ, మనోజ్ మంచు, రితికా నాయక్, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి సంగీతం: గౌర హరి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ నాగేంద్ర తంగాల రైటర్: మణిబాబు కరణం పిఆర్‌ఓ: వంశీశేఖర్ మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# 'ఓజీ' నుంచి పోస్టర్, గ్లింప్స్ విడుదల




పవర్ స్టార్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్న పోస్టర్, గ్లింప్స్
పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా, 'ఓజీ' చిత్ర బృందం అభిమానులకు డబుల్ బొనాంజా ఇచ్చింది. అద్భుతమైన కొత్త పోస్టర్‌తో పాటు, 'హెచ్‌బిడి ఓజీ – లవ్ ఓమి' పేరుతో ఓ సంచలనాత్మక గ్లింప్స్‌ను విడుదల చేసింది. వింటేజ్‌లుక్‌లో పవన్ కళ్యాణ్ చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్న పోస్టర్ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. ఈ పోస్టర్ రాకతో సామాజిక మాధ్యమాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌ను ఈ తరహా లుక్ లో చూసి చాలా కాలం అయిందని అభిమానులు, ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ను ఇంత శక్తివంతమైన, ఆకర్షణీయమైన శైలిలో చూపించినందుకు అభిమానులు, సినీ ప్రేమికులు.. దర్శకుడు సుజీత్ ,డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'ఓజీ'అనే టైటిల్ కి తగ్గట్టుగానే పోస్టర్ కూడా ఎంతో శక్తివంతంగా ఉంది. పవన్‌కళ్యాణ్ అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్ర బృందం 'హెచ్‌బిడి ఓజీ – లవ్ ఓమి' అనే గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. మొదటి నుండి 'ఓజీ'పై అంచనాలు భారీగానే ఉన్నాయి. పవన్ కళ్యాణ్‌ను గంభీరమైన అవతారంలో చూపించిన హంగ్రీ చీతా గ్లింప్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు 'హెచ్‌బిడి ఓజీ – లవ్ ఓమి' గ్లింప్స్ సినిమా యొక్క మరో విస్ఫోటన కోణాన్ని వెల్లడిస్తుంది. తాజా గ్లింప్స్‌లో ఇమ్రాన్ హాష్మీ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పవన్ కళ్యాణ్ ని ఢీ కొట్టే బలమైన పాత్రలో ఆయన కనువిందు చేయనున్నారు.

# మంచు మనోజ్ ను అభినందించిన రజనీకాంత్

'మిరాయ్' సినిమా ట్రైలర్ చూసి రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ను అభినందించిన సూపర్ స్టార్ రజనీకాంత్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కీలక పాత్రలో నటించిన సినిమా 'మిరాయ్'. ఈ సినిమా ట్రైలర్ ఇటీవలే రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ ట్రైలర్ ను సూపర్ స్టార్ రజనీకాంత్ చూసి చాలా బాగుందంటూ అప్రిషియేట్ చేశారు. గ్రాండ్ స్కేల్ లో మూవీ మేకింగ్‌తో పాటు



మనోజ్ క్యారెక్టర్ పవర్ ఫుల్ గా ఉందంటూ రజనీకాంత్ అభినందించారు. 'మిరాయ్' మూవీతో సూపర్ స్టార్ రజనీకాంత్ బ్లెస్సింగ్స్ తనకు దక్కడం పట్ల రాకింగ్ స్టార్ మంచు మనోజ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మిరాయ్' సినిమాతో మనోజ్ తన కెరీర్ లో మరో కొత్త ప్రయత్నం చేస్తున్నారు. తేజ సజ్జా హీరోగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రితికా నాయక్, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. భారీ పాన్ ఇండియా చిత్రంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి.విశ్వప్రసాద్ నిర్మించిన మిరాయ్ మూవీ ఈ నెల 12న గ్రాండ్ రిలీజ్ కు రెడీ అవుతోంది .

# గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్ 'టన్నెల్ ' 12న విడుదల



సెప్టెంబర్ 12న తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా ఎ.రాజు నాయక్ విడుదల చేస్తున్న అథర్వా మురళి నటించిన గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్ 'టన్నెల్' కోలీవుడ్ హీరో అథర్వా మురళీ ఖాకీ చొక్కా వేసుకున్నా.. క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్నా బ్లాక్ బస్టర్ పక్కా. ఈ క్రమంలో అథర్వా మరోసారి తనకు కలిసి వచ్చిన యాక్షన్‌ప్యాక్డ్ థ్రిల్లర్ జానర్‌లో 'టన్నెల్' అనే మూవీని చేశారు. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కథానాయికగా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న థియేటర్లలోకి రానుంది. ఈ మూవీని తెలుగులోకి ఎ.రాజు నాయక్ లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే తమిళనాడులో ఈ ట్రైలర్ సెన్సేషన్‌గా మారింది. ఇందులో అథర్వా మురళీ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తున్నారు. క్రూరమైన హత్యలు, వాటి వెనుకున్న సైకోని పట్టుకునేందుకు పోలీస్ ఆఫీసర్ ఏం చేశాడు? సమాజాన్నే తన కుటుంబం అనుకునే పోలీస్ చివరకు ఆ సైకోని పట్టుకున్నారా? లేదా? అన్న అంశాలతో ఆసక్తికరంగా, గ్రిప్పింగ్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లతో ట్రైలర్‌ను కట్ చేశారు. జస్టిన్ ప్రభాకరన్ ఈ మూవీకి సంగీతాన్ని అందించారు. శక్తి శరవణన్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు. కలైవానన్ ఈ సినిమాకు ఎడిటర్. తెలుగు వెర్షన్ ప్రమోషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. అతి త్వరలోనే తెలుగు వర్షెన్ ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేసి ఇక్కడా అంచనాలు పెంచనున్నారు. ఇక అథర్వా మురళీ సైతం తెలుగు ప్రమోషన్స్‌లో సందడి చేయబోతోన్నారు .



శ్రీలీల





## సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా మొట్టమొదటిసారి ప్రమాణ స్వీకారం చేసిన రోజు సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సీఎం చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం చంద్రబాబు నాయుడు ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి విశాఖ 10వ పేజీలో

## చంద్రబాబుకి ఘన స్వాగతం












10లో

## ప్రతీ పోర్టుకూ ..
# కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్



తూర్పు తీర మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా ఆంధ్ర ప్రదేశ్ -జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానించేలా ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ సిస్టం -విశాఖలో జరిగిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

10లో

## జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





10లో

వాడవాడలా సంబరాలు -కేక్ కటింగ్‌లు, అన్నదానాలు, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంద కార్యక్రమాలతో దక్షిణ నియోజకవర్గంలో కార్యక్రమాలు

## పూర్తి హక్కుల పట్టాలతో పేదలకు ఆసరా

### ప్రభుత్వ విప్ గణబాబు



10లో

## బంగాళాఖాతంలో అల్పపీడనం

నేడు, రేపు భారీ వర్షాలు పడే అవకాశం -ఏపీకి ఎల్లో అలెర్ట్



10లో

## శ్రీ రాజాగణపతిగా సంపత్ వినాయగర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త


శ్రీ సంపత్ వినాయక స్వామి మంగళవారం శ్రీ రాజా గణపతిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుండి అభిషేకాలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం నారాయణ సేవలో సుమారు 2500 మంది పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.



## 5న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాక

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 5వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వ్యాలీ మండలం, మదగడ గిరిజన గ్రామాన్ని సందర్శిస్తారు. మదగడ గ్రామస్తులు నిర్వహించుకునే ఆదివాసీ సంప్రదాయ ఉత్సవం 'బలి పోరోబ్'లో పాల్గొంటారు. మదగడ గ్రామ పంచాయతీ పరిధిలో మాత్రమే 12 రోజులపాటు నిర్వహించే బలి పోరోబ్ ఉత్సవాలు గత నెల 25వ తేదీన ప్రారంభమయ్యాయి. అల్లూరి జిల్లాతోపాటు మన్యం జిల్లా, ఒడిశా రాష్ట్ర ఆదివాసీలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. గిరి పుత్రుల ఆహ్వానం మేరకు చివరి రోజు ఉత్సవాలకు పవన్ కళ్యాణ్ హాజరవుతారు.



## దివంగతనేత వైఎస్సార్‌కి ఘననివాళి

విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి, స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మద్దిల పాలెం, కృష్ణ కాలేజ్ రోడ్డు గల పార్టీ కార్యాలయంలో జిల్లా సంస్కాతిక విభాగం అధ్యక్షులు మారుతి ప్రసాద్ నిర్వహణలో డా.వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహంనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనతరం మహిళలకు చీరాలు పంపని చేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో బీచ్ రోడ్డు , పార్క్ హెటల్ కూడలిలో ఉన్న డా.వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహంనికి పూల మాల వేసి నివాళులర్పించారు. రక్తదానం శిబరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాల్లో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు పాల్గొని వై.యస్.ఆర్ విగ్రహానికి పూలమాల 11వ పేజీలో



## జిమ్సర్‌లో జాతీయ పోషకాహార వారోత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ఆసుపత్రి పోషకాహార విభాగం ఆధ్వర్యంలో మంగళ వారం జాతీయ పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రాధాన్యతను నిపుణులు వివరించారు. ఆసుపత్రి ఆవరణంలో ప్రజలకు, గీతం ఉద్యోగ స్తులకు పలు పోషకాహార పరీక్షలను నిర్వహించారు. పోషకాహార నిపుణులు పి.మానస లక్ష్మి, ఎమ్.తేజస్వి హాజరై ఆరోగ్యకరమైన ఆహర అలవాట్లపై అవగాహన కల్పించారు. బాలలలో, మహి ళలలో పోషకాహార లోపాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. ఈ సందర్బంగా విద్యార్ధులకు పోషకాహారంపై పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించారు. సెప్టెంబర్ 7వ తేదీ వరకు జరిగే ఈ వారోత్సవాలలో భాగంగా పోషకాహార వంటల తయారీ పోటీలను సహితం నిర్వహించనున్నారు.



# నిత్య అన్నదాన పథకానికి లక్ష రూపాయలు విరాళం



సింహాచలం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా, ముదసాలపేట గ్రామానికి చెందిన శ్రీ చెల్లిబోయిన నరసింగరావు దంపతులు భక్తి, శ్రద్ధలతో శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారి నిత్య అన్నప్రసాద నిధికి ?1,00,000 (ఒక లక్ష రూపాయలు) విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి చేతుల మీదుగా వీరికి స్వామివారి నిత్య అన్న ప్రసాదం భాగుందును అందజేయబడింది. తర్వాత, నరసింగరావు దంపతులు స్వామివారి నిత్య అన్న ప్రసాదం పథకంలో శాశ్వత భాగస్వాములు అయ్యారు. దాతకు స్వామివారి దర్శనం అనంతరం ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. భక్తులు అన్నప్రసాదాలు నిరంతరం అందించే కార్యక్రమానికి ఈ విరాళం ఎంతో దోహదం కానున్నది. భక్తుల సహకారంతో సాగుతున్న ఈ నిత్య అన్నదాన సేవలో ప్రతి ఒక్కరి పాత్ర అపారమైనదని, భక్తులు ఇలాగే ముందుకు వచ్చి దాతృత్వాన్ని ప్రదర్శించాలని ఆలయ అధికారులు ఆకాంక్షించారు. స్వామివారి నిత్య అన్నదానానికి ఇలాగే విరాళాలు అందించి సేవలో భాగస్వాములు కావాలని ఈవో త్రినాథరావు కోరారు.

# కెప్టెన్ ఆషు అద్భుత రైడింగ్‌తో దబాంగ్ ఢిల్లీ బోణీ

## 41-34 తేడాతో బెంగళూరు బుల్స్‌పై గెలుపు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌లో దబాంగ్ ఢిల్లీ కేసీ ఘన విజయంతో శుభారంభం చేసింది. కెప్టెన్ ఆషు మాలిక్ (15 పాయింట్లు) అద్భుత రైడింగ్‌తో ముందుండి నడిపించడంతో వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మంగళవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో 41-34 తేడాతో బెంగళూరు బుల్స్‌ను ఓడించింది. ఢిల్లీ జట్టులో ఆషుతో పాటు నీరజ్ నర్వాల్ (7 పాయింట్లు) సత్తా చాటాడు. ఈ పోరులో ఢిల్లీ.. ప్రత్యర్థిని రెండు సార్లు ఆలౌట్ చేసింది. చివర్లో పుంజుకున్న బెంగళూరు ఢిల్లీని ఒకసారి ఆలౌట్ చేసినా వరుసగా రెండో ఓటమి తప్పించుకోలేకపోయింది. ఆ జట్టు తరఫున ఆల్‌రౌండర్ అలీరెజా మిర్జాయియన్ (10) సూపర్ టెన్, రైడర్ ఆశిష్ మాలిక్, (8) పోరాడినా ఫలితం లేకపోయింది. బుధవారం జరిగే తొలి మ్యాచ్‌లో పుణెరి పల్టాన్‌తో బెంగాల్ వారియర్స్ తలపడనుంది. మరో మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్‌తో యు ముంబా పోటీ పడనుంది. మ్యాచ్ ప్రారంభం నుంచే దబాంగ్ ఢిల్లీ జట్టు దూకుడుగా, వ్యూహాత్మకంగా ఆడింది. కెప్టెన్ ఆషు మాలిక్ మెరుపు రైడింగ్‌లతో బెంగళూరు డిఫెన్స్‌ను పూర్తిగా గందరగోళానికి గురిచేశాడు. ఆట మొదలైన కేవలం ఏడు నిమిషాల్లోనే బెంగళూరు బుల్స్‌ను ఆలౌట్ చేసి తమ జట్టును10-3తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆషు చేసిన సూపర్ రైడ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. ఒకే రైడ్‌లో ముగ్గురు ప్రత్యర్థి ఆటగాళ్లను ఔట్ చేసి, తన అసాధారణ ప్రతిభను చాటాడు. ఇంకోవైపు ఢిల్లీ డిఫెన్స్‌కు 'సుల్తాన్' ఫజల్ అత్రాచలి నాయకత్వం వహించాడు. బెంగళూరు ప్రధాన రైడర్ ఆకాష్ షిండే రైడింగ్‌లో సత్తా చాటే ప్రయత్నం చేసినా.. అతని అవకాశాలను ఫజల్ అడ్డుకున్నాడు. ఒక దశలో షిండే భుజాలను పట్టుకొని, అతడిని మిడ్‌లైన్ దాటకుండా ఆపి ఔరా అనిపించాడు. మరోవైపు, బెంగళూరు బుల్స్ ఆటగాళ్లు సెల్ఫ్ ఔట్ అవ్వడం వంటి పొరపాట్లు చేసి మరింత వెనుకబడిపోయారు. బుల్స్ ఆటగాళ్లు ఆశీష్ మాలిక్, అలిరేజా మిర్జాయియన్ కాస్త పోరాడినా.. మొదటి సగం ముగిసే సమయానికి ఢిల్లీ 21-11తో పది పాయింట్లతో స్పష్టమైన ఆధిక్యం సాధించింది. తొలి భాగంలో దబాంగ్ జట్టు 13 రైడ్, 5 ట్యాకిల్ పాయింట్లతో అదరగొట్టింది.

# ఏడు హెూంగార్డు పోస్టులకు రెండు నోటిఫికేషన్లు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడు హెూంగార్డు పోస్టులకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రెండు నోటిఫికేషన్లను విడుదల చేశారు. వీటిలో హెూంగార్డు బి-కేటగిరీ (టెక్నికల్, ఇతర ట్రేడ్)లో నాలుగు పోస్టుల నోటిఫికేషన్ ఒకటి కాగా ఇదే కేటగిరిలో మూడు పోస్టుల నోటిఫికేషన్ ఒకటి. ఈ నోటిఫికేషన్‌లకు విశాఖకు చెందిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు 21 నుంచి 50 ఏళ్లలోపు ఉండాలని, గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఫోరెన్సిక్ సైన్స్లో డిప్లమో/డిగ్రీ/పీజీ డిగ్రీ (ఫోరెన్సిక్ సైన్స్)లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా పోలీస్ కమిషనరేట్ ఆఫీస్లో దరఖా స్తును సమర్పించాలని సూచించారు. అక్టోబర్ 3, 4 తేదీల్లో దరఖాస్తుల పరిశీలన, 12న రాత పరీక్ష ఉంటుం దన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఫోరెన్సిక్ సైన్సుకు సంబంధించి 75 మార్కులతో గంటన్నర పాటు రాత పరీక్ష ఉంటుందన్నారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారికి రూ.710 రోజువారీ వేతనం వస్తుందన్నారు.

# ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు



విశాఖపట్టణం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఒకరోజు పర్యటనలో భాగంగా విశాఖ విచ్చే సిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు తిరుగు పయనంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. విశాఖ జిల్లాలో నోవోటల్ హెూటల్లో జరిగిన ఈస్ట్ కోస్ట్ మారీ టైం అండ్ లాజిస్టిక్ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం సాయంత్రం 4:45గంటలకు తిరుగు పయనమయ్యారు. విశాఖ పట్నం బీచ్ రోడ్‌లో గల కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖ జిల్లా ఇన్చార్జి మం త్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, ప్రభుత్వ విప్ గణబాబు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డిసిపి మేరీ ప్రశాంతి, డిసిపి అడ్మిన్ కృష్ణ కాంత్ పాటిల్, ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాయికాంత్ వర్మ, ఆర్డీవో పి. శ్రీలేఖ, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎన్టీఆర్ వైద్య సేవ సీతం రాజు సుధాకర్ అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# వినాయక చవితి పందిరిలో మందుబాబుల హల్చల్

## - బాలునిపై ఇనప రాడ్డుతో దాడి





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగరంలోని అక్కయ్యపాలెంలో సోమవారం రాత్రి మందు బాబులు చెలరేగిపోయారు. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఓ యువకుడు, పదహారేళ్ల బాలునిపై ఇనప రాడ్డుతో దాడి చేశాడు. దీంతో తలకు తీవ్ర గాయాలై బాలుడు ఆసుపత్రి పాలయ్యారు. మంగళవారం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రామకృష్ణ నగర్ లోని యువకులు వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో అదే ప్రాంతానికి చెందిన పి వినయ్ (16), సోమవారం సాయంత్రం వినాయక చవితి పందిరిలో ఉండడాన్ని బాలుని తల్లి, అతనిని చూసి ఐ టి ఐ కి ఎందుకు వెళ్లలేదని మందలించింది. అయితే అదే సమయంలో వినాయక చవితి పందిరి ఎదురుగా మద్యం సేవిస్తున్న మజ్జి విగ్నేశ్వరరావు (23), మరి కొంతమంది అక్కడికి చేరుకొని ఎందుకు తల్లి కొడుకు గొడవ పడుతున్నారని వాగ్వివాదానికి దిగారు. అనంతరం తల్లి కుమారుడు అక్కడనుండి ఇంటికి వెళ్లిపోగా, తిరిగి బాలుడు వినయ్ పందిరిలో పడుకుందామని రాత్రి 9:00 సమయంలో అక్కడికి చేరుకున్నాడు. అయితే పందిరి ఎదురుగా మద్యం సేవిస్తున్న విగ్నేశ్వర రావు, అతని సోదరుడు కలిసి మాతోనే గొడవ పడతావా అంటూ వినయ్ పై దాడికి దిగారు. ఈ నేపథ్యంలో విగ్నేశ్వరరావు ఇనప రాడ్డు తీసుకొని వినయ్ తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై కింద పడిపోయాడు. వెంటనే వినయ్‌ని స్థానికులు కుటుంబ సభ్యులు కేజీహెచ్ కి తీసుకొని వెళ్లి చికిత్స చేయించారు. అనంతరం వినయ్, అతని తండ్రి కలిసి స్థానిక పోలీసులను చేరుకొని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసును నాలుగో పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రబాబుకి ఘన స్వాగతం

విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

విశాఖపట్నంకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సాదరంగా స్వాగతం పలికారు. మంగళవారం ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మెట్టుకు విశాఖ నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడుకి కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ వద్ద స్వాగతం పలికారు. సీఎం భుజంపై చేయి వేసి చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించారు. కూటమి శ్రేణులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాఖ జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం నగరానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానిక నేతలు అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. మంగళవారం మధ్యాహ్నం 2:45గంటలకు హెలికాప్టర్ ద్వారా బీచ్ రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ వద్ద హెలిపాడ్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మహిళా శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ సభ్యులు ఎమ్. శ్రీ భరత్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్సీవేపాడ చిరంజీవి రావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు, గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, ఎం ఎం కొండయ్య, మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, పితాని సత్యనారాయణ , విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, చైర్మన్ మారీ టైం బోర్డు డి సత్య, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, విఎమ్ఆర్డిఏ కమిషనర్ కె. విశ్వనాథన్, జీసీసీ ఎండి కల్పనా కుమారి, డీసీపీ మేరీ ప్రశాంతి, విశాఖ ఆర్డీవో పి. శ్రీలేఖ, , వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి హెూటల్ నోవాటెల్ కు బయలుదేరి వెళ్లారు.

# మోసపోయి .. మోసగాడయ్యాడు ..!

## ఇన్‌స్టాగ్రామ్‌లో "బజాజ్ ఈఎంఐ కార్డు టూ క్యాష్ " ప్రకటనలతో వల -60 మందిని మోసగించి లక్షలు మోసం చేసిన వైనం -సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన బాధితులు - అత్యంత సాంకేతిక సహాయంతో నేరస్తుడిని అరెస్ట్ చేసిన పోలీసులు




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆన్‌లైన్‌లో క్రెడిట్ కార్డు మోసానికి గురైన యువకుడు, అదే పద్ధతిని నేర్చుకొని స్వయంగా మోసాల బాట పట్టాడు.. ఇన్‌స్టాగ్రామ్ లో "బజాజ్ ఈఎంఐ కార్డు టూ క్యాష్ " ప్రకటనలతో కస్టమర్లకు వల వేసి లక్షల రూపాయల మోసం చేసాడు . బాదితుల ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసారు. గుంటూరు జిల్లా, మంగళగిరి చెందిన మధు నాగ సాయి అక్కడే డిగ్రీ పూర్తి చేసాడు. తర్వాత కొంతకాలం అక్కడే ఉండి, 2023లో విశాఖ వచ్చాడు. ఇక్కడ ఫ్రెండ్స్‌తో అద్దె గదిలో ఉంటూ ట్రావెల్స్, కార్%-%బైక్ అద్దె వ్యాపారం చేసేవాడు. 2024లో ఒకసారి తన క్రెడిట్ కార్డు ద్వారా రూ.5 వేల మోసపోయాడు. అప్పుడే అదే పద్ధతిని తానూ అనుసరిస్తే డబ్బు సంపాదించవచ్చని దొంగ ఆలోచనకు చేరుకున్నాడు. "మీ బజాజ్ ఈఎంఐ కార్డు ఇస్తే అందులోని అమౌంట్ క్యాష్ చేస్తా. 10 శాతం కమిషన్ మాత్రమే తీసుకుంటా" అంటూ "ఇంస్టాగ్రామ్ ఐడీస్ - "బజాజ్ ఈఎంఐ కార్డు టూ క్యాష్ అనే నకిలీ అకౌంట్ ఓపెన్ చేశాడు. దీనిని చూసి కస్టమర్లు అతని దగ్గరికి వచ్చేవారు. వారి ఈఎంఐ కార్డులతో అమెజాన్, షోరూమ్‌లలో ఏసీలు , ఫ్రిజ్‌లు, మొబైల్స్, వాషింగ్ మిషన్లు కొనుగోలు చేసేవాడు. వాటిని తక్కువ రేటుకు ఓ ఎల్లో ఎక్స్ లేదా డైరెక్ట్ షోరూమ్‌లోనే అమ్మేసి, వచ్చిన డబ్బులో 10శాతం తనకే ఉంచుకుని మిగతా మొత్తాన్ని కస్టమర్‌కి ఇస్తానని మాట ఇచ్చేవాడు. అయితే ఎక్కువసార్లు డబ్బులు తిరిగి ఇవ్వకుండా కస్టమర్లను మోసం చేసేవాడు. పోలీసుల దర్యాప్తులో ఇప్పటి వరకు విజయనగరంకు చెందిన కనకల రాహుల్ నుంచి రూ. 48,073లు హైదరాబాద్‌కు చెందిన శెట్టి నుంచి రూ. 47,098లు, తెలంగాణకు చెందిన చురుకుపల్లి వెంకట రమణ నుంచి రూ.47,098లు, సముద్రాల సుధాకర్ నుంచి రూ. 59,098లు, మహారాష్ట్రకు చెందిన హేమాంశు లాడే నుంచి రూ. 26,098,ఢిల్లీ కి చెందిన నిశాంత్ లాల్ రూ.31,097లు, ఏపీకి చెందిన వుయ్యాల గాస్పెల్ రాజు నుంచి రూ. 27,097లు మొట్ట కలిపి రూ.2,85,659 లక్షలు మోసపూరిత లావాదేవీలు జరిపినట్టు తెలుసుకొన్నారు. సంవత్సరం నుంచి సుమారు 60 మందిని మోసం చేసినట్లు విచారణలో నిందితుడు ఒప్పుకున్నాడు. ఈ మేరకు నిందితుడు మంచాల మధు నాగ సాయి (26) రుషికొండ జంక్షన్ వద్ద వేవ్ అండ్ డైన్ రెస్టారెంట్ దగ్గర అరెస్ట్ చేసారు.

# జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంగళవారం శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 38 వార్డు జనసేన పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన పేదలకు అల్పాహారం కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. గోసాల హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పండ్లు పంపిణీ, 39వ వార్డు కార్పొరేటర్ సాధిక్ ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమం, 35 వార్డు జనతా బజార్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం, సీతంపేట కార్యాలయంలో రక్తదాన శిబిరం, 33 వ వార్డు జీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుని, సుఖ సంతోషాలతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ పోరాట స్ఫూర్తి తో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రతీ పోర్టుకూ..

విశాఖపట్నం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త

తూర్పు తీర మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా ఏపీ మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, కర్ణాటక తదితర రాష్ట్రాల హింటర్ ల్యాండ్ కార్గోను కూడా ఏపీ పోర్టుల ద్వారా రవాణా చేసేలా కార్యాచరణ చేపడుతున్నామని వివరించారు. మంగళవారం విశాఖలో జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీని లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపడుతున్నామని సీఎం స్పష్టం చేశారు. ఈస్ట్ కోస్టు గేట్ వేగా ఏపీ అత్యుత్తమ ప్రదేశమని అన్నారు. సదస్సు కంటే ముందు మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశవ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో ముఖ్య మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లిగ్‌లో మౌలిక సదుపా యాల కల్పన, రోడ్డు, రైలు కనెక్టివిటి, ఓడరేవుల్లో టెర్మినల్ల ఆధునీకరణ, షిప్ బిల్డింగ్, మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలతో పాటు వివిధ అంశాలను ప్రతిపాదించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ పోర్టుల ద్వారా 69 మిలియన్ టన్నుల మేర ఇనుప ఖనిజం, 11 మిలియన్ టన్నుల బొగ్గు, 5.5 మిలియన్ టన్నుల ఎరువుల రవాణా జరుగుతోందని సీఎం తెలిపారు. బల్క్ కార్గో రవాణాకు భారీ నౌకలు రాకపోకలు సాగించేలా 18 మీటర్ల లోతైన ఓడరేవులు తూర్పుతీరంలో ఏపీ మినహా మరెక్కడా లేవన్నారు. సముద్ర రవాణా పరంగా ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. పోర్టులకు అనుసంధానంగా మూడు పారిశ్రామిక కారిడార్లు కూడా ఏపీలో ఉన్నాయని తెలిపారు. పొరుగు రాష్ట్రం తెలంగాణా డ్రైపోర్టును ఏర్పాటు చేసి మచిలీపట్నం ద్వారా కార్గో రవాణా చేయాలని భావిస్తోందని అన్నారు. గోదావరి నది ద్వారా అంతర్గత జల రవాణా మార్గాలతో మహారాష్ట్ర, కర్ణాటక కూడా ఏపీలోని కొన్ని పోర్టుల ద్వారా సరకు రవాణా చేయాలని భావిస్తున్నట్టు సీఎం స్పష్టం చేశారు. ఇవన్నీ ఏపీకి ఉన్న సానుకూలతలని తెలిపారు.

## ప్రతీ పోర్టుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్

పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైలు మార్గాలను అనుసంధానించి ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ వ్యవస్థను రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వీటితో పాటు అంతర్గత జలరవాణా మార్గాలను కూడా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. గోదావరి, కృష్ణా నదుల ప్రవాహ మార్గాల్లో దాదాపు 1500 కిలోమీటర్ల మేర జల రవాణా మార్గాలను వినియోగించుకునేందుకు అవకాశం ఉందన్నారు. కాకినాడ-చెన్నైల మధ్య పురాతనమైన బకింగ్ హామ్ కెనాల్ రవాణా మార్గాన్ని పునరుద్ధరిస్తామని సీఎం తెలిపారు. ఈ రవాణా మార్గాలను అనుసంధానించటం ద్వారా అతి తక్కువ రవాణా వ్యయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆపరేషనల్‌గా ఉన్న పోర్టులు, కొత్తగా అందుబాటులోకి రానున్న పోర్టులతో రహదారులు, రైలు మార్గాలు, అంతర్గత జలరవాణా, ఎయిర్ కార్గో మార్గాలను అనుసంధానించేలా ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని సీఎం వెల్లడించారు. రవాణా పరమైన అంశాలను నిర్వహించేందుకు వీలుగా ఏపీలో త్వరలోనే లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తక్కువ వ్యయంతోనే రైలు, రోడ్డు మార్గాలను పోర్టులకు అనుసంధానించే అవకాశం ఉందని తెలిపారు.

## పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థ

పోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు టౌన్ షిప్‌లను కూడా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం వివరించారు. మూలపేట, మచిలీపట్నం, కాకినాడ, రామాయపట్నం ఇలా వివిధ పోర్టుల వద్ద పరిశ్రమల ఏర్పాటు, టౌన్ షిప్‌ల కోసం 10 వేల ఎకరాల భూమి కూడా అందుబాటులో ఉందన్నారు. ఆర్థిక వ్యవస్థతో పాటు ఈ రంగాల్లో నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యేలా లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీలు కూడా త్వరలో ఏర్పాటు అవుతాయని సీఎం తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతి సహా రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ఎయిర్ కార్గో రవాణాకు కూడా అనువుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. మొత్తంగా జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం 3 శాతానికి పెంచుకునేందుకు అవకాశం ఉందన్నారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్లు, మరమ్మత్తులు, కంటైనర్లు, షిప్ రీసైక్లింగ్ లాంటి పరిశ్రమల ఏర్పాటుకు అవకాశముందని సీఎం స్పష్టం చేశారు. మారిటైమ్ లాజిస్టిక్స్ కు సంబంధించి 15-20 మంది పారిశ్రామిక వేత్తలతో కూడిన సలహా బోర్డును కూడా ఏర్పాటు చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. అంతకు ముందు మారిటైమ్ రంగంలోని ఆరు స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్‌ను సీఎం ఆవిష్కరించారు. మంత్రులు బీసీ జనా ర్ధన్ రెడ్డి, డీబీవీ స్వామి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఆ సంస్థ అధికారులు, జీఎఫ్ఎస్టీ వైస్ చైర్మన్ ఎస్.పి.టక్కర్ హాజరయ్యారు.

# సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్

7వ తరువాయి ..

చేరుకున్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు ఆయన కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. 30 సంవత్సరాలు క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజు అని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శుభాకాంక్షలు తెలిపారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ కేంద్రం మంగళవారం ప్రయాణించింది. ఒరిస్సా పరిసర ప్రాంతాల్లో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో బలమైన ఋతుపవనాల ద్రోని కొనసాగుతున్నట్లు తెలిపారు. దీంతో ఏపీ మొత్తం ఎల్లో ఎలాట్ ప్రకటించారు. అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి

## ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ.వై.ఎఫ్, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు ఆధ్వర్యంలో జల దీక్ష -విశాఖ ఉక్కుకి సొంతగనుల కేటాయించాలి -తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి




విశాఖపట్నం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

విద్యార్థి, యువజన ,మహిళ సంఘాల ఆధ్వర్యంలో విశాఖ రామకృష్ణ బీచ్ వద్ద జల దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత విద్యార్థి సమాఖ్య(ఏ.ఐ.ఎస్.ఎఫ్) జిల్లా కార్యదర్శి ఉల్లం.నాగరాజు, అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి కెంగువ. అచ్యుతరావు ,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు వనజాక్షి మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగంతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం చేయడానికి ఖండించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని హామీ ఇచ్చి ఈరోజు రాష్ట్ర ప్రజలను మోసం చేసింది. ఓ పక్క కేంద్ర మంత్రులు పార్లమెంట్లో స్టీల్ ప్లాంట్ ను ప్రవేట్ చేస్తామని చెప్పడం అందులో భాగంగానే 34 ఫర్నిస్ బ్లాక్ లను ప్రైవేట్ చెయ్యడం అలాగే 5000 మంది కార్మికులను తొలగించిందని వారు అన్నారు.కానీ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే అల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతుంది అని ఇప్పటికీ ప్రజలకు బూటకపు మాటలు చెప్పడాన్ని వారు తీవ్రంగా ఖండించాలి. నష్టాల్లో ఉన్నాయి అని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ వాళ్లకు అప్పజెప్పడం ప్రైవేట్ వాళ్ళు నష్టాల్లో ఉంటే వాళ్లకు రాయితీలు ఇవ్వడం దేనికి నిదర్శనమని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు వై రాంబాబు, ఉపాధ్యక్షులు మధు, ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు జే అభిషేక్, సహాయ కార్యదర్శి హేమానంద్,ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఉపాధ్యక్షురాలు దేవుడమ్మ, విద్యార్థి యువజన మహిళా సంఘాల నాయకులు గ్రేస్ ప్రకాష్,అశోక్, రాధ, పుష్ప, ఆదర్శ్, పాల్గొన్నారు.

# పూర్తి హక్కుల పట్టాలతో పేదలకు ఆసరా

గోపాలపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములలో నివాసముంటున్న పేదలకు పూర్తి హక్కులతో కూడిన రిజిస్ట్రేషన్ పత్రాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పి గణబాబు అన్నారు. గోపాలపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం చేపట్టిన కార్యక్రమంలో స్థానిక ఇందిరా నగర్‌కు చెందిన 15 మందికి కన్వీనియన్స్ డీడ్‌తో కూడుకున్నటువంటి పట్టాలను గణబాబు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విశా ఖపట్నం పరిధిలోని సుమారు 16,000 మంది పేదలకు జీవో నెంబర్ 296 కింద పట్టాలు మంజూరు చేసామని తెలిపారు. అయితే ఆమెకు వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పేదలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జీవో నెంబర్ 30 పేరిట ప్రత్యేక ఆర్డర్ను తీసుకువచ్చి ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలకు శాశ్వత హక్కులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కేవలం రూ.500లు యూజర్ చార్జెస్ పది రూపాయలు స్టాంప్ పేపర్‌కి మాత్రమే లబ్ధిదారులు వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. ఎమ్మార్వో రమేష్, డిఐజి సబ్ రిజిస్టర్స్ బాలకృష్ణ, సబ్ రిజిస్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


# వార్త CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I, MUKKALA ESWARA SAI RAVI KUMAR S/O MUKKALA SURYANARAYANA previously called MUKKAMALA ESWARA SAI RAVI KUMAR R/O 1-6-16/1, RAMALAYAM STREET, AKKIREDDYPALEM, VIZAG, now changed my name from MUKKAMALA ESWARA SAI RAVI KUMAR to MUKKALA ESWARA SAI RAVI KUMAR. Henceforth I will be called as **MUKKALA ESWARA SAI RAVI KUMAR** for all purposes.
(Ro.21101)

★ I, MUKKALA SWATHI W/O MUKKALA ESWARA SAI RAVI KUMAR previously called MUKKAMALA SWATHI R/O 1-6-16/1, RAMALAYAM STREET, AKKIREDDYPALEM, VIZAG, now changed my name from MUKKAMALA SWATHI to MUKKALA SWATHI. Henceforth I will be called as **MUKKALA SWATHI** for all purposes.
(Ro.No.21110)

★ I, MUKKALA VENKATARATNAM W/O MUKKALA SURYANARAYANA previously called MUKKAMALA VENKATA RATNA KUMARI R/O 1-6-16/1, RAMALAYAM STREET, AKKIREDDY PALEM, VIZAG, now changed my name from MUKKAMALA VENKATA RATNA KUMARI to MUKKALA VENKATARATNAM. Henceforth I will be called as **MUKKALA VENKATARATNAM** for all purposes.
(Ro.No.21109)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



ఇండియన్ బ్యాంక్ Indian Bank

30-9-3, మొదటి అంతస్తు, శారద వీధి, సెంటర్ పాయింట్ హెూటల్ ఎదురుగా, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530 020

ఉద్దేశపూర్వక నిర్ణయం/ఆమోదాన్ని తెలియజేస్తూ రుణగ్రహీతకు లేఖ విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా వర్గీకరించే డిఫాల్టర్ గుర్తింపు కమిటీ

1.మిస్టర్ సంసారపు నరసింహరాజు (రుణగ్రహీత), డోర్.నెం.-53-19-16/3, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం- 530013 డియర్ సర్,

మిస్టర్ సంసారపు నరసింహరాజు మా విశాఖపట్నం బ్రాంచ్ నుండి క్రెడిట్ సౌకర్యాలను పొందారు. ఖాతా 27.07.2021న ఎన్‌పిఎగా మారింది. 02.09.2025 నాటికి మొత్తం బకాయిలు రూ.8.39 కోట్లు. రుణగ్రహీత చేసిన లోపాల లేదా కమిషన్ చర్యలను, ఖాతాను ఎగవేతకు దారితీసేలా పరిశీలించిన ఆర్బీఐ మార్గదర్శకాలు (ఉద్దేశపూర్వక ఎగవేతదారులు మరియు పెద్ద ఎగవేతదారులకు తగిన గుణపాఠం చెప్పేందుకు) 2024లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం, ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గుర్తింపు కమిటీ (డబ్ల్యుడిఐసి) 09.01.2025న పరిశీలించింది. అక్రమాలు/ఎగవేతలు ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా వర్గీకరించడానికి ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని కమిటీ ప్రాథమికంగా గమనించింది మరియు తదనుగుణంగా రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహరాజును ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా వర్గీకరించడానికి షో కాజ్ నోటీసు (ఎస్‌సిఎన్) జారీ చేయడానికి ఆమోదించింది.

క్రింద ఉన్న మూడు కాలమ్ పట్టికలో పేర్కొన్న విధంగా ఉద్దేశపూర్వక ఎగవేత యొక్క కారణాన్ని సరిగ్గా తెలియజేస్తూ షో కాజ్ నోటీసు (ఎస్‌సిఎన్) రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహరాజుకు పంపబడింది.

వారిని "ఉద్దేశపూర్వక ఎగవేతదారులు"గా ఎందుకు వర్గీకరించకూడదో వివరిస్తూ 04.02.2025న రాసిన లేఖ ద్వారా వారి ఫిర్యాదు/సమర్పణ ఏదైనా ఉంటే సమర్పించడానికి 21 రోజుల సమయం ఇవ్వడం ద్వారా.

**ఎస్‌సిఎన్ జారీ మరియు దాని ప్రతిస్పందన:**

09.01.2025 నాటి డబ్ల్యుడిఐసి ఆదేశాల మేరకు 04.02.2025 నాటి లేఖ ద్వారా పైన పేర్కొన్న రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహ రాజుకు షో కాజ్ నోటీసు (ఎస్‌సిఎన్) జారీ చేయబడింది.

ఎస్‌సిఎన్ అందజేయబడింది. షో కాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా ఎస్‌సిఎన్‌కు వ్యతిరేకంగా రుణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు. ఎస్‌సిఎన్ యొక్క సర్వీసింగ్ ఫలితాన్ని తదుపరి చర్చ కోసం డబ్ల్యుడిఐసికి సమర్పించారు.

**విల్ఫుల్ ఎగవేతదారు ఐడెంటిఫికేషన్ కమిటీ 29.03.2025న సమావేశాన్ని నిర్వహించింది.**

**ఈ క్రింది సభ్యులు ఉన్నారు :**

1.ఎంఎస్. మాయా నాగరాజన్, చీఫ్ జనరల్ మేనేజర్, చైర్‌పర్సన్

2.శ్రీ రామ్ కుమార్ దాస్, జనరల్ మేనేజర్, సభ్యుడు మరియు

3.శ్రీ రాకేష్ సెహగల్, జనరల్ మేనేజర్, సభ్యుడు

విల్ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ 04.02.2025 తేదీ నాటి షో కాజ్ నోటీసు (ఎస్‌సిఎన్)ను బ్రాంచ్ మేనేజర్ విశాఖపట్నం బ్రాంచ్ రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహ రాజుకు జారీ చేసిందని మరియు ట్రాకింగ్ వివరాల నివేదిక ప్రకారం అన్ని నోటీసులు అందజేసినట్లు నమోదు చేసింది.

రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహ రాజు షో కాజ్ నోటీసుకు సమాధానం ఇవ్వలేదు. రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహ రాజు సమాధానం ఇవ్వనందున, వారిని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ప్రకటించకపోవడానికి వారు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి ఆసక్తి చూపడం లేదని ఇది సూచిస్తుంది మరియు ఇది షో కాజ్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలను అంగీకరించడంతో సమానం.

| రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క పేరా 3 (1)(డి) లోని సంబంధిత క్లాజు (ఉద్దేశపూర్వక ఎగవేతదారులు మరియు పెద్ద ఎగవేతదారుల తగిన గుణపాఠం చెప్పేందుకు) | ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి రుణగ్రహీత / ప్రమోటర్(లు) / డైరెక్టర్(లు) / గ్యారెంటర్(లు) చేసిన తప్పిదం లేదా కమిషన్ చర్యలను బహిర్గతం చేసే ఉద్దేశపూర్వక డిఫాల్ట్ యొక్క రుజువు. | రుణగ్రహీత కంపెనీ, దాని ప్రమోటర్(లు) /డైరెక్టర్(లు) మరియు గ్యారంటర్(లు) సమర్పించిన వివరాలు | సమర్పణ ఆమోదయోగ్యమైనది / ఆమోదయోగ్యం కానిది కారణాలతో |
| --- | --- | --- | --- |
| 1) నిధుల మళ్లింపు i) రుణం మంజూరు చేయబడిన ఆస్తులు కాకుండా ఇతర ప్రయోజనాల కోసం / కార్యకలాపాల కోసం లేదా ఆస్తుల సృష్టి కోసం అరువుగా తీసుకున్న నిధులను ఉపయోగించడం | మెస్సర్స్ ఎంఎం రెడ్డి అండ్ కో నిర్వహించిన 27.03.2023 (ఎఫ్‌వై 2010-2011 నుండి 17-07-2022 వరకు) ఫోరెన్సిక్ ఆడిట్ నివేదిక ప్రకారం, కోవిడ్ ఎమర్జెన్సీ రూ.22.51 లక్షల రుణాన్ని, అసురక్షిత రుణంలో కొంత భాగాన్ని రూ.29 లక్షల వరకు క్లియర్ చేయడానికి నిధుల వైవిధ్యీకరణగా పరిగణిస్తారు.<br>విషయం / ముగింపు సమతుల్యత (2019-20) / ముగింపు సమతుల్యత (2018-19) / పెరుగుదల(+)/ తగ్గింపు (-)<br>అసురక్షిత రుణం / 19,00,000 / 48,00,000 / (-) 29,00,000<br>పైన పేర్కొన్న పట్టిక నుండి బ్యాంకు రుణాలు మంజూరు చేయబడిన నిబంధనలకు వ్యతిరేకంగా మరియు ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా అసురక్షిత రుణాలను తిరిగి చెల్లించడానికి ఉపయోగించ బడ్డాయని స్పష్టంగా తెలుస్తుంది. ఖాతాలో ఎటువంటి వివరణ లేకుండా పెద్ద విలువ కలిగిన డెబిట్ లావాదేవీలు జరిగాయి, ఇది నిధుల మళ్లింపుకు స్పష్టమైన కేసు. కొన్ని లావాదేవీలు కింద ఉన్నాయి<br>16.11.2019 రూ. 50.00 లక్షలు<br>15.05.2020 రూ. 75.00 లక్షలు<br>04.06.2020 రూ. 52.00 లక్షలు<br>30.07.2020 రూ. 60.00 లక్షలు<br>27.07.2021 రూ. 56.47 లక్షలు<br>27.07.2021 రూ. 99.25 లక్షలు | రుణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు. | రుణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో, అది షో కాజ్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలను అంగీకరించడంతో సమానం. |
| i) అనుబంధ సంస్థలు / గ్రూప్ కంపెనీలు లేదా ఇతర కార్పొరేట్‌లకు ఏ పద్ధతుల ద్వారానైనా నిధులను బదిలీ చేయడం | సంబంధిత పార్టీ లావాదేవీలు<br>సంబంధిత పార్టీకి రుణగ్రహీత శ్రీ ఎస్. పోలా రాజుకు కొంత కాలం పాటు చెల్లింపు చేశారని మరియు 31.03.2020 నాటికి రూ.3.94 కోట్లు చెల్లించాల్సి ఉందని ఫోరెన్సిక్ ఆడిటర్ గమనించారు.<br>శ్రీ ఎస్ పి రాజుకు చెల్లించిన రూ.3.94 కోట్లు వివిధ రుణ ఖాతాలలో ఉన్న మొత్తం రుణం కంటే ఎక్కువ, అంటే ఈ రుణాలు వ్యక్తిగత వినియోగం కోసం నిధుల బదిలీకి మాత్రమే ఉపయోగించబడ్డాయని చూపిస్తుంది. | రుణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు. | రుణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో, అది షో కాజ్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలను అంగీకరించడంతో సమానం. |
| నిధులను దుర్వినియోగం చేయడం | వ్యాపారం యొక్క పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఆడిట్ కాలానికి రుణగ్రహీత భారీ మొత్తంలో నగదును ఉపసంహరించు కున్నారని ఫోరెన్సిక్ ఆడిటర్ గమనించారు. ఇది అధిక ఉపసంహరణగా పరిగణించబడుతుంది. అటువంటి అధిక విలువ కలిగిన నగదు లావాదేవీ వివరాలు క్రింద ఉన్నాయి:<br>సి.నెం. / తేదీ / వివరాలు / చెక్ నెం. / డెబిట్ అమౌంట్<br>1 / 20/03/2013 / నగదు ద్వారా చెక్ / 614444 / 15,00,000<br>2 / 06/08/2014 / నగదు ద్వారా చెక్ / 487424 / 16,40,000<br>3 / 14/08/2015 / నగదు ద్వారా చెక్ / 487496 / 17,00,000<br>4 / 14/08/2015 / నగదు ద్వారా చెక్ / 487495 / 22,00,000<br>5 / 12/10/2015 / నగదు ద్వారా చెక్ / 114102 / 16,70,000<br>6 / 28/01/2016 / నగదు ద్వారా చెక్ / 114154 / 15,46,000<br>7 / 10/10/2016 / నగదు ద్వారా చెక్ / 180091 / 15,00,000<br>మొత్తం 1,17,56,000<br>ఇంత పెద్ద మొత్తంలో నగదును ఉపసంహరించుకునే ఈ విధానం, రుణాల మంజూరు నిబంధనలకు కాకుండా ఇతర ప్రయోజనాల కోసం నిధులను ఉపయోగించారని సూచిస్తుంది. నిధుల దుర్వినియోగం అవడానికి ఇది స్పష్టమైన ఉదాహరణ. | రుణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాలేదు. | రుణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం రాకపోవడంతో, అది షో కాజ్ నోటీసులో పేర్కొన్న ఆరోపణలను అంగీకరించడంతో సమానం. |

ఆ తరువాత, తగిన చర్చలు మరియు రికార్డులను పరిశీలించిన తర్వాత, ఉద్దేశపూర్వక డిఫాల్టర్ గుర్తింపు కమిటీ రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహ రాజును ఆర్బీఐ మాస్టర్ సర్క్యులర్ (ఉద్దేశపూర్వక ఎగవేతదారులు మరియు పెద్ద ఎగవేతదారులకు తగిన గుణపాఠం చెప్పేందుకు) 2024 ప్రకారం నిబంధన 1. నిధుల మళ్లింపు మరియు 2. నిధులను సైఫన్ చేయడం ప్రకారం ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ప్రకటించడానికి ఏకగ్రీవంగా ఆమోదించింది. పైన పేర్కొన్న దృష్ట్యా, మీ అందరినీ "ఉద్దేశపూర్వక ఎగవేతదారులు"గా వర్గీకరించడానికి ఆర్బీఐ తీసుకున్న నిర్ణయాన్ని మేము ఇందుమూలంగా మీకు తెలియజేస్తున్నాము. డబ్ల్యుడిఐసి యొక్క ఈ నిర్ణయాన్ని ఆర్బీఐ సర్క్యులర్ కింద ఏర్పాటు చేసిన డబ్ల్యుడిఆర్సి సమీక్షించాలి / ధృవీకరించాలి, ఇందులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు 2 చీఫ్ జనరల్ మేనేజర్ / జనరల్ మేనేజర్ ఉంటారు. డబ్ల్యుడిఆర్సి రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహ రాజుకు వ్యక్తిగత విచారణ అవకాశాన్ని అందిస్తుంది.

ఈ నిర్ణయం వల్ల రుణగ్రహీత శ్రీ సంసారపు నరసింహ రాజు బాధపడితే, ఈ సమాచారం అందిన తేదీ నుండి 15 రోజులలోపు బ్యాంకు యొక్క ఉద్దేశపూర్వక ఎగవేతదారుల సమీక్ష కమిటీ (డబ్ల్యుడిఆర్సి) ముందు వారి ప్రాతినిధ్యాన్ని/ వ్యక్తిగత విచారణ కోసం అభ్యర్థనను లిఖితపూర్వకంగా సమర్పించవచ్చు. నిర్ణీత వ్యవధిలోపు ఎటువంటి ప్రాతినిధ్యాన్ని/ వ్యక్తిగత విచారణ కోసం అభ్యర్థనను అందుకోకపోతే, మీరు వ్యక్తిగత విచారణ అవకాశాన్ని పొందేందుకు ఆసక్తి చూపనందున లేదా మీరు వ్యక్తిగతంగా లేదా వ్రాతపూర్వకంగా చేసిన ప్రాతినిధ్యాన్ని/ సమర్పణతో డబ్ల్యుడిఆర్సి సంతృప్తి చెందకపోతే (సందర్భాన్ని బట్టి), అప్పుడు బ్యాంక్ యొక్క డబ్ల్యుడిఆర్సి మిమ్మల్ని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా వర్గీకరించడానికి సహేతుకమైన ఆదేశాన్ని జారీ చేస్తుంది మరియు డబ్ల్యుడిఆర్సి ద్వారా అటువంటి వర్గీకరణపై, మీ ఫోటో ప్రచురించబడుతుంది మరియు ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా మీ పేరు ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ఆర్బీఐ, సిబిల్ మరియు ఇతర క్రెడిట్ సమాచార కంపెనీలకు నివేదించబడుతుంది మరియు వర్తించే చట్టం ప్రకారం బ్యాంక్ తగిన చట్టపరమైన చర్యను కూడా తీసుకోవచ్చు.

స్థలం : విశాఖపట్నం
తేదీ : తేదీ: 02.09.2025

Sd/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

మాధవధార, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యివెంకటరమణ అన్నారు. 51వ వార్డ్ వైసీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యివెంకటరమణ చేతులు మీదుగా పూలమాలలు వేసి ఘన నివాళులు ఆర్పించారు. రెయ్యివెంకటరమణ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయడం వల్ల ఎంతోమంది పేద విద్యార్థుల,వారి తల్లిదండ్రుల కలలు నిజమయ్యాయని, ఆరోగ్యశ్రీ అనే పథకం పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని తన మనసులో పెట్టుకొని ఎంతోమందికి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన మహానేత రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ రాజన్న పాలన జగనన్న ద్వారా సాధ్యం కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను,బుడుమూరు తిరుమల రావు, పొన్నాడ అప్పారావు మాస్టర్, పైడి ప్రతాప్, మెట్ట దమయంతి, పప్పల లక్ష్మణ్,కొత్తపల్లి రాణి, సారికి నూక రాజు, కింతాడ వరహాల రాజు, సనపల కొండల రావు, లక్ష్మీ, ఆర్ అప్పారావు, ఆర్.వెంకటరమణ, యూ.అప్పలరాజు, ఆర్.పైడి రాజు,జి పైడి రాజు, ఆర్ గణేష్, ఆర్ సాయి కుమార్, యూ భాస్కర్, దుర్గమ్మ, గౌరి, పాల్గొన్నారు.

## 7న మన్యుసూక్త హెూమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



స్థానిక మెయిన్ రోడ్‌లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో భాద్రపదపౌర్ణమినాడు ఉదయం 9గంటలకు మన్యుసూక్త హెూమం జరుగును కార్య నిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు తెలిపారు. రుసుము 516 ప్రతి నెల పౌర్ణమి తిది నాడు మన్యుసుక్త హెూమం జరుగును. సదరు హెూమం ఫలితం.. నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ మరియు కార్యసిద్ధి కలుగును.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వై.యస్.ఆర్ వర్ధంతి కార్యక్రమం

### వై.యస్.ఆర్ విగ్రహానికి ఘననివాళు లర్పించిన కె.కె రాజు

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి మహానేత స్వర్గీయ డా. వై.యస్ రాజశేఖరరెడ్డి 16వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఆయనకు ఘన నివాళులర్పించారు. పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడు వైఎస్సార్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు జీవీఎంసీ 55వ వార్డు పరిధి ధర్మానగర్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నిర్వహించిన వైయస్సార్ 16వర్ధంతి కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని వై.యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంక్షేమానికి పర్యాయపదం వైఎస్సార్ అని ఆయన అమలు చేసిన పథకాలను పొందిన లబ్ధిదారులు నేటికీ ఆయన పేరును స్మరించు కుంటున్నారని గుర్తు చేసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి రాజన్న ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు. వైసిపి క్యాడర్ నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని కెకె రాజు విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 55వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ, 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు,కో–ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్ పామోటి బాబ్జి,వార్డు అధ్యక్షులు దుప్పలపూడిశ్రీనివాసరావు, సుకుమార్, సీనియర్ నాయకులు పేడాడ రమణికుమారి, బొగ్గు శ్రీను,సప్పంగి శ్రీను,అంబటి శైలేష్, యం.సునీల్, శ్రీదేవి వర్మ, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, వై.సిందార్థ, గంగా మహేష్,సొండి సురేష్,బద్రి, యడ్ల శ్రీనివాసరెడ్డి, లక్ష్మీ,కరుణ,జామి దాసు,పోలారావు, శ్రీకాంత్ రెడ్డి,నాగలక్ష్మీ,సంతోష్,జె.శ్రీనివాసరెడ్డి,గౌస్, పోతిన హరి, నూకరాజు, జక్కపూడి సత్యనారాయణ,పద్మశేఖర్, రాఘవులు, గోపి,బాధ శ్రీను, లక్ష్మణ్, యన్.ఈశ్వరవు, ముప్పల సంతోష్, బొట్ట రాజు,సాయి.బోలోక, రాంబాబు, అశోక్, సురేష్, రమేష్, సౌజన్య, దివాకర్ రెడ్డి,యన్.వి రమణ,బుల్లిబాబు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవ చేయడమే లక్ష్యం

### యూ.సి.ఐ.ఎం వ్యవస్థాపకులు, నేతన్న సంఘాల అధ్యక్షులు బిషప్ డా.కె.ఆర్.సింగ్

మధురవాడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



సమాజంలో ఆదరణకు దూరమైన వితంతువులు, వృద్ధులు, అనాధ పిల్లలు చూపు లేని వారికి సేవ చేయడమే లక్ష్యమని యూ.సి.ఐ.ఎం వ్యవస్థాపకులు, నేతన్న సంఘాల అధ్యక్షులు బిషప్ డా.కె.ఆర్.సింగ్ తెలిపారు. మంగళవారం డా.కె.ఆర్.సింగ్ 70 వసంతాల పుట్టినరోజు వేడుకలను వృద్ధుల వితంతువులు అనాధ పిల్లల మధ్య నగరంలోని నేతన్న సంఘం చర్చిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ సేవ జీవితంలో విద్య, వైద్య పరమైన సేవలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. అలాగే సొంత నిధులతో వృద్ధులను, అందులను, అనాధ పిల్లలను పోషిస్తున్నానని తెలిపారు. కొండ జాతి వారి మధ్య దే స్కూల్, ఒరిస్సా లోని బొండా జాతి వారికి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా మహిళలకు కుట్టు మెషిన్ ట్రైనింగ్ సెంటర్లు నడిపిస్తున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా ఎయిడ్స్ రోగులకు, కుష్టి రోగులకు ఆర్థిక సహాయం అందిస్తున్నానని తెలిపారు. అలాగే ఎన్నో కుటుంబాలకు, సంఘాలకు దైవ సేవకులతో సహాయం చేస్తున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి.డి.ఓ. కార్యాలయ ప్రాంగణంలో ప్రజోపయోగ నిర్మాణం

### అందరి అభిప్రాయాల తీసుకుని తుది నిర్ణయం : భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



భీమిలి ఎం.పి.డి.ఓ. కార్యాలయంలోని ఖాళీ స్థలంలో ప్రజలందరికీ ఉపయోగపడే నిర్మాణాన్ని చేపడతామని, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఎం.పి.డి.ఓ. కార్యాలయం ఆవరణను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రజోపయోగార్థం స్థలాన్ని ఏ విధంగా వాడితే మంచిదని ప్రాథమికంగా అడిగి తెలుసుకున్నారు. ఎం.పి.డి.ఓ. కార్యాలయ ప్రాంగణం మొత్తం 3.75 ఎకరాలు కాగా ఎకరంన్నర స్థలంలో కార్యాలయ భవనం, సమావేశ మందిరం, బుద్ధ విగ్రహం తదితరాలు నిర్మించారు. గతంలో ఎం.పి.డి.ఓ. కార్యాలయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించినప్పుడు ఎలాంటి ప్రయోజనం లేని పురాతన భవనాలతో ప్రాంగణంలో నిండి ఉండడాన్ని గమనించారు. వీటి వల్ల తరచూ పాములు, విష కీటకాలు తిరుగుతుండడంతో ఉద్యోగులు ఇబ్బంది పడేవారు. విషయం తెలుసుకుని ప్రాంగణంలో పురాతన భవనాలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణలో పోయే స్థలాన్ని తీసేసి, రెండు ఎకరాలకు పైగా మిగిలే ఖాళీ స్థలంలో ఆదాయ వచ్చే షాపింగ్ కాంప్లెక్స్.. ఆడిటోరియం.. ఫంక్షన్ హాల్.. వంటి నిర్మాణావకాశాలను పరిశీలించాలని గంటా సూచించారు. తొందర్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎం.పి.డి.ఓ. నరసింహారావు, డిప్యూటీ ఎం.పి.డి.ఓ. గణేష్ నాయుడు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, డి.ఎ.ఎన్.రాజు, సరగడ అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, తాట్రాజు అప్పారావు, గుద్దేల ఎల్లయ్య, బోని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతిలో దివ్యాంగులకు అన్నదానం

### 41వ వార్డు కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మరణీయుడని 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్ఆర్సిపి వార్డు అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ అన్నారు. 41వ వార్డు పార్టీ కార్యాలయంలో వైయస్సార్ 16వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆయన చేసిన సేవలు సంక్షేమాన్ని కొనియాడారు. అనంతరం బీచ్ రోడ్డు సాగర్ నగర్ వద్ద ఉన్న లెబన్సీ మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి మించిన సంక్షేమాన్ని అభివృద్ధిని అందజేసి వైయస్సార్ ఆశయాలు కొనసాగిస్తున్నాయన్నారు. జగనన్న జనరంజక పాలన మళ్లీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేసిన వైయస్సార్ వర్ధంతినాడు ఇటువంటి సేవా కార్యక్రమాలు చెయ్యడమే ఆయనకిచ్చిన నిజమైన నివాళి అని అన్నారు. పేదల పెన్నిధి వాసుపల్లి గణేష్ కుమార్ సారథ్యంలో దక్షిణ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 41 వ వార్డు సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మరపులేని జ్ఞాపకం డా.వైఎస్ఆర్

గాజువాక, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో దివంగత మహానేత డా.వై.యస్.ఆర్ 16వ వర్ధంతి వేడుకలు, పార్టీ నాయకులు, అభిమానుల మధ్య 87వ వార్డు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఇల్లపు రాము ఆర్థిక సహాయంతో, ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో మంగళవారం వడ్లపూడి ప్రాథమిక హాస్పిటల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య యువజన విభాగ అధ్యక్షుడు ఉరుకూటి రామచంద్ర రావు (చందు) పాల్గొని డా.వై. యస్ ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ చేయాలని కోరారు. అనంతరం జరిగిన సేవా కార్యక్రమంలో వడ్లపూడి ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు, వృద్దులకు పండ్లు, బ్రెడ్, పేద మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో 87వ వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత గాజువాక యూనిట్ అధ్యక్షుడుగా బలివాడ సత్యారావు

గాజువాక, సెప్టెంబర్ 02,ప్రభాతవార్త



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గాజువాక యూనిట్ కు అధ్యక్షులుగా బలివాడ సత్యారావు నియమతుల య్యారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆధ్వర్యంలో నాలుగవ సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా గాజువాక వర్శిని కళ్యాణ మండపంలో సోమవారం సంస్థ వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి సమక్షంలో నూతన కమిటీలు ఎన్ను కోవటం జరిగింది. మానవత గాజువాక యూనిట్ అధ్యక్షుడు బలివాడ సత్యారావు ఉపాధ్యక్షులు కె.రమాదేవి కార్యదర్శి గుండ్రేటి లక్ష్మణ్ సభ్యులుగా వి.రోహిణి ఏ.బుచ్చిరాజు కె.ఈశ్వరావు ముద్రగడ శ్వేత ఆర్.నాగరాజు గార్లను ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యన్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మానవత విలువలు కాపాడటమే మానవతా ధ్యేయంగా ఈ సంస్థ సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఎన్నో అనాధ శవాలను కూడ దహన సంస్కారాలు స్వయంగా చేయించి అభాగ్యులకు ఆసరాగా స్వచ్ఛంద సంస్థ నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో కేన్సర్ పేషేంటు కె.రామకృష్ణకు 5000, పేద విద్యార్థిని శివపార్వతికి 5000 వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవత విస్తరణ అభివృద్ధి కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

గాజువాక,సెప్టెంబర్ 02,ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు వాడ వాడల ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 76వ వార్డు వైసిపి అధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో నడుపూరు గ్రామంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శంకర్ నారాయణ పాల్గొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వార్డ్ అధ్యక్షులు శంకర్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ నగర్‌లో ఘనంగా అన్నసమారాధన

గాజువాక,సెప్టెంబర్02,ప్రభాతవార్త



జీవీఎంసీ 72వ వార్డు పాతకర్నవానిపాలెం దరి శ్రీకృష్ణ దేవరాయ నగర్‌లో వినాయక మండపం వద్ద కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలనీ కమిటీ సభ్యులు ప్రతి ఏటా వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ భక్తులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందిస్తారని అన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంబాబు, సలాది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో కోలాహలంగా డిప్యూటీ సిఎం పవనకళ్యాణ్ జన్మదిన వేడుకలు

పద్మనాభం,సెప్టెంబరు 2, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఉన్న కుంతీమాధవ స్వామి కళ్యాణ మండపంలో ఎఎంసి చైర్మెన్ కురిమిన రామస్వామినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర డిప్యూటీ సి.ఎం.కె. పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, కార్యకర్తలు కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు ముప్పై ఐదు మంది జనసైనికులు రక్తదానం చేసినట్లు రామస్వామినాయుడు అన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పది కేజీల కేకను భీమిలి నియోజకవర్గ జనసేన ఇనచార్జి పి సందీప్ కటచేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జనసేన పార్టీ బలోపేతానికి కష్టపడాలని ఆయన పిలునిచ్చారు. ముందుగా ఆలయంలో పవనకళ్యాణ్ పేరుమీద అర్చనలు, పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పుప్పాల అప్పలరాజు,ఎ ఎం సి డైరెక్టర్ రమణ, కార్యదర్శి ఈశ్వర్,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం స్వర్గీయ డా. వైఎస్సార్ సేవలు మరువలేనివి

గాజువాక,సెప్టెంబర్02,ప్రభాతవార్త



జీవీఎంసీ 75వ వార్డ్ పెదగంట్యాడ జంక్షన్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 75వ వార్డు అధ్యక్షులు గొందేసి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో స్వర్గీయ కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి విచ్చేసి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నాగిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్ర సిఎంగా అనేక సేవలు అందించారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అమ్మ ఒడి, ఉచిత విద్య, ఉచిత ఆరోగ్యం, రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదవాడు కార్పొరేటర్ హాస్పటల్లో వైద్య సేవలు ఉచితంగా కల్పించిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. మారిటి పూడి పరదేశి, 64వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మాల శ్రీనివాస్ రెడ్డి,పిట్టా రెడ్డి, ములకలపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

సింహాచలం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమయ్యాయి. ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీ వేంద్ర త్రినాధ రావు పర్యవేక్షణలో, దేవస్థానం సంప్రదాయాలకు అనుగుణంగా ఈ ఉత్సవాలను నిర్వహించారు. మంగళ వారం, ఆలయంలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా, వేద మంత్రాల నడుమ, నాదస్వరాల ఘోషతో పవిత్ర ప్రతిష్ట, ఆవాహన కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ యాగకార్యక్రమాలను ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్, ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్యులు, అర్చకులు, మరియు వేద పండితులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం "శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారి నినాదాలతో ప్రతిధ్వనించింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ వేంద్ర త్రినాధరావు దంపతులు కూడా ఈ పవిత్రకార్యక్రమంలో పాల్గొని, స్వామివారి కృపను పొందారు. ఈ ఉత్సవాలు రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతాయి, భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అధికారులు కోరారు. పవిత్రోత్సవాల లక్ష్యం, ఆలయంలో జరిగే నిత్యపూజలు మరియు ఉత్సవాలలో తెలియకుండా జరిగిన దోషాలను పరిహరించడం, తద్వారా దేవస్థానం యొక్క పవిత్రతను పునరుద్ధరించడం. ఈ ఉత్సవాలు ఆలయ సంస్కృతి మరియు సంప్రదాయాలను మరింతగా ప్రతిబింబిస్తాయి. ఈ వైదిక కార్యక్రమాలు దేవస్థానానికి, భక్తులకు శుభం చేకూరుస్తాయని ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి పి రాజగోపాల్ తెలిపారు.

## జనసేన ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్య శిబిరం

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెూమియోపతిక్ ఫిజియన్స్ – విశాఖ జిల్లా శాఖ నందలి హెూమియో వైద్యులు మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని సీతంపేట పార్టీ ఆఫీసు నందు ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు, విశాఖ దక్షిణ శాసనసభ సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ హెూమియో శిబిరాన్ని ప్రారంభించి, మొదటగా రోగికి హెూమియో మందు పంపిణీ చేసి, సేవలందించే వైద్యులను అభినందించారు. వీలైతే జనసేన తరుపున మరో మెగా హెూమియో శిబిరాన్ని నిర్వహించాలని వంశీకృష్ణ, పార్టీ లీడర్ బొలిశెట్టి సత్యనారాయణ వైద్యులను కోరారు. తర్వాత శిబిరంలో ఐ.ఐ.హెచ్.పి – విశాఖకు చెందిన ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ జి.రాజేంద్ర ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు డా.పి.రాఘవేంద్ర రావు, డాక్టర్.కె.రమేష్, డాక్టర్ వాకా సునీత, డాక్టర్ యస్.ఆనందరావులు సుమారు 60 మంది రోగులకు పరీక్షలు జరిపి, ఉచితంగా ఒక నెలకు సరిపడా హెూమియో మందులు పంపిణీ చేశారని శిబిరాన్ని నిర్వహించిన కార్యనిర్వహక కార్యదర్శి వాకా సునీత తెలిపారు.

## పద్మనాభం మండలంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

పద్మనాభం,ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో ఎంపీపీ కె రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం వై ఎస్ ఆర్ 16 వ వర్ధంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మనాభం పార్టీ కార్యాలయం వద్ద ఉన్న వై ఎస్ ఆర్ విగ్రహానికి రాంబు, జెడ్పిటీసీ గిరిబాబు, నాయకులు ఈశ్వరరావు,పద్దు, అప్పలరాజు, నారాయణరావు, కోన రమణ,సర్పంచ్ మురలీరాజు, మద్దిగ్రామం, అనంతవరం జంక్షనులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు సత్యనారాయణ,కె.నారాయణరావు, ఎర్రినాయుడు,ప్రకాష్, ప్రభాకర్, కె.సత్యనారాయణ, బుచ్చిబాబు, రామకృష్ణ, శివ, పి గోవింద్,పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అయితే గ్రామాలలో వైసీపీ బలోపేతానికి కష్టపడాలన్నారు. ఈనెల ఐదువ తేదీన ప్రతి గ్రామంలో భీమిలి ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలని రాంబాబు నాయకులకు సూచించారు.

## రామకృష్ణాపురంలో వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ

ఆరిలోవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా స్థానిక 13వ వార్డు రామకృష్ణపురంలో వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కె.కె రాజు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదగా విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం వైఎస్ఆర్ 16 వ వర్ధంతి కార్యక్రమం స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ.. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పేదప్రజలకు చేసిన సేవలు మరువలేనివి,అందులో ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లక్షలాది మంది నిరుపేదల ప్రాణాలను కాపాడటం జరిగిందని, ఫీజు రియంబర్స్మెంట్ ద్వార ఎంతోమంది పేద విద్యార్థులు గొప్ప గొప్ప చదువులు చదివించడం జరిగినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి విక్టర్, అల్లంపల్లి రాజబాబు, బోణీ శివరామకృష్ణ, తూర్పు మహిళా అధ్యక్షురాలు కె. శిరీష, వంకర బాబురావు, కాకర గోవింద్, వానపల్లి ఈశ్వరరావు, బేతా దుర్గారావు, సత్యాల సాగరిక, బేగం, ప్రసంగి వాసు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

ఆరిలోవ, సెప్టెంబరు 2, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు ఆదర్శ నగర్, బూత్ నెంబర్ 73లో గడప గడపకు 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం మహిళలకు మోసం చేస్తుందని, జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న 5 ఏళ్లు కూడా మహిళలకు ప్రతీ ఒక్కరికి అనేక పథకాలు రూపొందించి మహిళల ఆత్మగౌరవంతో జీవించే విధంగా పాలన సాగించారని తెలపారు. ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షుడు వైదానారాయణ రావు, వార్డు ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు, యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి, మహానేత, స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉదయం 09:00 గంటలకు దువ్వాడ ఫ్లైఓవర్ దగ్గర వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం జరిగినది. రాజశేఖర్ రెడ్డి విగ్రహమునకు పూలమాల అలంకరించి, హాస్పటల్‌లో ఉన్న వృద్ధులకు, మహిళలకు ఆపిల్ పండ్లు పంచడం జరిగినది. వార్డు అధ్యక్షులు మాట్లాడుతూ వైయస్సార్ పాలన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక స్వర్ణ యుగం, వారు ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం అని తెలియజేశారు. భూపతి రాజు శ్రీనివాసరాజు, డాక్టర్ ప్రకాష్ రత్నం, చిట్టి దేవుడు, శ్రీనివాస్ పట్నాయక్, నిర్మల, బాలకృష్ణ, సాయి,జనార్ధన్, రాజు, రెడ్డి, ప్రసాద్, మోహన్, ఆదిత్య, సరోజినీ, నాగరాజు, నజీర్, కాసిం, దేవా, పందు,నరేంద్ర, రామ నాయుడు, రామకృష్ణ , అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ ఇండియా ఆధ్వర్యంలో మెగా ఐ క్యాంప్

విశాఖపట్నం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా బ్యానర్ వైజాగ్ నైట్స్ రౌండ్ టేబుల్ 225, వైజాగ్ నైట్స్ లేడీస్ సర్కిల్ 189 సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఒక ప్రయివేటు స్కూల్ ఆవరణలో మంగళవారం మెగా ఐ క్యాంప్‌ను నిర్వహించాయి. బెంగళూరు నుండి వచ్చిన కంటి స్పెషలిస్ట్ డాక్టర్లచే 4 నుండి 10 తరగతుల చదువుతున్న విద్యార్థులకు కంటి పరీక్షించింది. "విద్య ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. "స్వేచ్ఛ" అనే ఆర్టీఐ నినాదానికి అనుగుణంగా సమగ్ర విద్యార్థుల శ్రేయస్సును ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ శిబిరం నిర్వహించమన్నారు. 507 మంది విద్యార్థులు 48 మంది స్కూల్ సిబ్బందితో కలిపి 555మందికి స్క్రీనింగ్ నిర్వహించమన్నారు. అవసరం ఉన్నవారికి కళ్ళద్దాలు పంపిణీ చేపట్టారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళి

సింహాచలం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కోట్లాది గుండె చప్పుడు అని 98 వార్డ్ అధ్యక్షుడు తులసి ఈశ్వరరావు అన్నారు. సింహాచలం తొలి పావంచ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పులిహార పంపిణీ చేశారు. కోపరేటివ్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి, లంక సత్తిబాబు, కర్రి సత్తిబాబు, ఎన్.అప్పారావు, బోర ప్రసాద్ రెడ్డి, పీతల అప్పలరాజు, పీతల విష్ణు, సిడగం తాతబాబు, తదితరులు పాల్గొన్నారు.

## దివంగతనేత వైఎస్సార్‌కి ఘననివాళి

9వ పేజీ తరువాయి ..

వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ..పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడు వైఎస్సార్ అని అన్నారు. సంక్షేమానికి పర్యాయపదం వైఎస్సార్ అని ఆయన అమలు చేసిన పథకాలను పొందిన లబ్ధిదారులు నేటికీ ఆయన పేరును స్మరించుకుంటున్నారని గుర్తు చేసుకున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి రాజన్న ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు.వైసిపి క్యాడర్ నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , మాజీ మంత్రి పసుపులేటి బాల రాజు, మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ,తైనాల విజయ కుమార్ ,తిప్పల గురుమూర్తి రెడ్డి ,రాష్ట్ర,జిల్లా సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు ,మహిళలు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/2/2025 11:33 PM Page 1






# శతశాతం ఉత్తీర్ణత సాధించాలి: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**

ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో గల అన్ని విద్యాసంస్థలు, వసతిగృహాలు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి విద్యాశాఖపై జిల్లా, మండల విద్యాశాఖఅధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్, వసతిగృహ అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల హాజరు, విద్యార్థులు ఆరోగ్యం, మౌళిక సదుపాయాలు, శక్తి క్లబ్ ల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష చేసారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ విద్యాసంవత్సరంలో జిల్లాలోని పాథమిక, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, ఉన్నత విద్యాలయాలు, సాంకేతిక కళాశాలతో సహా అన్ని విద్యా సంస్థలలో శతశాతం ఉత్తర్ణత సాధించాలని అధికారులను ఆదేశించారు. ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకూడదన్నారు. విద్యాసంస్థలలో ప్రతి తరగతికి తల్లిదండ్రులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటుచేయాలని, అందులో విద్యార్థుల గైర్హాజరు వివరాలు, రోజువారీ అసెన్మెంటు,హోంవర్కు వివరాలను పంపించాలన్నారు. మూడు రోజులకు మించి విద్యార్థి హాజరుకాకపోతే వెంటనే తల్లిదండ్రులను సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇంటర్మీడియెట్ స్థాయిలో డ్రాపవుట్ ఎక్కువగా ఉంటుందని, గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలన్నారు.



బాల్యవివాహాలు కారణమైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, బాల కార్మికులుగా మారినా, వలసలు కారణమైనా అంటువంటి విద్యార్థులను వసతిగృహాలలో జాయినుచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు, వెనుకబడిన,గిరిజన,సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## సరస్వతీ పూజలు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**చోడవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



చోడవరం మండలం పి.ఎస్ పేట బ్రాహ్మణ వీధి లో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజైన మంగళవారం పాఠశాల విద్యార్థులచే సరస్వతీ పూజలు చేయించి, పుస్తకాలు పెన్నులు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఆలయ చైర్మన్ పుల్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణం జరిపినట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దీక్షాపరులు, ఉపాధ్యాయులు, విద్యార్థులచే వేద స్మార్తగమ శాస్త్ర సిద్ధాంతం ప్రకారం, లోక రక్షణార్థం, లోక కళ్యాణార్థం జ్ఞాన సరస్వతి, లక్ష్మీ గణపతి హోమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మీ గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుంటూరు సత్యనారాయణ, విద్యార్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**పాయకరావుపేట సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద మంగళ వారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా ముందుగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు,పిఏసిఎస్ చైర్మన్ గెడ్డం కన్నబాబు, ఆ పార్టీ నాయకులు చైతన్య,ఆకాశ్,మండల పార్టీ అధ్యక్షులు ఎగదాసి నానాజీ, నక్కపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్ రావు సహా ఆ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాల నడుమ జనసేన పుట్టినరోజు కేక్ కట్ చేసి అభిమాన నేత పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన పార్టీ శ్రేణులు కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. ఆ తర్వాత అక్కడ నుండి జనసేన పార్టీ సీనియర్ నాయకులు,పిఏసిఎస్ చైర్మన్ గెడ్డం కన్నబాబు, ఆ పార్టీ నాయకులు చైతన్య,ఆకాశ్,మండల పార్టీ అధ్యక్షులు ఎగదాసి నానాజీ, నక్కపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్ రావు, విశాఖ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు,సహా ఆ పార్టీ శ్రేణులంతా కలిసి పట్టణంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు,రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జగన్న దొర,ఆచంటి దొర,విశాఖ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు, కరి బాబూరావు, తుమ్మల శ్యామ్, రత్నాజీ, కట్టా దొర,శ్రీను, శరణు ఆది బాబు,శరసవ వరహాలు (బుజ్జి),వీర మహిళలు పెదిరెడ్డి పద్మ,గీసాల పద్మ, మహాలక్ష్మి,గౌరి, నాగమల్లి సహా అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి వైఎస్ రాజశేఖర్ రెడ్డి..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఆనాటికీ ప్రజల మనిషిగా ప్రతి ఒక్కరు గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి నాయకత్వంలో మండలంలోని ఉపమాక వద్ద డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకాలు ఈనాటికీ మర్చి పోలేకపోతున్నామని ,ప్రతి ఒక్కరు దేవుడుగా వారి గుండెల్లో పదిలం చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు లోడగల చందర్రావు, ఎలమంచిలి తాతబాబు ,మన బాల తాతారావు, కొప్పిశెట్టి వెంకట రమణ, సిద్ధ బత్తుల గురువు, గొర్ల నరసింహమూర్తి, ఎర్రి పిల్లి నగేష్ ,ముసలయ్య, పళ్ళ చిన్నబ్బాయి తోపాటు పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు ఉన్నారు.

## చీడిగుమ్మల పిహెచ్సికి గత ప్రభుత్వంలో భవనం నిర్మాణ అనుమతులు

### - జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు

**గొలుగొండ సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత ప్రభుత్వంలోనే పక్కా భవనం నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని జెడ్ పి టి సి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. సోమవారం స్థానిక పీహెచ్సీకి విచ్చేసిన స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఆసుపత్రి అభివృద్ధికి ఎనిమిది లక్షలు కేటాయించినట్లు ప్రకటించడం అభినందనీయమని అన్నారు. అలాగే గత ప్రభుత్వంలో జరిగిన భూ కేటాయింపు, ఆసుపత్రి నిర్మాణంకు.. అనుగుణంగా 1.5 ఎకరాలు కేటాయించి అప్పటి కలెక్టర్ అనుమతులు కూడా మంజూరు చేశారని తెలిపారు. జీడిగుమ్మల పరిసర ప్రాంత ప్రజలకు మరియుగిరిజన గ్రామవాసులకు వైద్య సేవలను అందుబాటు లోకి తీసుకువచ్చే ప్రయత్నంలో నేను, ప్రభుత్వ ఉన్నతాధికారులకు అనేక ఉత్తర ప్రత్యుత్తరములు జరపడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ హకారంతో చీడిగుమ్మల పిహెచ్సిని మంజూరు చేయించుకొని వైద్య సేవలను కొనసాగిస్తూ ఆనాటి కలెక్టర్ గారు పక్కా ప్రభుత్వ భవన నిర్మాణం కోసం ఎకరా 50 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని ఇచ్చారన్నారు. అప్పటిలో ఆనాటి ప్రభుత్వం రెండు కోట్ల అరవై అరవైఐదులక్షల రూపాయలు నిధులు కూడా మంజూరు చేశారన్నారు. అప్పట్లోనే టెండర్ టెండర్లు కూడా పిలవడం జరిగిందని కాంట్రాక్టర్ ఎవరు టెండర్లకు ముందుకు రాకపోవడం తో నిర్మాణ పనులు ప్రారంభం కాలేదన్నారు. అనతి కాలంలోనే ఎన్నికలు జరగడం, ప్రభుత్వం మారడం జరిగింది. కొత్త ప్రభుత్వాన్ని టెండర్ పిలవాలని కోరినప్పటికీ ఏ విధమైన చర్యలు చేపట్టలేదు అన్నారు. ఈ సోమవారం గౌరవ స్పీకర్ సతీమణి పద్మావతి చీడిగుమ్మల పిహెచ్సిని సందర్శించి ఎనిమిది లక్షల రూపాయలు అభివృద్ధి నిధులు కేటాయించడం సంతోషం అన్నారు.

## ఎరువుల దుకాణాపై విజిలెన్స్ అధికారులు దాడులు

**గొలుగొండ సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మండలంలో పలు ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఏ. ఎల్ పురం లో ఉన్న శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, విష్ణు సాయి ఫెర్టిలైజర్స్, మన గ్రోమోర్ సెంటర్ విజిలెన్స్ అధికారులు బి రవికుమార్, బి అప్పలనాయుడు బృందంగా ఈ దాడులు జరిపారు. దాడుల్లో దుకాణదారుడు దిగుమతి చేసుకున్న ఎరువులు, తగిన వివరాలను పరిశీలించారు. దుకాణాలకు అనుబంధంగా ఉన్న గోదాముల్లో కూడా విస్తృతంగా తనిఖీలు చేసి నిలవలను గుర్తించారు. వీటిపై వివరాలు సేకరించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. విజిలెన్స్ అధికారులు వెంట మండల వ్యవసాయ శాఖ అధికారిని సుధారాణి పాల్గొన్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. అధికారులు ఏ వివరాలను నమోదు చేశారో పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

## వాడవాడలా జననేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**చోడవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధ్యక్షుడు మహానేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమాన లోకం మంగళవారం వాడవాడలా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.ఎస్.ఎన్.రాజు స్థానిక పార్టీ కార్యాలయంలో బర్త్ డే కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంచారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు. పేదలకు మహిళలకు వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి పి. వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ తమ అధినేత ఆశయాలు కొనసాగించేందుకు జన సైన్యం ఎన్నడూ ముందుంటుందని తెలిపారు. సేనాని ఆనతి మేరకు ప్రజాసేవకే అంకితమన్నారు. అనంతరం అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరపరపు రమేష్వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రామ అప్పారావు, చోడవరం పి.ఏ.సి.ఎస్. అధ్యక్షుడు గూనూరు మూలు నాయుడు, కరణం శేఖర్, సియాద్రి జగదీష్, నందవరపు రమాదేవి, బండి గోపి, జనసేన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**చోడవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



దివంగిత ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మంగళవారం చోడవరం కొత్తూరు జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారి శెట్టి విజయ శ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసులమ్మ, వేంపలి ఆనంద్,దన్నిన వెంకటరావు, అనకాపల్లి జిల్లా యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్, చోడవరం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు డి వెంకట్రావు , పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏడువాక సత్యారావు, మాజీ. మార్కెట్ యార్డ్ చైర్మన్ గూనూరు శంకర్రావు , మండల యుత్ ప్రెసిడెంట్ పల్లా ధనాజీ, బొడ్డు శ్రీరామూర్తి,చవితిన బాబురావు, అత్తిలి జగన్,హరిహర మూర్తి, జుంజూరు అప్పారావు, మాజీ శివాలయం చైర్మన్ గూనూరు సత్తిబాబు, ఎంపిటిసి బైన ఈశ్వరరావు,అంబేరపురం ఎస్ గోవింద్, జి చంద్రరావు, ఉప్పల బాబు, గుమ్మడు సాయి, పొట్నూరు శ్రీను, యాదగిరి సాయి, నీవెంత గోవింద్, బొగ్గ చందు, ప్రకాష్, మోళ్ళ సోమనాయుడు, బొగ్గ శ్యామల, ఎంపిటిసి లు అరుణ, రాజు నాయుడు, బాలాజీ,గూనూరు రామచంద్ర నాయుడు, శరగడం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరనీయుడు వైఎస్ఆర్: "కంబాల, వీసం"..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ సారథ్యంలో ముందుగా వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల జోగులు, వీసం రామకృష్ణలు మాట్లాడుతూ సగటు పేదవాడికి ప్రభుత్వ పాలనను చేరువ చేసి, విశేషమైన ప్రభుత్వ పథకాల ద్వారా పేదప్రజల ఇంటిదీపమై వారి హృదయాలలో చిరస్మరనీయుడిగా నిలిచిన జననేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ నేతల జయరత్నకుమారి,మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఐనంపూడి మణిరాజు,జిల్లా మహిళా నాయకురాలు తుమ్మకల్పన,పార్టీ నాయకులు ,సర్పంచ్లు, ఎంపీటీసీలు, గొర్ల గోవిందు, తిరుపతిరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు, భార్గవ్, కొలనాటి పార్వతి,దుర్గాప్రసాద్, బంగార్రాజు, అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణ,ముద్ద శ్రీను ,సురకాసుల గోవిందు, చంటి రాజు ,కరణం ఈశ్వరరావు,అయినంపూడి సురేష్ వర్మ, కొల్నాటి బుజ్జి ఉన్నారు.

## మహానేత డా. వైయస్ఆర్..

**గొలుగొండ సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డా. వై. యస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు మండలంలో పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఏ ఎల్ పురం, చోద్యం, కొత్త మల్లంపేట, గొలుగొండ, జోగుంపేట కూడలి, చీడిగుమ్మల, పాకలపాడు లో డా.వై. యస్ ఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొరుప్రోలు ఫణి శాంతారాం, ఎంపీపీ గజ్జల మణికుమారి, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, జిల్లా వైఎస్ఆర్ ఎస్సీ జిల్లా ఎస్సీ విభాగ మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత, మాజీ పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచులు, ఎంపిటీసీలు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎస్ పేటలో హనుమాన్ మాన్యుసూక్త హోమం, లక్ష గరికె పూజలు

**చోడవరం, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:**



మండలంలోని పి.ఎస్పేట బ్రాహ్మణ వీధిలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏడవ రోజైన మంగళ వారం హనుమాన్ మన్యుసూక్త హోమం, లక్ష గరికె పూజలునిర్వహించినట్లు ఆలయ చైర్మన్ పుట్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణం జరిపినట్లు తెలి పారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దీక్షాపరు లుచే వేద స్మార్త ఆగమ శాస్త్ర రీత్యా లక్ష గరికె పూజలు, హోమాలు నిర్వహిస్తు న్నట్లు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహా చార్యులు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి సేవారత్న అవార్డు గ్రహీత ఎల్లాజీ

**నర్సీపట్నం,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో రాష్ట్రస్థాయి అవార్డులు బహుకరణ జరిగింది అత్యుత్తమ సేవలు అందించిన పలువురికి సేవారత్న అవార్డులను ప్రజాసంకల్ప వేదిక జాతీయ కమిటీ సేవరత్న అవార్డుల ను సామాజిక సేవలు అందించిన వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహామూర్తి. జీవీఎంసీ కమిషనర్ నల్లనయ్య ఉత్తరాంధ్ర అధ్యక్షులు బంగారయ్య రాష్ట్ర నలుమూల నుండి వచ్చిన అధ్యక్షులు ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**





జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పట్టణములో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో విద్యార్థుల మధ్య ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పండ్లు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయురారోగ్యాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే సత్తా గల వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. జన్మదినం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు , రొట్టెలు, రక్తదాన శిబిరాలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు నరేష్, కర్రీ ఝాన్సీ, గుర్రాల శేఖర్, రాజు, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గంధం శివ, ఉదయ్ కుమార్, గోపి, పల్లా సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవ కమిటీ పర్యవేక్షణ

**అనకాపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



సాంప్రదాయ విగ్రహాలు సంప్రదాయ సెట్టింగ్ల ఎంపిక ప్రక్రియ నేటితో పూర్తి అయిందని వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవం కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి తెలిపారు. అనకాపల్లిలో అతిపెద్ద భారీ విగ్రహం అయినటువంటి శ్రీ సంపత్ వినాయక ఉత్సవ కమిటీ వారి ఏర్పాటుచేసిన భారీ విగ్రహాన్ని వినాయక కమిటీ, న్యాయ నిర్ణేతలు పర్యవేక్షణ మంగళవారం జరిగినది. అనంతరం ఆడారి కుమారస్వామి మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాలు హిందూ సంస్కృతి ఉట్టిపడే విధంగా దివ్యమైన తేజస్సుతో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కమిటీలకు పిలుపునిచ్చారు. అనంతరం విగ్రహం యొక్క వివరాలను న్యాయ నిర్ణేతలు తెలుసుకొని విగ్రహాల సెట్టింగ్లు ఎంపిక ప్రక్రియ పూర్తయిందని సెప్టెంబర్ ఆరో తేదీని జరిగే వినాయక ఉత్సవ సామూహిక నిమజ్జనోత్సవం కార్యక్రమం ఆహ్వాన వేదిక పైనుంచి సాయంత్రం 6 గంటలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆ వేదికపై విగ్రహాల ప్రథమ ద్వితీయ తృతీయ మరియు ప్రోత్సాహ బహుమతులు, విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంపత్ వినాయక భారీ విగ్రహ ప్రదాతలు బుద్ధ భూలోక నాయుడు, ఆడారి మూర్తి, కమిటీ నేతలు ఆళ్ల సూర్య రామకృష్ణ, పి సోమశేఖర్ పట్నాయక్ , పలకా రవి, రేబాక మధు, ఆళ్ల ప్రవీణ్, వేగి కార్తీక్, అప్పికొండ వెంకట శ్యామ్, దాడి శ్రీను ,ఉగ్గిన జగదీష్, గుమ్మాల సాయికిరణ్ పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

**ఎలమంచిలి సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్టిసి జంక్షన్ వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎలమంచిలి వైఎస్ఆర్సిపి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, ఎంపీపీ బోదుపు గోవింద్. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలు చేశారని వాటిలో ఆరోగ్యశ్రీ పథకం108 సేవ ఎప్పటికీ ఎప్పటికీ మరువలేవని,రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోద్ధపు ఎర్రయ్య దొర, వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్,,మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు గొర్లె వెంకట్, రాపేటి సంతోష్, దూది నరసింహమూర్తి,దాసరి కుమార్, డాక్టర్ త్రినాథ్, కొట్టారు వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు నెహ్రూ నగర్ ఎస్సీ కాలనీ కొత్తగా నమోదైన డయాలసిస్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దిగు మూర్తి సింహాచలం పదివేల రూపాయల పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన వార్డు ఇంచార్జ్ దాడి రమేష్, కొత్తలంక ప్రసాద్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు బోద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, యూనిట్ ఇంచార్జ్ కొత్తలంక రాజేష్, సేనాపతి రాజు మహేష్, కరెడ్ల మల్లికార్జునరావు, భీముని సత్యనారాయణ, బొద్దపు అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



ఖరీఫ్ లో భాగంగా వరి నాట్లు వేసే రైతులకు కొరుప్రోలు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఎరువులను సంఘ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ చేతుల మీదుగా సోమవారం సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు అండగా కొరుప్రోలు సొసైటీ ఎప్పుడూ ఉంటుందని అన్నారు. గ్రామ రైతుసేవ కేంద్రంలో ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన "యూరియాను " పంపిణీ చేస్తున్నమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్దం, మాజీ ఎంపీపీ వినోద్ రాజు, మాజీ మండల అధ్యక్షులు నల్లపురాజు వెంకటరాజు, మండల కార్యదర్శి నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ పత్తిపాటి సత్యనారాయణ ,పుట్ట సుధాకర్, డైరెక్టర్లు కోన అప్పలరాజు, దుబాసి రాజా,కోర రామారావు లు పాల్గొన్నారు.

## గ్యాస్ షెడ్ నిర్మాణం చేపట్టొద్దు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని కాగిత గ్రామానికి సమీపంలో స్థానిక ఔషధ పరిశ్రమ అవసరాల నిమిత్తం నిర్మిస్తున్న గ్యాస్ షెడ్ ఏర్పాటు ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని ఆ గ్రామ ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు సోమవారం తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి, ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజులకు వేరువేరుగా జనసేన పార్టీ కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు.

Main tab page 62_Main tab page 62.qxd 9/2/2025 11:33 PM Page 1






## ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

**జికెవీధి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో దివంగత మహానేత మాజీ ముఖ్య మంత్రి వర్యులు డా " వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుక కార్యక్రమం జికే వీధి మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల పూలమాలతో నివాళులర్పించి జోహార్ వైయస్సార్ అంటూ మారం ఒకేలా వైయస్సార్ అభిమానులు కార్యకర్తల మధ్య వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహానేత వైయస్సార్ ముఖ్యమంత్రి అయ్యిన తరువాత పేదప్రజలు కోసం ప్రతిష్టాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు."ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్,ఫీజు రియంబర్స్ మెంట్,108, 104,పోడు భూమి పట్టాలు, జలయజ్ఞం,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు వంటివి ఉన్నాయని ఆయన మరణం అనంతరం ఆయన కుమారుడు,వైఎస్ఆర్సిపి అధినేత వైస్ జగన్ మోహన్ రెడ్డి 20192025 లో ముఖ్య మంత్రి గా అధికారం చేపట్టిన తరువాత "నవరత్నాలు" పథకాలు కాకుండా ఎన్నో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతీ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కోసం కృషి చేసి, రాబోయే కాలంలో జగన్ మోహన్ రెడ్డి ని మరల ముఖ్య మంత్రి చేసుకోవడానికి పాటు పడాలని కోరారు.అనంతరం హాస్పిటల్ కి వెళ్లి రోగులకు రొట్టె లు,పండ్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో జి.కే వీ మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ పదవుల్లో ఉన్న నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన గోమంగి మండల సాధన సమితి నాయకులు:

**పాడేరు,సెప్టెంబర్2, ప్రభాతవార్త**



గోమంగి కేంద్రంగా ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ విశాఖపట్నంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కి అలాగే అరకు పార్లమెంటు అధ్యక్షులు,జి సి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కి అరకు నియోజకవర్గ ఇన్చార్జి సియ్యరి దోన్నుదొరకి కలిసిన గోమంగి కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ గత మూడు దశాబ్దాల నుండి గోమంగి మండల కావాలని పోరాడుతూ ఉన్నామని మా పోరాటానికి హేతుబద్ధమైన కారణాలు ఉన్నాయని ముఖ్యంగా పెదబయలు మండలం ఏర్పాటు చేయడం వల్ల ఇంజరి గిన్నెలకోట జామి గూడా గ్రామపంచాయతీల యొక్క ప్రజలు నిత్యవసరాలు తీర్చుకోలేక అనారోగ్యం వస్తే తీవ్ర ఆటంకాలు పడుతూ ఉన్నారని విద్య వైద్యం కొరకు వాగులు వంకలు దాటవలసిన పరిస్థితి నెలకొందని ఇటువంటి దుర్భర పరిస్థితులన్నింటిని నుండి ప్రజలకు విముక్తి కలగాలంటే 17 పంచాయితీలకు కేంద్ర బిందువుగా ఉండే భౌగోళికంగా జిల్లా కేంద్రానికి మెట్టుపక్కల గ్రామపంచాయతీలకు అన్ని విధాల అనుకూలంగా మంచి జరగాలి అంటే గోమంగి ని నూతన మండలం చేయడం ఒకటే పరిష్కారమని మంత్రులకు సాధన సమితి నాయకులు కోరడమైనది. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రులకు సాధన సమితి నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ముందు రోజు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు ఉన్న పలువురు మంత్రులకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహాయకులకు కలిసి వినతులు ఇచ్చి గోమంగి మండల కేంద్రం ఏర్పాటు యొక్క ప్రాధాన్యతను గుర్తి గోమంగి మండల సాధన సమితి వివరించారు.ఈ కార్యక్రమంలో గోమంగి మండల సాధన సమితి ప్రధాన కార్యదర్శి కొమ్ము వృద్ది రాజు,. గౌరవాధ్యక్షులు కూడా బంజు బాబు, జర్సింగి సూర్యనారాయణ, అధికార ప్రతినిధులు కొమ్మూ అనంత పద్మనాభం, ఉపాధ్యక్షులు కూడా రాధాకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అయిన కోర్ర సత్తిబాబు, కొమ్ము బాలరాజు, గంపరాయి ధనుంజయ పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి వైయస్ఆర్ వర్ధంతి కార్యక్రమం

**చింతపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి జననేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్న పడాల్(బాబులు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలు, పేదప్రజల కొరకు ఆయన చేసిన మహత్తర కార్యాలు ఇప్పటికీ కార్యరూపం దాల్చి ఉన్నాయన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనుని మరి ఏ ఇతర పథకాలు అయినా గాని రాజశేఖర్ రెడ్డి ని అనుకరిస్తూ ,అనుసరిస్తూ ప్రవేశ పెడుతున్న పథకాలేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కొరకు రాజశేఖర్ రెడ్డి ఎనలేని సేవలు అందించి ఆంధ్రప్రదేశ్ కు విశిష్ట గౌరవ మర్యాదలు ఆపాదించారన్నారు. ఆయన మరణానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా విడిపోయిందన్నారు. తెలుగు ప్రజల ఔన్నత్యం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాగిన కృష్ణ పడాల్, జిల్లా కార్యదర్శి లక్కీ వెంకటరమణ, ఆదివాసి విభాగ్ కోఆర్డినేటర్ వంతల గోవింద్, మండల అధ్యక్షుడు రామచంద్ర రావు, పెస అధ్యక్షులు రామారావు, యూత్ కాంగ్రెస్ లీడర్ మోహన్, యువ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భధారణ..ప్రసవానంతరం జాగ్రత్తలపై అవగాహన అవసరం

**- ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత**


**చింతపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



గర్భధారణ సమయంలో మహిళలు తీసుకోనే సంరక్షణ ప్రసవానంతరం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారంఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవ్య మహిళా మండలి డైరెక్టర్ సునీత మాట్లాడుతూ గర్భధారణ సమయంలో ప్రతి మహిళ బిడ్డ సంరక్షణ కోసం చూసుకోవాలని అలాగే ప్రసవానంతర తర్వాత ప్రాముఖ్యమైన నియమాలు పాటించాలన్నారు. గర్భం దాల్చిన సమయంలో ప్రతి స్త్రీ నాలుగు సార్లు గర్భధారణ సంరక్షణ తనిఖీలు చేయించుకోవాలన్నారు. ప్రసవానంతరం ఆరు వారాల వరకు ఆరోగ్య పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గర్భధారణ సమయంలో సరైన పోష్టిక ఆహారం తీసుకోవాలని అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో లంబసింగి డాక్టర్ బి. దినేష్ కుమార్, తాజంగి డాక్టర్. జి. భవాని మరియు వాసవ్య మహిళా మండలి కోఆర్డినేటర్ సుదర్శనరావు ఎఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ ఘన నివాళి

**పాడేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట, కొండ మొదలు గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూల దండలు వేసి రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ మాట్లాడుతూ వైఎస్ఆర్ లాంటి మహానుభావుడు మనం ఎప్పటికీ మరవలేమన్నారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం ఎంపీపీ కుం జం మురళి, కందుల బ్రహ్మజీ రావు, గారపాటి మురళీకృష్ణ, మట్ట రాంబాబు, కోమలి ప్రసాదు, బుడ్డిగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతం నుండే ఆర్గానిక్ పంటలు

*- 90 శాతం రాయితీపై రాజ్మా విత్తనాల పంపిణీ*

*- ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి..*

**పాడేరు,సెప్టెంబర్2, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతం నుండే ఆర్గానిక్ పంటలు, 90 శాతం రాయితీపై రాజ్మా విత్తనాల అందజేయడం జరిగితుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం కాఫీ హౌస్ లో 90 శాతం రాయితీపై రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి,సహాయ కలెక్టర్ సాహిత్ తో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పండించిన పంటద్వారా రైతు ఎలా లబ్ది పొందాలి అన్నది ముఖ్యమన్నారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న వారు మంచి ఆరోగ్య వంతులన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుండే ఆర్గానిక్ పంటలు పండించడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలో రైతులు కేవలం 10 శాతం మాత్రమే చెల్లించి విత్తనాలు పొందవచ్చు. జిల్లా వ్యాప్తంగా 4900 క్వింటాళ్ళ రాజ్మా విత్తనాలను వ్యవసాయ అధికారులు పంపిణీ చేయనున్నారు. ఏపీ సీడ్స్ నుంచి రాజ్మా విత్తనాలను రైతులకు అందజేసేందుకు రైతు సేవా కేంద్రాలకు తరలించారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసీ రైతులు ముందస్తు రబీ పంటగా రాజ్మా సాగు చేస్తున్నారు. సెప్టెంబరు మొదటి వారం నుంచి రైతులు రాజ్మా విత్తనాలు వేసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను వ్యవసాయశాఖ ద్వారా అందజేస్తున్నది. విత్తనాలను 90 శాతం రాయితీ పంపిణీ చేస్తుంది. సహాయ కలెక్టర్ సాహిత్ మాట్లాడుతూ ఈ విత్తనాల పంపిణి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో 4900 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలను 90 సబ్సిడీ తో రైతులకు అందిస్తున్నాము. కేజీ విత్తన ధర రూ.150 కాగా రూ.15 లకు అందిస్తున్నారు. విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ జగదీశ్వరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు మరియు సృజనత్మాకత చైర్మన్ గంగులయ్య, మాజీ మంత్రి మాణికుమారి, ఎంపిపి సోనారి రత్న కుమారి, ఎపి టూరిజం డైరెక్టర్ కె. రమేష్ నాయుడు మాట్లాడుతూ రైతులుగా పుట్టాం రైతుగా జీవిస్తున్నాం, రైతే దేశానికి వెన్నుముక అన్నారు. గిరిజన రైతుకు ఎటువంటి ఎరువులు వినియోగించకుండా ఆర్గానిక్ పంటలు పండిస్తున్నారన్నారు. కార్యక్రమంలో అతిధులు గిరిజన రైతులకు రాజ్మా విత్తనాలు అందజేశారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్బిఎస్‌నంధ్ ముందుగా జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా చేపడుతున్న పనులు వివరించారు. కార్యక్రమంలోపాడేరు పిఎసిఎస్ చైర్మన్ డి.వెంకట రమణ, లగిసిపల్లి సర్పంచ్ లకే పార్వతీ, ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ డిఎం సాయి, వివిధ మండలాల నుండి గిరిజన రైతులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది ఉన్నారు.



## రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యునిగా సాయిరాం

**- పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన సీఎం ప్రముఖులను కలిసిన సాయిరాం**

**అరకులోయ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**




రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన సభ్యునిగా అరకులోయ కు చెందిన టిడిపి నాయకుడు కిల్లో సాయి రాం నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాయిరాం కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అరకులోయ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సాయిరాం నిరంతరం కృషిచేశారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం లభించడంతో సాయిరాం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యునిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు, బిజెపి ప్రముఖులకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జన హృదయ నేత మరపురాని మహానేత వైఎస్ఆర్

**పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు,మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ**

**పాడేరు,సెప్టెంబర్2, ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పాడేరు జిల్లా కేంద్రంలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి వైసీపీ నాయకులతో కలిసి అంబేద్కర్ జంక్షన్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పరిపాలించి ఎన్నో మంచి సంక్షేమ పథకాలు అమలు చేసి రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు పీజురీయింబర్స్ మెంట్, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ప్రతి పేదవాడికి ఇల్లు, ఇలా ఎన్నో మంచి అభివృధి కార్యక్రమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాల హృదయల్లో చెరగరాని ముద్ర వేసుకొని సుస్థిరస్థానాన్ని సంపాదించుకొని ఈరోజు ప్రతి పేదవాడు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక నాయకుడు వైయస్సార్ అని గుర్తు చేశారు, అదే తండ్రి బాటలో నడుస్తూ వైయస్సార్ ఆశయాలను కొనసాగించాలని గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం తీర్చి దిద్దాలనే ఒక మంచి ఆలోచనతో తండ్రికి తగ్గ తనయుడు వై ఎస్ జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కూతంగి సూరిబాబు,వైస్ ఎంపీపీ కుంతురు కనకాలమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, గ్రీవెన్ సెల్ జిల్లా అధ్యక్షులు దూసురు గంగరాజు,వైసీపీ అనుబంధ వాలంటీర్ విభాగం సంయుక్త కార్యదర్శి కొమ్ము సురేష్ బాబు, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు కొమ్మ రాంబాబు,మాజీ పీ ఏ సి ఎస్ అధ్యక్షులు తమర్బ వెంకటేశ్వర్లు, లకే రామ సత్యవతి, సర్పంచులు వంతాల రాంబాబు, సోమెలి లక్ష్మణ రావు, గొల్లోరి నీలకంఠం, కుంతురు బొంజుబాబు, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్న జనసేన నాయకులు**

**జి కే వీధి సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు గూడెం కొత్త వీధి మండలంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు స్థానిక కళ్యాణ మండపంలో అరకు పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలు ఆధ్వర్యంలో జరిగినవి. వేడుకల్లో కేక్ కట్ చేయడంతో పాటు పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజల కోసం చేసిన సేవలను, కృషిని, పట్టుదలని నాయకులు ప్రస్తావించి ప్రశంసల వర్షం కురిపించారు. కార్యక్రమాన్ని మరింత అక్కర్లగా మార్చిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు హాజరైనవారిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాత్రికేయులను గౌరవిస్తూ, గొర్లే వీర వెంకట్, కొయ్యం బాలు, సిద్దు, మార్క్ ఆధ్వర్యంలో దుస్సాలులు కప్పి సన్మానించారు. వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షుడు కొండలరావు, ఎంపిటీసీలు పసుపులేటి నాగమణి, రీమేల రాజేశ్వరి, బిజెపి అధ్యక్షుడు కాకూరు శేఖర్, వివిధ పంచాయతీలకు చెందిన జనసేన పార్టీ అధ్యక్షులు, జనసేన వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకలు జనసేన కార్యకర్తల మధ్య ఐక్యతను, నాయకుడైన పవన్ కళ్యాణ్ పట్ల గల గౌరవాన్ని మరోసారి చాటిచెప్పాయి.

## అల్లూరి యూత్ ఆధ్వర్యంలో అన్న సమరాధనా కార్యక్రమం

**ముంచంగి పుట్టు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



అల్లూరిసీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండల కేంద్రంలో అల్లూరి యూత్ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలో భారీ గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో సోమవారం నాలుగు రోడ్ల కూడలిలో భారీ అన్న సమరాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో సుమారు 2000 మందికి పైగా భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి. సుభద్ర మూర్తి దంపతులు హాజరై అన్నప్రసాదాలను స్వీకరించి. గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రంలో గల యూత్ మరియు పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాన్ని పురస్కరించుకొని అల్లూరి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మండల కేంద్రంలో డాన్స్ పోటీలను నిర్వహించనున్నట్టు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ డాన్స్ పోటీలలో అందరూ పాలుపంచుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యూత్ కమిటీ సభ్యులు. సర్ని. సురేష్, గంపరాయి ఉదయ్ కుమార్, గంపరాయి కృష్ణ, సమరెడ్డి గణపతిరాజు, సోనియా రవికుమార్, పొడుగు మురళి, కోనాడ నాగమణి, సమరెడ్డి గుండు,జేసీబీ చిన్ని, అప్పల బత్తుల బుల్లి, దుప్పటి శివ, లంకా గణేశ్వరరావు, అటికటియ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు.. రగ్గులు పంపిణీ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు కె. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు త్రిమూర్తులు కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. 60 మందికి రగ్గులను త్రిమూర్తులు, యువజన అధ్యక్షులు కొచ్చా లోకేష్, పార్టీ శ్రేణులుతో కలిసి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బోదిరెడ్డి త్రిమూర్తులు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గుప్త, జనసేన యువజన అధ్యక్షులు కొచ్చా లోకేష్, మండల నాయకులు బొదిరెడ్డి రాజు, పోకల మల్లికాసులు, జర్తా సత్యనారాయణ, వేట్ల వెంకటేశ్వర్లు, వెన్నా శివ, పాల్గొన్నారు.

## వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్ లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 16 వర్ధంతి కార్యక్రమం మంగళవారం ప్రజాప్రతి నిధులు, పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వై. ఎస్. ఆర్ విగ్రహానికి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ చప్పా సత్య చంద్రరాణి. ఎంపీటీసీ కనిగిరి దుర్గ పూలమాలలు వేసారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా చేసిన 2004 నుండి 2010 సం.వరకూ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమం, అభివృద్ధి స్వర్ణయుగంలా నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి,వైస్ ఎంపీపీ చప్పా సత్య చంద్రరాణి, కుశ రాజు, కనిగిరి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ కనిగిరి దుర్గ, చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, బొడ్డు వెంకన్న, ముప్పన ఆత్మారాం కనిగిరి వీరబాబు, వెన్నా నూకరాజు, అచ్చారావు, శివప్రసాద్, కిమ్మలపూడి రమణ,అడ్లబోయిన నూకరాజు, పల్లా సత్యం పాల్గొన్నారు. జడ్డంగి గ్రామంలో డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి మండల పార్టీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి రామకృష్ణ, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, గడుఓకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు, అధ్య రమేష్, పార్టీ నాయకులు పెద్దాడ సూరిబాబు, చినబోయిన కృష్ణ, ముంగారి పొన్నాలు, కూంద్రుపు నాగేశ్వరరావు, గుండుబెల్లి రాజు, తాతపూడి చిన్న, మాటూరి రాము, వట్టూరి మల్లిఖార్జున, మల్లరపు యేసు, యేసుపాదం, గండికోట దుర్గా ప్రసాద్, కొప్పిశెట్టి దుర్గబాబు పాల్గొన్నారు.

## ఎంపిక చేసిన గిరిజన గ్రామాలకు అన్ని సౌకర్యాల కల్పనే జుగ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**



కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ఎంపిక చేసిన గిరిజన గ్రామాల్లో అన్ని సౌకర్యాల కల్పన లక్ష్యమే జుగ అని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. మంగళవారం కొండపల్లి గ్రామంలో సర్పంచ్ కె. జగన్నాదం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి యాదగిరేశ్వరరావు పాల్గొని జుడ లో ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, త్రాగునీరు, గృహాలు, గ్రామాల రహదారులు ఇలా ప్రతీ అవసరాలను గుర్తించి నాలుగోతేదీ లోపు ప్రణాళికను రూపొందించి అధికారులకు పంపుతామని అన్నారు. కొండపల్లి గ్రామంలో సర్పంచ్ జగన్నాధం, ప్రజలతో కలిసి ఆయన తిరిగి చూసారు. బడదనాంపల్లి, బలిజిపాడు, బోర్నగూడెం, చెరుకుంపాలెం, చికిలింత, దొనేలపాలెం, కరుదేవపాలెం, కింద్ర, కొండపల్లి, లాగరాయి, శరభవరం, సింగంపల్లి, ఊర్లకులపాడు, వాతంగి గ్రామాలు ఎంపిక అయ్యాయని ఎంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కె. జగన్నాదం, ఏ. యం. సి చైర్మన్ లోతా లక్ష్మణరావు పంచాయితీ కార్యదర్శులు హేమశ్రీ, శివ, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కరుదేవపాలెంలో పోలం పిలిస్తోంది కార్యక్రమాలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**



కరుదేవపాలెం గ్రామ్నులో రైతు సధస్సు, పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా వ్యవసాయ అధికారి చక్రధర్ మాట్లాడుతూ ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలన్నారు. 90శాతం సబ్సిడీలో వరి విత్తనాలు పొందాలన్నారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించుకుని, సేంద్రియ వ్యవసాయం చెయ్యాలని తెలియజేసారు. వ్యవసాయ యంత్రాలు కావాల్సిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకునికి పేర్లు ఇవ్వల్సిందిగా తెలిపారు. చికిలింత సర్పంచ్ కె. సూరిబాబు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు నిర్వహించే రైతు సదస్సు కార్యక్రమాలకు రైతులు అందరూ హాజరు అయ్యి, ప్రభుత్వ వ్యవసాయ రాయితీలను పొందాలని అన్నారు..ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనువాస్ , వెంకటేశ్వరరావు, రాజమోహన్, వి. ఏ. ఏ లు శశికాంత్, రాజు, రైతులు పాల్గొన్నారు.

## ఫించన్లు పంపిణీ లోకూటమి ప్రభుత్వం దేశానికే ఆదర్శం

**- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు**

**పాడేరు,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ పెన్షన్ స్కీము లో కొత్తగా ఇద్దరు మహిళలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పాడేరు పంచాయతీ పాడేరు సచివాలయం 1 గుడివాడ గ్రామం బీమల పూజారి కనక లక్ష్మి,పాడేరు సచివాలయం 2 మోదకొండమ్మ కాలనీ చెందినచింతల రాజారత్నం లకు ఫించన్లు అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అన్నివర్గాల ప్రజలనుఅభిమానిస్తూ.. వారిని గౌరవిస్తూ తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి సేవ అందించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొట్టగుల్లి సుబ్బారావు పేర్కొన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేని విధంగా ఫించన్లు పథకం అమలు చేస్తూ ప్రతి నెల ఒకటవ తేదీన ఇంటికి వచ్చి ఫించన్లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ సుబ్బారావు పిలుపు నిచ్చారు.ఫించన్లు పంపిణీ దేశానికే ఆదర్శం అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాడేరు పంచాయితీ ఉప సర్పంచ్ భూరెడ్డి రాము నాయుడు, వార్డ్ మెంబర్ అమరావతి, మెంబర్ రంజిత్,సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/2/2025 11:34 PM Page 1



## అట్టహాసంగా పవన్ జన్మదిన వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజకవర్గం కేంద్రమైన నక్కపల్లి కార్యాలయం వద్ద సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ నాయకత్వంలో మంగళవారం తరలివచ్చిన కార్యకర్తలు నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకేటి గోవిందరావు, కుర్రందాసు అప్పలరాజు, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, ఎలమంచిలి చంద్రరావు, జోగారావు,గొర్ల శ్రీను ,సూరిబాబు, శ్రీను,తులసి, బంగారురాజు,మహేష్, ప్రసాద్, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## మీగడ ఇంటిలో పవన్ జన్మదిన వేడుకలు

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



చిరంజీవి ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర సభ్యులు టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి ఇంటి వద్ద మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ముందుగా ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన అభిమానులు,జనసేన నక్కపల్లి మండల కార్యదర్శి పోలిశెట్టి సతీష్ , దుమ్ము వెంకీ, చిన్న , అయ్యప్ప తదితరులు ఉన్నారు.

## పేటలో ఘనంగా వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకలు

**పాయకరావుపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే,అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ జోగులు మాట్లాడుతూ దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు గెద్దమూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ధనిశెట్టి బాబురావు, జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, ఉప సర్పంచ్ జగత శ్రీనివాస్, ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధనిశెట్టి మహేష్,అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలు సంబరాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల పాటు చేసిన సందర్భంగా మండలంలోని వేంపాడు లో సోమవారం సాయంత్రం మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మిల శివ రామకృష్ణం రాజు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్టింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల సమన్వయ కర్త అయనంపూడి అప్పలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు కళ్లేపల్లి వెంకటపతి రాజు, కుంచె మధు,పల్లా రాంబాబు, దేనుముకొండ సూర్యనారాయణ రాజు, పల్లా నాగరాజు ,కమిడి బాబురావు,దారబలా బుజ్జి ,కాంద్రకోట చిన్ని,కమిడి వెంకటరమణ,చందక తాతాజీ,గోరింట నరేష్,కె. నూకరాజు,కె వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు అరికట్టాలి: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**



జిల్లాలో బాల్యవివాహాలు జరుగకుండా అరికట్టాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, శిశుసంక్షేమ శాఖ అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బాల్యవివాహాలు, కౌమారదశలో గర్భిణీలు, చిన్నపిల్లలు మరియు బాలింతలలో పౌష్టికాహారలోపం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం. హైమావతి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎన్.సూర్యలక్ష్మి, మెడికల్ అధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం తెలిపిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖ నగరానికి విచ్చేసిన సందర్భంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. మంగళవారం ఈస్ట్ పోస్ట్ మారీ టైం లాజిస్టిక్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోస్టల్ బ్యాటరీ హెల్ప్ వద్ద ఎమ్మెల్యే సందర్భంగా విజయకుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ను చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయ నిధి

**అనకాపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



అనారోగ్యానికి గురైన పేదలను ఆర్థికంగా ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి ఉందని మండల టీడీపీ అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబీ) అన్నారు. మండలంలోని తుమ్మపాల మేజర్ పంచాయతీ లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. 7మందికి 2లక్షల 17వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కుల అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయ నిధి అని అన్నారు. ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉంటానని ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, ఇప్పుడు పెద్ద కొడుకులాగా వారికి అండగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ,కూటమి శ్రేణులు, టీడీపీ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసుల కృషి

**అనకాపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు కృషి చేస్తున్నారని ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ తెలిపారు. దీనిలో భాగంగా ట్రాఫిక్ సిబ్బంది రాత్రి పూట ఫేస్ వాష్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. రాత్రిపూట జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన డ్రైవర్లను ఆపి ముఖం కడుక్కుని సేద తీరేలా చేస్తున్నామని అన్నారు. ఈ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. అనకాపల్లి పట్టణంలో ప్రవేశించే వాహనాలు ఎక్కడబడితే అక్కడ ఆపుచేయడం వలన ట్రాఫిక్ అవరోధం కలుగుతుందని అన్నారు. జాతీయ రహదారిపై రోడ్డుకు ప్రక్కగా వాహనములు నిలిపి చేసి ట్రాఫిక్ అవరోధం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని, వారికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఎక్కడపడితే అక్కడ వాహనం ఆపు చేయ కుండా ఉండేలా వారికి తగు సూచనలు చేస్తున్నామని తెలిపారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**నర్సీపట్నం(నాతవరం),సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**

సెప్టెంబర్ 2వ తేదీన జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నాతవరం పోలీస్ స్టేషన్ పక్కన జనసేన పార్టీ కార్యాలయం ను ప్రారంభించుకున్నట్లు జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, టిటి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర హాజరయ్యారన్నారు. అదే రోజు పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి భారీ ఎత్తున మహిళలకు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు.

## వాహన తనిఖీల్లో 900 మద్యం బాటిల్లు స్వాధీనం

**జికే వీధి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని మద్యం దుకాణం ద్వారా వివిధ గ్రామాలకు వినాయక పండగ నేపథ్యంలో దుకాణం నుండి అక్రమంగా మద్యం వివిధ గ్రామాలకు సరఫరా చేయక్రమంలో 900 మద్యం బాటిల్లు తరలిస్తూ రామరాజు, రాధా ప్రసాద్ అనే ఇద్దరు యువకులు గూడెం కొత్త వీధి పోలీసులకు పట్టుబడ్డారు. మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక నిమజ్జనాలు సందర్భంగా వాటి అవసరం ఎక్కువగా ఉంటదన్న ఉద్దేశంతో ఎక్కువ మొత్తం పార్టీలను గ్రామాలకు మారుతి మినీ వ్యాన్ లో తీసుకువెళ్తు పట్టు పడ్డారని వీరితోపాటు వ్యాన్ ని కూడా సీజ్ చేసామని సీఐ వరప్రసాద్ తెలిపారు. ఈ ముద్దాయిలిద్దరిని రిమాండ్ విధిస్తూ జ్యుడీషియల్ కస్టడీ కి తరలిస్తామన్నామని సీఐ వరప్రసాద్,ఎస్సై సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు నాయుడుని కలిసిన మాజీ మంత్రి శ్రావణ్ కుమార్

**పాడేరు,సెప్టెంబర్2, ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లాలో నోవోటెల్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మిట్ కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోస్టల్ బ్యాటరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు మరియు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు.

## మెరుగైన వైద్యం అందించాలి: సహకలెక్టర్ సాహిత్

**పాడేరు,సెప్టెంబర్2, ప్రభాతవార్త**



అంకితభావంతో విధులు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించాలని పాడేరు సహాయ కలెక్టర్ సాహిత్ అన్నారు. ఆశా దినోత్సవం సందర్భంగా మంగళవారం సహాయ కలెక్టర్ సాహిత్ పాడేరు మండలం మినిములూరు పిహెచ్‌సి పనుల నిర్వహణ పరిశీలించారు. అనంతరం ఆశా డే సమావేశానికి హాజరయ్యారు. ఆశా జాబ్ చార్ట్, రిపోర్టింగ్, రిఫెరల్ సర్వీసెస్, యాంటెనాటల్, ప్రసవానంతర కేసుల సేవలు. పిహెచ్‌సి పిహెచ్‌సి వద్ద కార్యకలాపాలు, మందుల రికార్డులు, వ్యాక్సిన్, ప్రయోగశాల సేవలు, డెలివరీలు, వార్డ్ విధులు. రిఫెరల్ సర్వీసెస్, అంబులెన్స్ మెయింటెనెన్స్, సికిల్ సెల్ అనీమియా, టిబి, హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్వహణ పై ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో విధులు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అదించాలన్నారు. ఈ పర్యటనలో సహాయ కలెక్టర్‌తో పాటు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.విశ్వేశ్వర నాయుడు, డా. సాయిశ్రీ, డా అఖిల్, పీహెచ్సీ సూపర్వైజర్లు, ఎఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## ఏపీఆర్ఓ రాములుకు ఘనంగా వీడ్కోలు

**పాడేరు,సెప్టెంబర్2, ప్రభాతవార్త**



పాడేరు ఐటీడీఏ ప్రత్యేక ప్రచార విభాగం సహాయ ప్రాజెక్టు అధికారిగా పదవీ విరమణ చేసిన పి. రాములు సేవలు మార్గ నిర్దేశమని పాడేరు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం నాగరాజ్ గ్రాండ్ హోటల్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయనను ఘనంగా సత్కరించారు.ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సమాచారం చేరవేయడంలో ఆయన చేసిన ముఖ్య పాత్రను కొనియాడుతూ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో సుదీర్ఘకాలం సేవలు అందించారని, 2012 నుండి 2016 వరకు ఐటీడీఏలో డీఎస్ఓగా విధులు నిర్వహించారని, అంకితభావం తో పనిచేసి అనేక సార్లు ఉత్తమ అధికారిగా అవార్డులను స్వీకరించారని తెలిపారు. సమాచార శాఖలో ఉద్యోగమైన ఐటీడీఏలో మమేకమై సేవలందించారని రాములు సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సంఘాల ప్రాతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కూనవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కూనవరంలో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద, పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో మిత్ర పక్షాలైన బిజెపి, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. ముందుగా టేకుల బోరు నుండి కూనవరం వరకు భారీ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం రెండు సెంటర్లలో పవన్ కళ్యాణ్ భారీ కటౌట్లను ఏర్పాటు చేశారు. కేకును కట్ చేశారు. అనంతరం వరద బాధితులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, బిజెపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వరదలో కొట్టుకొచ్చిన గుర్తు తెలియని వ్యక్తి శవం

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతిపాక గ్రామ శివారులో వరదకు కొట్టుకొని వచ్చిన ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం మంగళవారం బయట పడింది. వరద నీటిలో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వి.ఆర్.పురం ఎస్.ఐ సంతోష్ కుమార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి, పంచనామ చేసి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సంభందిత మృత దేశం శబరి నది ఎగువ ప్రాంతం నుండి కొట్టుకుని వచ్చి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వయస్సు 30 సంవత్సరాల నుండి 35 ఉండవచ్చని, ఎత్తు 5.2 అడుగులు, మృతుని వంటిపై ఎరుపు రంగు షార్టు, ఎడమ చేతికి పసుపు, ఎరుపు రంగు కలిగిన తాడు, నడుముకు అదే పసుపు, ఎరుపు రంగు కలిగిన మొలతాడు ఉన్నాయని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపడితే వెంటనే సెల్: 9490617851, 9599499366 నంబర్లకు సమాచారం అందివ్వాల్సిందిగా, వి.ఆర్.పుర ఎస్ఐ సూచించారు.

## ప్రజా సంక్షేమ ప్రదాత,ప్రజల మనసులను గెలిచిన నేత డాక్టర్ వైయస్సార్

**ఎటపాక : సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రాజుపేట గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగాఢ నరసింహారావు రాష్ట్ర యువజన కమిటీ సభ్యులు గొల్లపల్లి శివ బాబు పలువురు నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి మారుపేరు డాక్టర్ వైఎస్ఆర్ అని వైయస్సార్ పరిపాలనలో కానీ విని ఎరుగని సంక్షేమం దేశంలో ఏ రాష్ట్రంలోనూ కాకుండా నాటి ఆంధ్రావని లో జరిగినదని ప్రజలకు వారి సేవ చేసిన సేవలు మరువలేవని సంవత్సరాలు గడుస్తున్న ప్రజల మనసు గెలుచుకొని తిరిగిరాని లోకాలకు వెళ్లిన మహానేత వైయస్సార్ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సబ్బా సింహాచలం, శీలం శ్రీను, ఎంబడి వినోద్, గోలి సురేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**నర్సీపట్నం,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నామని నర్సీపట్నం టౌన్ ఎస్ఐ ఉ మామహేశ్వరరావు తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్ ఔట్ గేటు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనదారుల వద్ద 6 కేజీల 470 గ్రాముల గంజాయి పట్టుబడిందన్నారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారివద్ద నుంచి 2 ద్విచక్ర వాహనాలు, 2 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నామన్నారు.

## అయ్యన్న ఆదేశాలతో ప్రతీ మండలంలో ప్రజాదర్బార్

**మాకవరపాలెం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో ప్రతి మంగళవారం మండల కేంద్రంలో ప్రజాదర్బార్ చేపట్టడం జరుగుతుందని నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్ అన్నారు. టిడిపి అధ్యక్షులు ఆర్,వై,పాత్రుడు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాదర్బార్ కు విచ్చేసిన రాజేష్ ప్రజా దర్బారు విశేషాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ గమిరెడ్డి వెంకటరమణ, పిఎస్ఎస్ అధ్యక్షులు చినబాబు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారమే ఆహారం అందించాలి

### : సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ వి ఏ స్వామి నాయుడు

**హుకుంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మెనూ ప్రకారమే ఆహారం అందించాలని సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ వి ఏ స్వామి నాయుడు అన్నారు. మంగళవారం పర్యటనలో భాగంగా హుకుంపేట మండలం తీగల వలస పంచాయితీ లోని పంతెల చింతగ్రామంలో గల ఎన్.ఆర్.ఎస్.టి.సి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసరాలు, గదులు, వంటగది పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కొంత సమయం ముచ్చటించి, చదువుతున్న తీరును పరిశీలించి, పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం హుకుంపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి. విద్యార్థులలో కొంతమంది యూనిఫామ్ వేసుకోకుండా ఉండడం గమనించారు. మోడల్ ప్రైమరీ స్కూల్ హుకుంపేట నందలి మెనూ ప్రకారం పెట్టవలసిన గుడ్డు పెట్టకపోవడాన్ని గమనించి ప్రధానోపాధ్యాయులుతో మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కూడరాజుబాబు, సమగ్ర శిక్ష సెక్టోరల్ ఆఫీసర్ పాత్రుడు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది సీఆర్పిలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతిలో జడ్పీచైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి .సుభద్ర పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ముంచంగిపుట్టు వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణులతో కలిసి ముంచింగిపుట్టు మండల కేంద్రంలో ఉన్న రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. అనంతరం సుభద్ర మాట్లాడుతూ పాలనా సంస్కరణలకు ఆద్యుడు రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి యువకుడు బలి

**హుకుంపేట,సెప్టెంబర్ 2,ప్రభాత వార్త**



హుకుంపేట మండలం ఉప్ప గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురయి యువకుడు మృతి చెందిన సంఘటన తీవ్ర కలకలం రేపింది. గ్రామస్తులందించి న వివరాలు ప్రకారం ఉప్ప గ్రామానికి చెందిన దు ద్దు, చంటి (25)మంగళ వారం తమ గ్రామంలో కరెంటు లేకపోవడంతో మరమ్మతులు చేసేందుకు రోడ్డు సమీపాన గల కరెంట్ స్తంభం ఎక్కాడు గ్రామానికి సంబంధించిన కరెంటును నిలుపుదల చేశాడు .కానీ దానికి ఆనుకొని ఉన్న డైరెక్ట్ కరెంటు లైన్ చూసుకోకుండా తాకడంతో కరెంటు షాకు తగిలి క్రింద పడ్డాడు. అయితే వారపు సంత కావడంతో అందరూ చూస్తుండగానే కిందపడిపోయాడు.ఈ సంఘటన చూసి నా స్థానికులు హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు తలకు కుడి చేయికి తీవ్ర గాయాలు కావడంతో ప్రధమ చికిత్స చేసి వెంటనే పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న హుకుంపేట ఎస్సై సూర్యనారాయణ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

## ప్రజల పక్షాన నిలబడదాం: జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**ముంచంగి పుట్టు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



ప్రజల పక్షాన ప్రజా గొంతుకై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోరాడాల్సిన అవసరం వచ్చిందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోనల్ మహిళా విభాగం అధ్యక్షురాలు జల్లిపల్లి. సుభద్ర పిలుపునిచ్చారు. మండల కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టులో మంగళవారం సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కార్యకర్తలకు ఆమె దిశానిర్దేశం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు ఎవరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలు మెడలో వేసుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళలేదని కానీ ఈరోజు కూటమినేతలంతా అధికారులను భయపెట్టేందుకు పసుపు జెండాలు వేసుకొని వెళ్తున్నారన్నారు. 1,30,000 మంది అర్హులను అనర్హులుగా గుర్తిస్తూ వికలాంగులకు పెన్షన్ రద్దు చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగత్వం లేని వారికి పెన్షన్ రద్దు చేసిన సబబుగా ఉండేదని కానీ ఇప్పుడు రద్దు చేసిన వారందరికీ 60 నుంచి 80 శాతం వికలాంగులతో సర్టిఫికెట్లు ఉన్నవారేనని ఆమె తెలిపారు. నిత్యం ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని అదే జగన్మోహన్ రెడ్డి అందరికీ చెబుతుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రేజీ బోయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న సమారాధన

**అరకులోయ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



అరకులోయ వాలీబాల్ క్రీడా మైదానం లో క్రేజీ బోయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం ప్రాంగణంలో మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా క్రేజీ బాయ్స్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా అన్న సమారాధన కార్యక్రమం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 2500 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కొర్రా రామారావు, నాని, శంకర్, మంగరాజు, సాయి , శ్రావణ్, గంగాధర్, శ్రీనివాస్, సంజు, వరుణ్, ఉదయ్, సూరి లు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల సందర్భంగా ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయని, దీనిలో భాగంగా అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశామని చెప్పారు. నాలుగో తేదీ గురువారం నాడు స్వామివారి నిమజ్జన కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా వారు.

## పార్లమెంట్ కమిటీలపై ఇంచార్జి మంత్రి సంధ్యారాణి సమీక్ష

**పాడేరు,సెప్టెంబర్2, ప్రభాతవార్త**




అరకు పార్లమెంట్ పరిధిలో కమిటీల పనితీరు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అల్లూరి జిల్లా ఇంచార్జి మంత్రి, మహిళ మరియు శిశు సంక్షేమ గుమ్మడి సంధ్యారాణి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన విశాఖలో సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, అరకు వ్యాలీ టిడిపి ఇంచార్జ్ సియ్యారీ దోన్ను దొర, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,పాడేరు ఇంచార్జి ఈశ్వరీ, పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ పడాల భూదేవి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మరింత మేలు చేసే విధంగా పార్టీ కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యతనిస్తూ పదవుల నియామకాలు జరగాలని నిర్ణయించారన్నారు. అలాగే పార్లమెంట్ కమిటీల పనితీరు సమర్థవంతంగా పనిచేసేలా ఈ సమావేశంలో ప్రత్యేక అంశాలపై చర్చించారు.

## ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పాడేరు,సెప్టెంబర్2, ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ 54 పుట్టినరోజు పురస్కరించుకొని ఆయన బాటలోనే ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమంలోని అనాధ పిల్లలతో కలిసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేక్ ను కట్ చేసి సెలబ్రేట్ నిర్వహించారు.అలాగే పిల్లలకు నోట్ బుక్స్, పెన్స్ ,పెన్సిల్స్ ఇచ్చి మీరు భవిష్యత్తులో బాగా చదువుకొని అన్నింట్లో ముందంజలో ఉండాలని దివ్యలత పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించిన అలమండ



గరివిడి సెప్టెంబర్,2 ప్రభాతవార్త

మండలంలోని కోనూరు ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ విద్యలో అగ్రగామిగా నిలిచే విద్యార్థుల కు 26 వేలు రూపాయలు ఆర్థిక చేయూతను కోనూరుకి చెందిన ఎన్ఆర్ఐ అలమండ కృష్ణ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తన తండ్రిస్వర్గీయ అలమండ తాతి నాయుడు జ్ఞాపకార్థం కోనూరు పాఠశాల విద్యార్థుల కు ఈ సాయాన్ని అందించి విద్యాప్రగతికి బాటలు వేశారు. అమెరికా నివాసి అయిన కృష్ణ ప్రతీ ఏటా కోనూరులో సేవాకార్యక్రమాలు నిర్వహించి తన సేవాభావాన్ని చాటుకోవడం ముదావహం. సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు, మాజీ సర్పంచ్ వెంపడాపు రమణ మూర్తి, స్కూల్ కమిటీ చైర్మన్ మీసాల సత్యవతి, అలమండ సూర్యనారాయణ, అలమండ రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిరస్మరణీయ ప్రజాబాంధవుడు వైఎస్ఆర్

### దివంగత ముఖ్యమంత్రికి ఘన నివాళులు అర్పించిన వైకాపా నేతలు

గరివిడి సెప్టెంబర్,2 ప్రభాతవార్త



చిరస్మరణీయ ప్రజాబాంధవుడు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్మన్, వైకాపా జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడిలో దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరుపేదల ఆశాజ్యోతి, విద్యార్థులు ఆరాధ్య దైవం, రోగులు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని ఆయన్నారు. వైఎస్సార్‌కి జోహార్లు అర్పించిన నాయకులు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు,జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను,వైస్ ఎంపిపి గుడివాడ శ్రీరాములు నాయుడు,మండల వైకాపా నాయకులు లెంక శ్రీరాములు నాయుడు, యలకల అప్పల నాయుడు,పొన్నాడ కుమార్, వలిరెడ్డి లక్ష్మణ, బొంపల్లి వెంకట రావు,పి.కుమార్,బమ్మిడి కార్తిక్, శివుకు కాంతారావు,సాగి భాస్కర రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే సంక్షేమ పథకాలకు దిక్సూచి వైఎస్సార్.. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



చీపురుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఐదేళ్ల కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ప్రస్తుతం దేశం మొత్తం దిక్సూచిగ మారాయని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నాడు వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి సజీవంగా మన ముందు లేకపోయినా తెలుగు ప్రజల గుండె చప్పుడుగా ప్రతి ఒక్క పేదవాని గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు నడకలు నేర్పి రాష్ట్ర చరిత్ర దిశా దశను మార్చారన్నారు. జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం,జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, యువజన నాయకులు బెల్లాన వంశీ, వైస్సార్ పార్టీ నాయకులు కరిమజ్జి శ్రీనివాసరావు, పతివాడరాజారావు, ధన్నాన జనార్ధనరావు,బెల్లాన త్రినాధరావు,కొంచాడ శ్రీనివాసకుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్స్, నాయకులు, కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించారు.

## అధినేత అడుగు జాడల్లోనే నడుద్దాం : పార్టీ ఇంచార్జ్ వబ్బిన

శృంగవరపుకోట,సెప్టెంబర్2,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లోనే కలిసి నడుద్దామని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఎస్.కోటలో జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ వబ్బి న ముఖ్యఅతిధిగా పాల్గొని ముందుగా దుర్గాదేవి ఆలయంలో అధినేత పేరున ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే అక్కడే ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ ఆప్యాయతను పంచుకు న్నారు. అనంతరం ప్రభుత్వ ఆశుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించామని కొత్తవలసలో మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశామని పేద మహిళలకు చీరలు పంపిణీ చేశామని ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు.మొత్తం మీద అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు జరుపుకున్నారు.



## పౌష్టికాహారం ఆరోగ్యానికి అనివార్యం

గరివిడి సెప్టెంబర్,2 ప్రభాతవార్త

పౌష్టికాహారం ఆరోగ్యానికి అనివార్యమని గరివిడి ఐసిడిఎస్ పిఓ ఎస్.ఆరుద్ర అన్నారు. మహిళలు ప్రధానంగా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకొని బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు. పౌష్టికాహార వారోత్సవాలు సందర్భంగా గరివిడి ప్రోజెక్ట్, బొండపల్లి సెక్టార్‌లోగల బొండపల్లిలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె బలవర్ధక ఆహారం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనీల్ కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మల్లాజ్యోష్యుల జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నత్తల నివారణకు చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలి..

కొమరాడ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



కొమరాడ మండలంలోని నత్తల నివారణకు ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టి బాధిత రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం కృష్ణమూర్తి డిమాండ్ చేశారు.మండలంలో గంగ రేగువలస, కుమ్మరి గుంట తదితరు ప్రాంతాల్లో రైతులు నత్తలతో పాడైన పంట పొలాలను మంగళవారం పరిశీలించారు. గంగరేవలస గ్రామంకు చెందిన కందులపాటి సాయిబాబు బొప్పాయి తోటను పరిశీలించారు. నత్తల సమస్య ఎప్పుడు నుంచి ఉంది ఏ మేరకు నష్టం జరిగింది అన్న వివరాలను ఆ రైతును అడిగి తెలుసుకున్నారు.



## అధికారులు పుల్...రియాల్టర్లు నిల్...

కురుపాం, సెప్టెంబర్2 ప్రభాతవార్త

అక్రమ రియలెస్టేట్‌ల క్రమబద్ధీకరణలో భాగంగా బుడా సంస్థ స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అధికారులు బొబ్బిలి నుంచి సకాలంలో సమావేశం నిర్వహించగా రియలెస్టేట్ వ్యాపారులు మాత్రం హాజరు కాలేదు.మంగళవారం కురుపాం మేజర్ పంచాయితీ పరిధిలో ఉన్న రియల్ ఎస్టేట్ వివరాలు కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కుర్చీలు బుడా అధికారులు కూర్చొగా మిగిలిన కుర్చీలు ఖాళీ దర్శణం ఇచ్చాయి. దీంతో అధికారులు ఫుల్-రియాల్టర్లు నిల్ అన్నట్లుగా కొనసాగింది. ఉదయం 11గంటల కు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ముందస్తుగా సమాచారం అందుకున్నప్పటికి వారంతా హాజరు కాకపోవడం గమనార్హం.బుడా అధికారులు వెనుకకు తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది.

## అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వల్లే సాధ్యం

పార్వతీపురం, సెప్టెంబర్2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్లో ప్రతి సామాన్యుడికి న్యాయం జరుగుతుందంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషే కారణం అని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేశారు. కొప్పల వెలమ సంక్షేమ బోర్డు డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ రౌతు వేణుగోపాల నాయుడు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సత్కారం

మెరకముడిదాం, సెప్టెంబర్2, ప్రభాతవార్త



మండలంలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలో చిన బంటుపల్లిలో విధులు నిర్వహిస్తున్న ఎంటిఎస్ ఉపాధ్యాయుడు కొప్పల చంద్రశేఖర్ గత నెల 31న పదవీ విరమణ పొందారు. మంగళవారం చిన బంటుపల్లి ఎంపీ యూపీ పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎంటిఎస్ టీచర్లు ఆయన్ను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆల్తి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి టి.ధర్మశ్రీ, గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొన్నారు. క్లస్టర్ హెచ్ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ ఆంగ్లంలో ప్రావీణ్యం ఉన్న చంద్రశేఖర్ విద్యార్థులకు బోధించడంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి టీ ధర్మశ్రీ, క్లస్టర్ హెచ్ఎం సూర్యనారాయణ, చిన బంటుపల్లి ప్రధానోపాధ్యాయుడు ఆల్తి రాంబాబు, ఎంటిఎస్ ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల రూపశిల్పి డా.వైయస్సార్ : మాజీ ఎంఎల్ఏ బడ్డుకొండ

నెల్లిమర్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



సంక్షేమ పథకాల రూపశిల్పి మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైసీపీ సీని యర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. డా. వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు నెల్లిమర్లలో పార్టీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక మొయిద జంక్షన్ లోని వైఎస్ఆర్ నిలువెత్తు విగ్రహానికి బడ్డు కొండతో పాటు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బడ్డుకొండ మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పాలకుడిగా వైఎస్ఆర్ పేరు నిలిచిపోతుందని అన్నారు. ఆయన రూపొందించిన పథకాలు అందరికీ ఆదర్శంగా నిలిచాయని అన్నారు. వైఎస్ఆర్ హయాంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, జడ్పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ, జిల్లా ఉపాధ్యక్షుడు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠ నాయుడు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, కర్రోతు వెంకటరమణ,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగింది ఓపెన్ ఛాలెంజ్ : మాజీ డి.సీఎం

### నేను డిబేట్‌కు సిద్ధం -అప్పుడు సవాల్ చేసాను -ఇప్పుడు చేస్తున్నాను -దమ్ముంటే టీడీపీ అండ్ కో రండి

సాలూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



సాలూరు పట్టణ బోసుబొమ్మ సెంటర్‌లో మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర వైసీపీ శ్రేణులు మంగళవారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న మోసాలు గురించి మాట్లాడారు. ఇంతవరకు నిరుద్యోగభృతి ఎవరికి ఇవ్వలేదని అలాగే కరెంటు బిల్లు చార్జీలు తగ్గిస్తారని అనుకుంటే బిల్లు ముట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలవారికి 50 ఏళ్లు దాటితే పెన్షన్ ఇస్తామని చెప్పి కూటమి సర్కార్ మరిచిపోయిందాన్నా రు.ఇంకాచెప్పాలంటే మీ ఎల్లో మీడియా పత్రికలో " టీడీపీ ఎమ్మెల్యేలు వసూలు రాజాలు " అని కథనాలు రాస్తున్నారని ఇవి ప్రజలు గమనిస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. అలాగే ఇక్కడున్న మంత్రికి మా కూటమి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుందని అబద్ధాలు చెప్పడం అలవా టైయిందని విమర్శించారు. అందుకే ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నానని ఏ ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిందో నేను పత్రిక ముఖంగా అప్పుడు చాలెంజ్ చేశానని ఇప్పుడు చేస్తున్నానని రాజన్నదొర ఓపెన్ డిబేట్ కు ఎప్పుడు సిద్ధంగా ఉంటాడని స్పష్టం చేశారు. మా వైసీపీ ప్రభుత్వంలో నియోజక వర్గంలో ఎన్నో వంతెనలుఇంకా నూతన రహదారులు నిర్మించమని దానికి ప్రజలే సాక్ష్యమని ఇప్పుడు మీ సర్కార్ లో కనీసం సాలూరు నుండి మక్కువ రోడ్డు వేయలేకపోవడం మీ చేతకాని తనానికి నిదర్శనమని ఆరోపణలు చేశారు. మళ్లీ చెప్తున్నా ఏ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో ప్రజల ముందే తేల్చుకుందామని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ఓపెన్ ఛాలంజ్ చేసి సవాల్ విసిరారు. వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, గిరిరఘు, పిరిడి.రామకృష్ణ,దండి.శ్రీను ఇంకా పట్టణ మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక యూరియా వినియోగంతో తెగుళ్ల ఉధృతికి నాంది

పాచిపెంట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



రైతులు అధికంగా తమ పంటలకు యూరియ వినియోగించడం వలన పండించిన పంటలకు తెగుళ్లు చీడ పీడలు సోకి పంటలు తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రైవేటు ఎరువుల వ్యాపారుల ద్వారా మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మొత్తం 1176 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని రాబోయే రెండు రోజులలో ఇంకొక 36 టన్నుల యూరియా మండలానికి రాబోతుందని వ్యవసాయ అధికారి తెలిపారు. కాబట్టి తప్పనిసరిగా యూరియా వినియోగాన్ని తగ్గించాలని కోరారు గురువు నాయుడుపేట మాతుమూరు రైతు సేవా కేంద్రాల పరిధిలో యూరియా పంపిణీ పరిశీలించారు. రైతులు యూరియాను మూడు దఫాలుగా పంటకు వేస్తున్నారని మొదటి దశ బస్తాలు ఎరువు వేసుకొని రెండవ దశ నానో యూరియాను పిచికారి చేసుకోవాలని మూడవ దశ మరల బస్తా ఎరువులు వేసుకోవాలని ఒక్కోసారి కేవలం 25 కిలోలు మాత్రమే వేసుకుంటే సరిపోతుందని కొంతమంది రైతులు పొటాషి ఎరువు అధిక ధర ఉన్నందున యూరియా అధికంగా వాడుతున్నారని దీనివలన దిగుబడులు తగ్గుతాయే గాని ఎట్టి పరిస్థితుల్లో పెరగవని ఖర్చు మాత్రమే పెరుగుతుందని తెలిపారు.

## జరజాపు పేటలో ఘనంగా గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమం

నెల్లిమర్ల, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కే. పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామంలో ఆ పార్టీ నాయకుడు ఎం ఎం నాయుడు ఆధ్వర్యంలో గర్భిణీలకు ఘనంగా శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. జరజాపు పేటలోని ఆరు వార్డులకు చెందిన సుమారు 23 మంది గర్భిణీలకు ఎం ఎం నాయుడు, కుమారి దంపతుల చేతుల మీదుగా పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి వారిని ఆశీర్వదించారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకొని బంగారు బిడ్డలకు జన్మనివ్వాలని నాయుడు సూచించారు. స్త్రీలను హిందూ సాంప్రదా యం దేవతలుగా కొలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎంఎం నాయుడుతోపాటు పార్టీ నాయకులు మద్దిల అప్పన్న, పాండ్రంకి సత్యనారాయణ, అవనాపు మురళీకృష్ణ, మాత మురళీమోహన్, డొంక కృష్ణ, సుంకర ముత్యాల నాయుడు, కాళ్ల గణేష్, మద్దిల అప్పలనాయుడు, కాళ్ల మహేష్, శంకరరావు, గాడు కళ్యాణి, అంగన్వాడి బోధకులు తదితరులు పాల్గొన్నారు.

## మొండెంకల్ పిహెచ్‌సీని అకస్మాత్తుగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ.

కురుపాం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



కురుపాం మండలం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి డా.భాస్కరరావు, డిఐఓ డాక్టర్ విజయ మోహన్ మంగళవారం ఆకస్మికంగా తనకి చేశారు. ఆశా డే సమావేశంలో పాల్గొని పిల్లలకు పూర్తి రోగ నిరోధక శక్తి ఎలా వస్తుంది, ఇమినేషన్ షెడ్యూల్, మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డులు వాడకం, గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్,పూర్తి ఏఎన్ సి సేవలు, మొదటి త్రైమాసికం, అధిక రిస్క్ రిజిస్ట్రేషన్లు, పిల్లల రిజిస్ట్రేషన్లు, పూర్తి రోగనిరోధక గురించి సమీక్ష మీద రివ్యూ నిర్వహించారు.సూపర్వైజర్లకు, ఎమ్ ఎల్ హెచ్ పి లకు, ఏఎన్ యమ్ లకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ల్యాబ్ పరిశీలించి రోజుకి ఎన్ని టెస్టులు జరుగుతున్నాయి అందులో మలేరియా ఎన్ని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి లేవు ఫార్మసిస్టును అడిగారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుద్దేశ్, ఈఓ నాగేశ్వరరావు,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత రాజశేఖర్ రెడ్డికి జోహార్లు : చొక్కాపు లక్ష్మణ్ రావు

రామభద్రపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



రామభద్రపురం మండలం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం మండల పరిషత్ అధ్యక్షులు చొక్కాపు లక్ష్మణ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకి వైద్యం విద్య అనేక మార్పులు తీసుకువచ్చిన ఘనత దివంగత నేత రాజశేఖర్ రెడ్డికి చెల్లింది, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు అప్పి కొండ సరస్వతి, మండల యువజన అధ్యక్షులు పత్తిగుళ్ళ ఏకనాథ్, వైఎస్ఆర్సిపి నాయకులు చింతల సింహాచలంనాయుడు, కిర్ల చంద్రశేఖర్, డబ్ల్యువిఎల్ఎన్ రాయులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలు హృదయాల్లో చెరగని చోటు సంపాదించిన నేత

గుర్ల సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని చోటు సంపాదించిన దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అని స్మరించుకోవడం మనందరం అదృష్టమని మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు. మంగళవారం మండల కేంద్ర సమీపంలో తెల్ల జంక్షన్ వద్ద స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు కేవీ సూర్యనాథ్ రాజు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాలో రెండు తెలుగు రాష్ట్రాలలో సంక్షేమ పాలన పారదర్శకంగా అందించారని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుడని అలాంటి మహనీయుని స్మరించుకోవడం తెలుగు ప్రజలు అదృష్టం అన్నారు ఈ కార్యక్రమంలో,జడ్పిటిసి శీర అప్పలనాయుడు, బెల్లాన బంగారునాయుడు, వరద ఈశ్వర్ రావు ,బోర్ల మనీ ,తోట తిరుపతిరావు , కెంగువ మధుసూదన్ ,జమ్ము స్వామినాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, వైస్ సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు మండలం వైసిపి ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్

కొమరాడ,సెప్టెంబర్2,ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని కొమరాడ మండల వైస్ ఎంపీపీ నాగిరెడ్డి శరత్ కుమార్ అన్నారు .మంగళవారం వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వర్ధంతి సంధర్భంగా రాజ్యలక్ష్మి పురం గ్రామంలో ఉన్న వైఎసవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ సంక్షేమ పథకాల సృష్టికర్తని బడుగు,బలహీన,మద్య తరగతుల వర్గాల ప్రజలకు ఆరాధ్యుడని కొనియాడారు.ఈకార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## తాత వారి కిట్టాలిలో ఘనంగా అన్న సమారాధన

గుర్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు దైవభక్తి పెరిగిందని అదేవిధంగా తోటి వారికి సాయం చేయాలని ఆలోచన కూడా పెరగాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు వి బి ఎస్ ఎస్ గుప్త అన్నారు. మంగళవారం మండలంలో తాత వారి కిట్టలి గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ఉద్దేశించి ఆయన మాట్లాడారు భక్తులు భక్తి భావం పెరిగినప్పుడు గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయి అన్నారు మంచి ఆలోచనతో మంచి నడవడికతో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు విద్యాదానం చాలా గొప్పది అన్నారు ప్రతి ఒక్కరు విజ్ఞానవంతులుగా తయారు కావాలన్నారు గ్రామాలు కూడా అభివృద్ధి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు.

## కురుపాం వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

కురుపాం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కురుపాంలో గల రావాడ కూడలి వద్ద ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహానికి ఎంపిపి శెట్టి పద్మావతి పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జి.సుజాత, జిల్లా కోప్షన్ సభ్యులు షేక్ నిసార్, వైసిపి జిల్లా అధికారి ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, మండల కోప్షన్స్ సభ్యులు షేక్ జిలాని, మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపీటీసీలు వి.బంగారు నాయుడు, టివిఎస్ స్వామి యోధులు, రాష్ట్ర మైనార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ నూరేళ్లు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జయంతి వేడుకలు కురుపాంలో జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం బస్టాండ్ సమీపంలో కురుపాం మండల పార్టీ అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ముఖ్యఅతిథిగా జనసేన నియోజకవర్గం ఇన్చార్జి మలల్లేశ్వరరావు, నియోజవర్గం ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.కురుపాం సీఎస్సీలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు.



## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

బొబ్బిలి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బొబ్బిలిలో రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం అమ్మి కోనేరు వద్ద ఎస్ వెంకట్ చిన్నప్పుల నాయుడు మాజీ శాసనసభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం ముందుగా ఆయనకి పూలమాల వేసి అంజలి ఘటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల హృదయాలను సంక్షేమ పథకాలతో నాటుకు పోయారని అన్నారు ఆయన జ్ఞాపకాలు తో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అదే తరహా పాలన అందించి అందించారు అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ఫీజు రియంబర్స్మెంట్ తదితర పథకాలపై ప్రజల గుండెల్లో హత్తుకుపోయారని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సమస్యలపై ఆశా కార్యకర్తలే కీలకం

గరుగుబిల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలు సత్వరమే గుర్తించడంలో ఆశా కార్యకర్తలే కీలకమని వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎంకె తిరుమల ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసి, పలు సూచనలు చేసారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించి సమాచారాన్ని చేరవేయడంలో ఆశా కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలన్నారు. అక్కడ గుర్తించిన ఆరోగ్య సమస్యలకి అనుగుణంగా ఆ పరిధిలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది వెంటనే తగు కార్యాచరణ చేపట్టాలన్నారు. తద్వారా వ్యాధి తీవ్రత కాకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు, నవజాత శిశువులు, దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, హైరిస్క్ ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే ఉన్నత స్థాయి సిబ్బందికి తెలియజేసి వారి ఆరోగ్య పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు ఆరోగ్య సర్వేలు చేపట్టి వ్యాదులు ప్రబలకుండా చూదాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జగదీశ్వరి, ఉదయ్ కుమారి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

**టు, ఋణగ్రహీతలు :** (1) M/s శ్రీ సాయి సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ మంగదొడ్డి సురేంద్ర, 2. శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, ప్లాట్ నెం. 60, ఇండస్ట్రియల్ ఎస్టేట్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534203 **మరియు మరియొక చిరునామా:** డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, విఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201 **మరియు మరియొక చిరునామా:** ప్లాట్ నెం.63, 64, 65, 66 & 67, ఐడిఎ నెల్లిమర్ల, విజయనగరం-535002. **(2) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవరావు,** డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, విఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం-534201 **మరియు మరియొక చిరునామా:** 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. **(3) శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త: ఎమ్. సురేంద్ర,** డి నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, విఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం-534201 **మరియు మరియొక చిరునామా:** 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.

**సార్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి **తేది.04.12.2021** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 01.12.2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 4,19,89,753/- (అక్షరాల నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది. 02.12.2021** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.16.06.2023** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.18.06.2023**న **(ఈనాడు: పశ్చిమగోదావరి + విజయనగరం & అమరావతి కృష్ణా జిల్లాలు (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా: విజయవాడ + విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)** స్థానిక దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది. 04.12.2021 నాటి** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తుల వివరములు:**

**ఆస్తి నెం.1 :** పశ్చిమ గోదావరి జిల్లా, గునుపూడి సబ్-డివిజన్, భీమవరం మున్సిపాలిటీలోని గునుపూడి గ్రామం వద్ద గల సర్వే నెం.151, 152/2, 152/3, 153/1, 153/2 మరియు 157 (దగ్గరలో గల డి నెం.8-7-17), **ప్లాట్ నెం.60** నందు **విస్తీర్ణం 260.00 చ॥గ॥లులోని జి+3 రెసిడెన్షియల్ భవనం యావత్తు.** గునుపూడి ఎస్ఆర్ఓ, **రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.150/2015, తేది.08.01.2015** ప్రకారం శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవ రావు గారి పేరున గలదు. **హద్దులు : తూర్పు:** గాడి సాయిబాబా, ప్లాట్ నెం.72, **పడమర:** 40' అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** గాడి అనంత లక్ష్మి ప్లాట్ నెం.59, **దక్షిణం:** కామినేని శ్రీకృష్ణ, ప్లాట్ నెం.61.

**ఆస్తి నెం.2 :** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, రాయలం గ్రామ పంచాయితీ, రాయలం గ్రామం, సర్వే నెం.224 వద్ద విస్తీర్ణం (డాక్యుమెంట్ ప్రకారం **ఎకరా 0.17 సెంట్లు (లేదా) 822.80 చ॥గ॥లు**) (రోడ్డు కొరకు వదిలిన తరువాత నికర స్థలం ఏరియా **530.38 చ॥గ॥లు**) లోని **ఖాళీ భూమి** శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవ రావు గారి పేరున గల **రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5062/2014 ఎస్ఆర్ఓ, భీమవరం ప్రకారం. హద్దులు: తూర్పు:** 50 లింకుల రోడ్డు, **పడమర:** అమ్మకందారులు యొక్క ఆస్తి, **ఉత్తరం:** విజ్జురోతు భోగేశ్వర రావు మరియు ఇతరులుచే అమ్మిన భూమి, **దక్షిణం:** గొలుగూరి నాగిరెడ్డి గారి భూమి.

**ఆస్తి నెం.3 :** కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, మాచవరం, 16వ మున్సిపల్ వార్డు వద్ద, డోర్ నెం.16/447 దగ్గర, ఆర్.ఎస్ నెంలు.312, 311, 311/1 నందు **విస్తీర్ణం 373 చ॥గ॥లు (లేదా) 311.828 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం యావత్తు.** మచిలీపట్నం ఎస్ఆర్ఓ, **రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1768/2015, తేది. 03.03.2015** ప్రకారం శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త: మంగదొడ్డి సురేంద్ర గారి పేరున గలదు. **హద్దులు: తూర్పు:** పచ్చాల వెంకట రావు గారి స్థలం, **పడమర :** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** రెబ్బా సతీష్ గారి స్థలం, **దక్షిణం :** 10 అ॥ల వెడల్పు రోడ్డు.

**ఆస్తి నెం.4 :** కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, మాచవరం, డోర్ నెం.16/447 దగ్గర, 16వ మున్సిపల్ వార్డు వద్ద ఆర్.ఎస్ నెంలు.312, 311, 311/1 నందు **విస్తీర్ణం 436 చ॥గ॥లులోని స్థలం యావత్తు.** మచిలీపట్నం ఎస్ఆర్ఓ, **రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1769/2015, తేది.03.03.2015** ప్రకారం శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త : మంగదొడ్డి సురేంద్ర గారి పేరున గలదు. **హద్దులు : తూర్పు :** పినిశెట్టి కామేశ్వర రావు గారి స్థలం, **పడమర :** కన్నా మురళీ గారి స్థలం, **ఉత్తరం :** 10 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** కలపాటి లక్ష్మీపతి గారి స్థలం.

తేది : 22.08.2025 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

03-09pg10.qxd:03-09pg10.qxd 1/1/02 8:39 AM Page 1




# వన్డే కెరీర్లో.. నో డకౌట్ హీరోస్

## లిస్ట్‌లో టీమిండియా ప్లేయర్


యశ్‌పాల్ శర్మ


పీటర్ కిర్‌స్టన్


కెప్లర్ వెస్సెల్స్

**న్యూఢిల్లీ:** క్రికెట్ చరిత్రలో పరుగులవర్షంతో పాటు, సెంచరీలతో రెచ్చిపోయిన ఎంతోమంది బ్యాటర్స్ ఉన్నారు. అయితే, ఇలాంటి వారిలో కొంతమంది తమ కెరీర్‌లో ఎప్పుడూ సున్నా వద్ద ఔట్ కాలేదు. ఈ లిస్ట్‌లో ఓ భారతీయ బ్యాటర్ ఉన్నాడు. ఈ ప్లేయర్ భారత జట్టు తరపున సంవత్సరాలుగా క్రికెట్ ఆడాడు. కానీ, అతను ఎప్పుడూ సున్నా వద్ద అవుట్ కాలేదు. టీమిండియా మాజీ లెజెండరీ ఆటగాడు యశ్‌పాల్ శర్మ 42 వన్డేల్లో 883 పరుగులు చేశాడు. 4 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. వన్డేల్లో అతని అత్యధిక స్కోరు 89 పరుగులు. ఈ బ్యాట్స్‌మన్ వన్డేల్లో ఎప్పుడూ డకౌట్ కాలేదు. యశ్‌పాల్ ఆడే సమయంలో, వెస్టిండీస్ జట్టు చాలా డేంజరస్ జట్టు. ఆ బౌలర్లు ఎంతో ప్రమాదకరమైనవారు. అలాంటి సమయంలోనే యశ్‌పాల్ సత్తాచాటాడు.

అలాగే దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ పీటర్ కిర్‌స్టన్ వన్డేల్లో ఎప్పుడూ సున్నాకి అవుట్ కాలేదు. పీటర్ కిర్‌స్టన్ మూడు సంవత్సరాలలో 40 వన్డేలు ఆడి 1293 పరుగులు చేశాడు. అందులో 9 అర్ధ సెంచరీలు ఉన్నాయి. కిర్‌స్టన్ వన్డేల్లో 6 సార్లు అజేయంగా నిలిచాడు. వన్డేల్లో కిర్‌స్టన్ అత్యధిక స్కోరు 97 పరుగులు. దక్షిణాఫ్రికాకు చెందిన కెప్లర్ వెస్సెల్స్ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా రెండింటి తరపున క్రికెట్ ఆడాడు. కెప్లర్ తన 10 సంవత్సరాల కెరీర్‌లో 109 వన్డేలు ఆడాడు. అందులో 1 సెంచరీ, 26 అర్ధ సెంచరీల సహాయంతో 3367 పరుగులు చేశాడు. కెప్లర్ వన్డేల్లో అత్యధిక స్కోరు 107 పరుగులు. కెప్లర్ తన వన్డే కెరీర్‌లో ఎప్పుడూ సున్నాతో అవుట్ కాలేదు. కెప్లర్ కూడా వన్డేల్లో 7 సార్లు నాటౌట్‌గా నిలిచాడు. ఇక దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ జాక్వెస్ రుడాల్ఫ్ 45 వన్డేల్లో 1174 పరుగులు చేశాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. జాక్వెస్ రుడాల్ఫ్ వన్డేల్లో 6 సార్లు నాటౌట్‌గా నిలిచాడు. వన్డేల్లో జాక్వెస్ రుడాల్ఫ్ అత్యధిక స్కోరు 81 పరుగులు. జాక్వెస్ రుడాల్ఫ్ ఇప్పటివరకు వన్డేల్లో ఎప్పుడూ సున్నాకి అవుట్ కాలేదు.



## గ్లోబల్ చెస్ టోర్నీలో..
# ప్రణవ్‌కు టైటిల్

**న్యూఢిల్లీ:** ఫుజైరా గ్లోబల్ చెస్ 2025 కిరీటాన్ని ప్రణవ్ వెంకటేష్ గెలుచుకున్నాడు. భారత వర్ధమాన స్టార్, ప్రస్తుత ప్రపంచ జూనియర్ ఛాంపియన్ ప్రణవ్ వెంకటేష్ ఫుజైరా గ్లోబల్ చెస్ 2025 సూపర్ స్టార్స్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా తన యువ కెరీర్‌లో మరో మైలురాయిని జోడించాడు. చెన్నైకి చెందిన 18 ఏళ్ల ఈ యువకుడు 9కి 7 పాయింట్లు సాధించాడు. తొమ్మిది రౌండ్లలో అజేయంగా నిలిచి తన సమీప ప్రత్యర్థుల కంటే పూర్తి ఆధిక్యతను సాధించాడు.స్పెయిన్ గ్రాండ్‌మాస్టర్ అలాన్ పిచోట్‌పై మంగళవారం జరిగిన నిర్ణయాత్మక చివరి రౌండ్ విజయంతో ప్రణవ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నాడు. ఈ పోటీలో, అతను నిహాల్ సరిన్, ఎడ్వర్డో ఇటురిజాగా బోనెల్లి, జోస్ ఎడ్వర్డో మార్టినెజ్ అల్కాంటారా, అమిన్ టబాటబాయి వంటి హెవీవెయిట్లను కూడా ఓడించాడు. అదే సమయంలో సనన్ స్జుగిరోవ్, అభిమన్యు మిశ్రా వంటి ఇతర అగ్ర పోటీదారులతో డ్రా చేసుకున్నాడు. పోటీలో ఉన్న ఇతర భారతీయులలో, ఆదిత్య మిట్టల్ బలమైన ముగింపుతో ఆకట్టుకున్నాడు, 5.5 పాయింట్లతో ఐదవ స్థానంలో మరియు టైబ్రేక్‌లలో ఆరవ స్థానంలో నిలిచాడు. ప్రణవ్‌తో జరిగిన మొదటి రౌండ్‌లోనే ఎదురుదెబ్బ తగిలిన గ్రాండ్‌మాస్టర్ నిహాల్ సరిన్, స్థిరమైన ఆటతో కోలుకుని 5.5 పాయింట్లతో ముగించాడు, కానీ 12వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

## ఆస్ట్రేలియాకు వరుస షాక్‌లు..
# పాట్ కమిన్స్ ఔట్



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఒకేరోజు వరుసగా షాక్‌ల మీద షాక్‌లు తగిలాయి. ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టి20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కొద్దిసేపట్లోనే టెస్టు జట్టు కెప్టెన్, పరిమిత ఓవర్ల ఫార్మాట్లలో కీలక ప్లేయర్ అయిన పాట్ కమిన్స్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఆస్ట్రేలియా జట్టు వచ్చే నెలలో తొలుత న్యూజిలాండ్ పర్యటనకు వెళ్తుంది. అక్టోబర్ తొలి వారంలో 3 టి20లు, ఆ తరువాత అదే నెల 19నుంచి భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటి స్తుంది. ఈ పర్యటనలో 3 వన్డేలు, 5 టి20 మ్యాచ్‌లు జరుగుతాయి. నవంబర్ 21 నుంచి స్వదేశంలో ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల యాషెస్ సిరీస్ ప్రారంభమవుతుంది. అయితే, పాట్ కమిన్స్ న్యూజిలాండ్, భారత జట్టుతో జరిగే సిరీస్‌లకు అందుబాటులో ఉండడని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటన చేసింది. కమిన్స్‌కు వెన్నెముక కింద భాగంలో సమస్య ఉన్నట్లు తెలిపింది. కమిన్స్ తిరిగి నవంబర్ 21 నుంచి జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో పాల్గొంటారు. ఆస్ట్రేలియా కీలకబౌలర్ మిచెల్ స్టార్క్ అంతర్జా తీయ టి20 క్రికెట్ రిటైర్మెంట్ ప్రకటించిన కొద్ది గంటలకే పాట్ కమిన్స్ వచ్చే రెండు సిరీస్‌లకు అందుబాటులో ఉండడని ఆస్ట్రేలియా తెలిపింది. వీరిద్దరూ ఆస్ట్రేలియా జట్టులో ప్రధాన బౌలర్లు. దీంతో ఇద్దరూ తుది జట్టులో లేకపోవటం ఆ బౌలింగ్ విభాగానికి ఇబ్బందికరమైన విషయమనే చెప్పొచ్చు.

# యుఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు ఒసాకా

## కోకో గౌఫ్ సంచలన ఓటమి



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2025లో ప్రపంచ ర్యాంకర్ కోకో గౌఫ్ సంచలన ఓటమి పాలయింది. అగర్ అలియాసిమ్‌లను కూడా ఓడించి నవోమి ఒసాకా విజయం సాధించింది. మంగళవారం జరిగిన యుఎస్ ఓపెన్ టెన్నిస్‌లో, రెండుసార్లు ఛాంపియన్ అయిన నవోమి ఒసాకా ప్రపంచ నంబర్ 3 కోకో గౌఫ్‌ను ఓడించి మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఆమె గౌఫ్‌ను 6-3, 6-2 తేడాతో ఓడించి ఫైనల్ ఎనిమిదో స్థానానికి చేరుకుంది. ఈ విజయంతో ఒసాకా నాలుగున్నర సంవత్సరాల తర్వాత గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు తిరిగి వచ్చింది. ఆమె విజయంతో, 27 ఏళ్ల ఒసాకా డబ్ల్యూటిఏ ర్యాంకింగ్స్‌లో టాప్ 20లో తన స్థానాన్ని తిరిగి పొందింది. క్వార్టర్స్ ఫైనల్‌లో ఆమె చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ముచోవాతో తలపడనుంది, ఆమె ఉక్రెయిన్‌కు చెందిన 27వ సీడ్ మార్టా కోస్ట్యుక్‌పై విజయంతో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో, ఫెలిక్స్ అగర్ అలియాసిమ్ ఆండ్రీ రుబ్లెవ్‌ను వరుస సెట్లలో ఓడించాడు. 25వ సీడ్ కెనడియన్ మూడు సంవత్సరాల తర్వాత తన మొదటి గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. అగర్ అలియాసిమ్ చివరి ఎనిమిది మందిలో ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డిమినార్‌తో తలపడతాడు. ఈ నెల 3న జరిగే క్వార్టర్ ఫైనల్లో నోవాక్ జొకోవిచ్ టేలర్ ఫ్రిట్జ్‌తో తలపడనున్నాడు. 24 సార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ అయిన ఈ జొకోవిచ్, జర్మనీకి చెందిన జాన్‌లెన్నార్డ్ స్ట్రఫ్‌పై 6-3, 6-3, 6-2 తేడాతో విజయం సాధించి రౌండ్ ఆఫ్ 16లో తన స్థానాన్ని బుక్ చేసుకున్న తర్వాత ఒకే సీజన్‌లో నాలుగు మేజర్‌లలో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న అతి పెద్ద వయస్కుడిగా నిలిచాడు.

# నేషన్స్ కప్‌లో.. భారత్‌కు పరాభవం



**న్యూఢిల్లీ:** సిఎఎఫ్‌ఎ నేషన్స్ కప్-2025లో ఇరాన్ చేతిలో భారత్ పరాభవం చెందింది. తజికిస్తాన్‌లోని హిసోర్‌లో జరిగిన నేషన్స్ కప్ గ్రూప్ దశ మ్యాచ్‌లో భారత్ జట్టు బ్లూ టైగర్స్ ఇరాన్‌తో 0-3 తేడాతో ఓడిపోయింది. తొలి నిమిషాల్లోనే భారత్ ప్లేయర్ ముహమ్మద్ ఆషిక్ కురునియన్ ఉత్సాహంగా ప్రారంభించినా, ఇరాన్ తమ ఆధీనంలోకి తెచ్చుకుని వరుస కార్నర్‌లను కొట్టింది. 23వ నిమిషంలో నిఖిల్ ప్రభు కొట్టిన షాట్ కార్నర్ తర్వాత వైడ్ అవ్వడంతో భారతదేశం అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకోగలిగింది. ఇరానియన్ ఒత్తిడి పెరుగుతున్నప్పటికీ, సందేశ్ జింగాన్ మరియు గురుప్రీత్ విరామ సమయానికి ఆట గోల్ లేకుండానే ఉండేలా చూసుకున్నారు. రెండవ అర్ధభాగంలో ఇరాన్ తన ఆధిపత్యాన్ని గోల్స్‌గా మార్చుకుంది. 59వ నిమిషంలో మొహమ్మద్ అమిన్ హజ్బావి ఇచ్చిన క్రాస్‌ను అమీర్‌హోస్సేన్ హుస్సేన్జాదేహ్ అందుకున్నాడు. అతను బాక్స్ లోపల నియంత్రణ సాధించి, గుర్‌ప్రీత్‌ను దాటి తక్కువ దూరం గోల్ చేసి స్కోరును 1-0తో ముగించాడు. భారత్ మరింత దాడి చేసే సెటప్‌కు మారే ప్రయత్నం చేసినా ఇరాన్ బెంచ్ బలం ఆటను వారికి అనుకూలంగా మార్చింది. 90వ నిమిషంలో అలిరేజా జహాన్‌బక్ష్ కొట్టిన షాట్‌ను గుర్‌ప్రీత్ సేవ్ చేశాడు, ఆ తర్వాత మెహదీ తరేమి మరో బ్లాక్ చేశాడు. కానీ అలీ అలిపూర్ చివరికి నెట్‌ను కనుగొని ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. కొన్ని క్షణాల తర్వాత, స్టాపేజ్ టైమ్‌లో, తరేమి స్కోర్‌షీట్‌ను సాధించాడు, పర్ఫెక్ట్ థ్రెడ్డ్ పాస్‌ను పొంది ఇరాన్‌కు 3-0 విజయాన్ని అందించాడు.

## చారిత్రక కనిష్టానికి
# రూపాయి
### డాలర్ వర్సెస్ రూపాయి 88.14



**ముంబయి, సెప్టెంబరు 2:** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోతుండటం, అమెరికా టారిఫ్‌ల ప్రభావంతో రూపాయి తీవ్ర ఒత్తిడికి గురవుతోంది. మంగళవారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి మరో 6 పైసలు బలహీనపడి 88.16 వద్ద సరికొత్త రికార్డు కనిష్ఠ స్థాయికి చేరింది.
ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి 88.14 వద్ద ప్రారం భమై, వెంటనే 88.16 స్థాయికి పడిపోయింది. నిన్న కూడా రూపాయి 88.10 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలోనే ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 88.33 అనే అత్యంత కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. అమెరికా విధిస్తున్న అధిక టారిఫ్‌లు, విదేశీ పెట్టుబడిదారులు వెనక్కి తగ్గడం వంటి అంశాలు రూపాయి పతనానికి ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. ఈ పరిణామాలపై సిఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ ఎండి అమిత్ పబారి మాట్లాడుతూ, అమెరికా టారిఫ్‌ల వల్ల భారత ఎగుమతుల పోటీతత్వం దెబ్బతింటోంది. దీంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు వేచిచూసే ధోరణిలో లేరు. కేవలం గత మూడు ట్రేడింగ్ సెషన్లలోనే భారత ఈక్విటీల నుంచి 2.4 బిలియన్ డాలర్లు వెనక్కి వెళ్లిపోయాయి. ఇది కరెన్సీ, ఈక్విటీ మార్కెట్లలో తీవ్ర అస్థిరతకు కారణమవుతోందని వివరించారు.
సోమవారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) రూ.1,429.71 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించినట్లు ఎక్స్ఛేంజ్ డేటా స్పష్టం చేస్తోంది.
అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ 0.08 శాతం పెరగ్గా, బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 68.45 డాలర్ల వద్ద ఉంది. నిపుణుల అంచనా ప్రకారం రూపాయికి 88.50 వద్ద నిరోధం, 87.50 వద్ద మద్దతు లభించే అవకాశం ఉంది.

# టెస్లాకు భారత్ మార్కెట్లో నిరాశే!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లాకు నిరాశే ఎదురైంది. ఆశించిన స్థాయిలో బుకింగ్స్ జరగలేదని సమాచారం. ఎన్నో అంచనాలతో భారత విపణిలోకి అడుగుపెట్టిన ఈ కార్లకు బుకింగ్స్ ఏమాత్రం పెరగలేదు. జులై నుంచి ఇప్పటి వరకూ మొత్తం 600 బుకింగ్స్ మాత్రమే వచ్చాయి. కంపెనీ అంచనాల కంటే ఇవి చాలా తక్కువ. భారత్‌లో టెస్లాకు అనుకున్నంత స్పందన రాలేదని కంపెనీభావిస్తోంది. టెస్లా భారత్‌లో ఈ ఏడాది 350 నుంచి 500 కార్లను డెలివరీ చేయాలని ప్లాన్ చేసుకుంది. ఇందు కోసం మొదటి బ్యాచ్ షాంఘై నుంచి ఈ నెల మొదట్లో భారత్‌కు చేరుకోవచ్చని సమాచారం. ఈ వాహనాల డెలివరీలను ప్రస్తుతానికి ముంబై, ఢిల్లీ, పుణే, గురుగ్రామ్ నగరాలకే పరిమితం చేయాలని కంపెనీ భావిస్తోంది. పూర్తి చెల్లింపుల తర్వాతే కార్లను డెలివరీ చేయనుంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది టెస్లా. రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్‌రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్ వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్ రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్‌రేంజ్ వెర్షన్ ఆన్‌రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. అయితే, భారత్‌లో సగటు ఎలక్ట్రిక్ కారు ధర రూ.22 లక్షలు ఉంది. టెస్లా మోడల్ వై ధర దాదాపు రూ.60 లక్షల వరకు ఉంది. టెస్లాకు బ్రాండ్ పేరు ఉన్నప్పటికీ ఎక్కువ ధర కారణంగా భారత మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతోంది.

# ఒక్కరోజులోనే లాభాల ఆవిరి!



**ముంబయి, సెప్టెంబరు 2:** భారత్ ఈక్విటీమార్కెట్లు మంగళవారం రెడ్‌సిగ్నల్ చూపించాయి. ఫ్యూచర్స్ ఆప్షన్స్ కాంట్రాక్టుల ముగింపు సమీపించడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎన్ఎస్ఇ సూచీలన్నీ దిగువనే ముగిసాయి. గ్లోబల్ అనిశ్చితికి తోడు జిఎస్టీ మండలి ఈనెల 4వ తేదీ జరగనుండటంతో ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎన్ఎస్ఇ 24650 మార్కువద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 24,756.10కి చేరింది. తర్వాత అమ్మకాల వత్తిడి పెరగడంతో 24,600స్థాయిలోనే ముగిసింది. బ్యాంకులు, ఆర్థికరంగ కంపెనీల ఒత్తిళ్లు పెరగడం ఒకవైపు అయితే ఎఫ్ఎంసిజి, మెటల్ కౌంటర్లు కొంతమేర కొనుగోళ్ల మద్దతిచ్చాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెనెక్స్ 206.61 పాయింట్లు క్షీణించింది. 80,157.88 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ 45.45 పాయింట్లు క్షీణించి 24, 579.60 పాయింట్లవద్ద ముగిసింది. ఎంఅండ్ఎం 4.25శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.15శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.66 శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.27శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.64శాతం పెరిగాయి. బిఎస్ఇలో 2531 కంపెనీల షేర్లుపెరిగితే 1614 కంపెనీల షేర్లు క్షీణించాయి. మొత్తం 147 షేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక పదేళ్ల బెంచ్‌మార్క్ రాబడులు 0.11శాతం క్షీణించి 6.578గానిలిచాయి. ఇక విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో భారత్ రూపాయి మరింత క్షీణించింది. 88.1650కి చెలామణి అయింది. చివరకు 88.10 వద్ద ముగి సింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ అక్టోబరు 3తేదీ నాటివి 0.16శాతం పెరిగి 104,949వద్ద స్థిరపడ్డాయి. యుఎస్ పదేళ్ల బాండ్లు 0.92శాతం పెరిగి 4.283శాతంగా ఉన్నాయి.కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు 2.02 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 69.50డాలర్లుగా నడిచింది. సెన్సెక్స్‌లో పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, టాటాస్టీల్, రిలయన్స్, బిఇఎల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎటర్నల్, ఐటిసి, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ లాభాల్లో ముగియగా.. టిసిఎస్, మారుతి, హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఐఎన్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, ట్రెంట్, టాటా మోటార్స్, కొటక్ బ్యాంక్, ఏషియన్ పేయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్ఎం నష్టాల్లో ముగిశాయి.

# సీనియర్ సిటిజన్లకు ఎయిరిండియా సూపర్ ఆఫర్!

వాణిజ్యం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా సీనియర్ సిటిజన్లకు సూపర్ ఆఫర్ తెచ్చింది. 60 సంవత్సరాలు, ఆ పైన వయసు పైబడిన సీనియర్ సిటిజన్ ప్రయాణికులకు రాయితీలు ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలుకు ఈ డిస్కౌంట్లు వర్తిస్తాయమని పేర్కొంది. విమాన టికెట్లపై గరిష్ఠంగా 25 శాతం వరకు రాయితీలు ఇస్తామని తెలిపింది. అయితే, దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు వేరు వేరుగా ఉంటుంది. దేశీయ మార్గాల్లో విమాన ప్రయాణాలు చేసే సీనియర్ సిటిజన్లు ఫ్లైట్ టికెట్ బేస్ ధరలో 25 శాతం తగ్గింపు పొందవచ్చు. ఇందుకోసం సీనియర్ సిటిజన్ ఆప్షన్ ఎంచుకుని డిస్కౌంట్ పొందవచ్చు. ఒకసారి తేదీ మార్చుకునేందుకు అవకాశం ఉంటుంది. 15 కిలోల వరకు అదనపు బ్యాగేజీ అనుమతిస్తారు. అలాగే ప్రోమో కోడ్ ఉపయోగించి యూపీఐ ద్వారా పేమెంట్లు చేస్తే దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాలలో ఒక్కో ప్రయాణికుడికి అదనపు లబ్ధి చేకూరుతుంది. ఎయిరిండియా అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ఈ ప్రయోజనాలు పొందవచ్చు. అంతర్జాతీయ ప్రయాణాలకుసీనియర్ సిటిజన్ స్కీమ్ ద్వారా విమాన టికెట్ బేస్ ధరపై 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఎయిరిండియా తెలిపింది. ఎకానమీ నుంచి ఫస్ట్ కాస్ వరకు అన్నింట్లో ఈ రాయితీ వర్తిస్తుంది. ఒకసారి ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు. అయితే, ఛార్జీలు మారితే అదనపు ఛార్జీ చెల్లించాలి. అలాగే 10 కేజీల వరకు అదనపు లగేజీ అనుమతిస్తారు. లేదా ఎకానమీ, ప్రీమియం ఎకానమీల్లో23 కిలోలు ఉన్న రెండు బ్యాగులను తీసుకెళ్లవచ్చు. ఇక బిజినెస్ క్లాస్‌లో వెళ్లా వారు 32 కిలోల ఉన్న రెండు బ్యాగేజీలను తీసుకెళ్లవచ్చు. ఎయిర్ ఇండియా సిటీ లేదా ఎయిర్ పోర్ట్ టికెటింగ్ ఆఫీసులు, కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, ఎయిరిండియా వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా టికెట్లు కొనుగోలు చేయవచ్చు. సీనియర్ సిటిజన్ ఆప్షన్ ఎంచుకుని డేట్ ఆఫ్ బర్త్ నిరూపించే ఫోటో ఐడీ కార్డును చూపించాల్సి ఉంటుంది. టికెటింగ్, చెక్ ఇన్, బోర్డింగ్ వంటి సమయాలల్లో ఐడీ కార్డును సమర్పించాల్సి ఉంటుంది. ఐడీ కార్డులు లేకపోవడం, వయసు నిరూపించుకోలేకపోతే పెనాల్టీలు పడే అవకాశం ఉంటుంది. వన్ వే, రిటర్న్ బుకింగ్స్‌కు ఈ డిస్కౌంట్లు వర్తిస్తాయి.

## సిఇఓను తొలగించిన నెస్లే!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచ దిగ్గజ ఆహార ఉత్పత్తుల సంస్థ నెస్లే సంస్థ తమ సిఇఒ లారెంట్ ఫ్రీక్స్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించింది. తన కింద పనిచేసే ఒక ఉద్యోగితో రహస్యంగా ప్రేమాయణం నడిపినందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ స్పష్టంచేసింది. కిట్‌క్యాట్, మ్యాగీ, నెస్కేఫ్ వంటి బ్రాండ్లతో సుపరిచితమైన నెస్లే కంపెనీ అంతర్గతంగా విచారణ జరిపింది. ఛైర్మన్ పాల్ బల్కే, లీడ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ పాబ్లో ఇస్లా పర్యవేక్షణలో జరిగిన ఈ విచారణ అనంతరం, ఫ్రీక్స్‌ను తొలగించాలని బోర్డునిర్ణయించింది. కంపెనీ ప్రవర్తనా నియమావళిని (కోడ్ ఆఫ్ బిజినెస్ కండక్ట్) ఆయన ఉల్లంఘించినట్లు తేలిందని నెస్లే తెలిపింది. ఫ్రీక్స్ స్థానంలో కొత్త సిఇఒగా ఫిలిప్ నావ్రాటిల్‌ను నియమిస్తున్నట్లు బోర్డు వెంటనే ప్రకటించింది. ఇప్పటివరకు ఆయన నెస్లే అనుబంధ సంస్థ అయిన నెస్ప్రెస్సో బ్రాండ్‌కు సిఇఒగా బాధ్యతలునిర్వర్తిస్తున్నారు. కంపెనీ వృద్ధిప్రణాళికలను ముందుకు తీసుకెళ్లడంలో నావ్రాటిల్ సరైన వ్యక్తి అని బోర్డు విశ్వాసం వ్యక్తం చేసింది.

## ఉద్యోగుల వేతనాలు పెంచిన టిసిఎస్




**ముంబయి, సెప్టెంబరు 2:** దేశీయ ఐటీ సేవల కంపెనీల్లో అతిపెద్దదైన టాటా గ్రూప్ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తమ ఉద్యోగుల వేతనాలు పెంచింది. ఉద్యోగి పని తీరు, కేటగిరీని బట్టి 4.5 శాతం నుంచి 7 శాతం వరకూ వేతనాలు పెంచినట్లు కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు సంబంధించిన ఇంక్రిమెంట్ లెటర్లను తమ సిబ్బందికి సోమవారం సాయంత్రం నుంచే టిసిఎస్ పంపించడం మొదలు పెట్టింది. ఈ పెంపు సెప్టెంబర్ నెల నుంచే వర్తిస్తుందని కంపెనీ తెలిపింది. ఈ ఏడాదిలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12 వేల మంది ఉద్యోగులను తొలగిస్తామని ఇటీవలే టిసిఎస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఐటీ, టెక్ రంగంలోని ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. అయితే, లేఆఫ్స్ ప్రకటనల వేళ తమ ఉద్యోగులకు జీతాలు పెంచుతూ వెంటనే అమలులోకి తీసుకురావడం గమనార్హం. సి3ఎ, దానికి సమానమైన గ్రేడ్లలో పని చేస్తున్న ఉద్యోగుల్లో అర్హులైన అసోసియేట్స్‌కు ఈ వేతన పెంపు ఉంటుందని ఉద్యోగులకు పంపించిన ఇంక్రిమెంట్ లెటర్లు, ఇమెయిల్స్‌లో టీసీఎస్ ఉన్నతాధికారులు పేర్కొన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఏకంగా 12,261 మంది సిబ్బందిని తొలగించేందుకు సన్నాహాలు చేపట్టినట్లు టీసీఎస్ సీఈఓ కృతివాసన్ కొద్ది రోజుల క్రితమే వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా తమ ఆఫీసుల్లో పని చేస్తున్న ఉద్యోగులపై ఈ వేటు ఉంటుందని పేర్కొన్నారు. ఆతర్వాత 30 వేల మందికిపైగా తొలగిస్తున్నారని, కొత్త వారిని ఆన్‌బోర్డింగ్ జాప్యం చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. 12 వేల మంది వరకు మాత్రమే ఈ తొలగింపులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ అనిశ్చితులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలో మార్పుల కారణంగానే ఈ తొలగింపులు చేయాల్సి వస్తున్నట్లు టీసీఎస్ సిఇఒ కృతివాసన్ తెలిపారు. ఇతర ఐటీ, టెక్ కంపెనీలు సైతం టిసిఎస్ దారిలోనే నడిచి భారీ ఎత్తున లేఆఫ్స్ చేపట్టవచ్చని చెబుతున్నా ఇప్పటి వరకు దేశీయ కంపెనీల నుంచి లేఆఫ్స్ ప్రకటనలు రాకపోవడం గమనార్హం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.